ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-5-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 102 పేజీలు: 12 వెల: 6.50

రెండుగా చీలిన అన్నాడిఎంకె 9లో

ఉపగ్రహ ప్రయోగాల్లో స్పేస్ ఎక్స్ రికార్డు

# నీట్ పరీక్ష రద్దు

## • ప్రశ్నపత్రం లీకేజి నిర్ధారణతో ఎన్‌టిఎ నిర్ణయం • త్వరలో మళ్లీ పరీక్ష • అదనపు ఫీజులు లేవన్న ఎన్‌టిఎ • సిబిఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశం




**గుంటూరు మే 12 ప్రభాత వార్త ప్రతినిధి :** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ 2026 పరీక్ష రద్దయింది. దేశవ్యాప్తంగా మే 3వ తేదీన జరిగిన ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) మంగళవారం అధికారికంగా ప్రకటించింది. రాజస్థాన్‌లోని సికార్ వేదికగా గెస్ పేపర్ రూపంలో జరిగిన ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం నిజమని తేలడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టిఎ స్పష్టం చేసింది. అయితే త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రకటిస్తామని ఎన్‌టిఎ తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీ కేసును దర్యాప్తు చేయడానికి కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)కి అప్పగించింది. నీట్ 2026 కోసం విద్యార్థులు ఇప్పటికే నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ అలాగే కొనసాగుతుందని ఎన్‌టిఎ స్పష్టం చేసింది. గతంలో ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాల్లోనే మళ్లీ పరీక్ష నిర్వహించే అవకాశం ఉందని వెల్లడించింది. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, అదనంగా ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం కూడా లేదని పేర్కొంది. కొత్త పరీక్ష తేదీలు, అడ్మిట్ కార్డ్ వివరాలు అన్నీ కేవలం ఎన్‌టిఎ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే ప్రకటిస్తామని పేర్కొంది. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, ఫేక్ మెసేజ్‌లను నమ్మవద్దని హెచ్చరించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు కేవలం అధికారిక సమాచారాన్నే అనుసరించాలని ఎన్‌టిఎ సూచించింది.

**ప్రశ్నపత్రం లీకేజీ బాధ్యత ఎవరిది ?**

వైద్య వృత్తిలోకి ప్రవేశించేందుకు దేశవ్యాప్తంగ లక్షలాది మంది విద్యార్థులు నీట్ 2026 పరీక్షకు హాజరయ్యారు. ఎంతో తపనతో ఏళ్ల తరబడి రాత్రి పగలు కష్టపడి చదివారు. తల్లిదండ్రులు తమ >>2

# రాష్ట్రంలో ఇక విద్యావిప్లవం

### వర్సిటీలలో కొత్త కోర్సులకు శ్రీకారం

### క్వాంటం టెక్నాలజీపై ఎయులో తొలి కోర్సు

### లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం

### విద్యార్థులకు జర్మన్ సహా వివిధ విదేశీ భాషల్లో శిక్షణ

### గడిచిన 23 నెలల్లో 7 లక్షల మందికి ఉద్యోగాలు: సిఎం చంద్రబాబు



మంగళవారం గువాహతిలో హిమంత ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు-2లో

**విజయవాడ,మే 12, ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చేలా వివిధ కోర్సులు రూపొందించే దిశలో ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనున్నదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అందిస్తోన్న కోర్సులను పునర్ వ్యవస్థీకరించాలన్నారు. ఇందుకు వీలుగా అధ్యయనం. పునశ్చరణ అవసరమన్నారు. క్వాంటం టెక్నాలజీపై రాష్ట్రంలో మొట్ట మొదటగా కోర్సును ప్రారంభించటంపై ఆంధ్రా యూనివర్సిటీని అభినందించాలన్నారు. రీసెర్చ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా విద్యా వ్యవస్థ మార్పులను అందిపుచ్చుకోవాలని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయాలు పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాలని పేర్కొన్నారు. గేమ్ చేంజర్‌లుగా మారనున్న లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ లాంటి రంగాల్లోనూ కొత్త కోర్సులు రావాలని సూచించారు. డిమాండ్‌కు అనుగుణంగా ఈ కోర్సులు రావాల్సిన అవసరముందన్నారు. ఈ మేరకు సిఎంవో కార్యాలయం విడుదల చేసిన సమాచార పత్రంలో ఎపిలోని విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయంగా పోటీ పడాలని సిఎం అన్నారు. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 200 యూనివర్సిటీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ యూనివర్సిటీకి ఏదో ఒక పారిశ్రామిక సంస్థ అనుసంధానమై ఉండేలా చూడాలని సూచనలు చేశారు. యూనివర్సిటీల్లో జర్మన్ సహా వివిధ విదేశీ భాషల్లో శిక్షణ కోసం ఓ విభాగం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను అందిపుచ్చుకునేలా ప్రాథమిక స్థాయి నుంచి పీజీ వరకూ వివిధ పాఠ్యాంశాలను మార్పు చేయటంతో పాటు కెరీర్ బిల్డింగ్, కేరక్టర్ బిల్డింగ్ జరిగేలా ఉండాలన్నారు. ఆరోగ్యం, టెక్నాలజీతో పాటు బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేర్పించేలా ఈ పాఠ్యాంశాలు ఉండాలని సూచించారు. దీని కోసం ఐఐటీ చెన్నై సహా వివిధ ప్రతిష్టాత్మక సంస్థల నుంచి సిఫార్సులు తీసుకుని విద్యాశాఖలో అమలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. యూనివర్సిటీ రికార్డులను కూడా ఆన్‌లైన్ చేయాలని సూచించారు. త్వరలో రాష్ట్రంలో వివిధ ప్రతిష్టాత్మక సంస్థలు లాజిస్టిక్స్, ఏవియే >>2

# 12 టవర్లలో 288 క్వార్టర్లు

## రాజధాని ప్రాంతంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస భవనాలు దాదాపు పూర్తి: మంత్రి నారాయణ



**విజయవాడ. మే12, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంతంలోఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస భవనాలు దాదాపుగా పూర్తయ్యాయని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. అధికారులు, మంత్రుల నివాస భవన నిర్మాణాలు తుది దశలో ఉన్నాయన్నారు. వారం రోజుల్లో ఎమ్మెల్యే, 20 రోజుల్లో ఎమ్మెల్సీ భవనాలు సాధారణ పరిపాలన (జీఏడీ) శాఖకి అప్పగిస్తామని వివరించారు. ఈ భవనాలకు సంబంధించిన మిగిలిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. గ్రూప్ 1, గ్రూప్ 2 టవర్ల నిర్మాణ పనులు ముగింపు దశలో ఉన్నాయన్నారు. రైతుల్లో 98.6 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని పేర్కొన్నారు. మంగళవారం రాజధాని అమరావతి ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పలు వివాదాల కారణంగా కొన్ని ప్లాట్లు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. 2027 ఆగస్ట్ నాటికి ఐకానిక్ టవర్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. అమరావతి రాజధాని అభివృద్ధి పనుల్లో కీలక పురోగతి సాధించినట్లు తెలిపారు. రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ భవనాల నిర్మాణం వేగవంతం చేసినట్లు మంత్రి నారాయణ వివరించారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి పక్క రాష్ట్రాల్లో ఆసక్తిగా మాట్లాడుకుంటున్నారని అన్నారు. 30,753 మంది రైతులు 35,017 ఎకరాలు రాజధాని కి భూములు ఇచ్చారని, 34,525 ఎకరాలకు ప్లాట్లు ఇచ్చామని తెలిపారు. 674 మంది రైతులకు మాత్రమే ప్లాట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. కొంతమంది రైతులు కోర్టులకు వెళ్లడం, కుటుంబ వివాదాల కారణంగా ప్లాట్లు కేటాయింపు జరగలేదని, కావాలని కొంతమంది అమరావతి పై రాజకీయ కుట్ర చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. 98.06 రైతులకు ప్లాట్లు కేటాయించామన్నారు. భూములిచ్చినా ప్రభుత్వం ప్లాట్లు ఇవ్వలేదని ప్రచారం చేసే వాళ్ళు నిజాలు తెలుసుకోవాలన్నారు. లాటరి ద్వారానే ప్లాట్ల కేటాయింపు జరిగిందన్నారు. పూర్తయిన >>2



మంగళవారం గువాహతిలో ప్రధాని మోడీతో అసోం సిఎం హిమంత బిశ్వశర్మ 9లో

### అసోం పీఠంపై హిమంత వరుసగా రెండోసారి సిఎం

## మండుటెండలు..

# పిడుగుల వానలు

### రాష్ట్రంలో విభిన్న వాతావరణం

2లో

## నేడు అసెంబ్లీలో

# విజయ్ బలపరీక్ష

### అన్నాడిఎంకె చీలికవర్గం మద్దతుతో టివికెకు 147 మంది మద్దతు లభించే అవకాశం



మ ంగళవారం చెన్నైలో రెబల్ ఎమ్మెల్యేలను కలిసిన విజయ్

**చెన్నై, మే 12:** అసెంబ్లీలో బలపరీక్షకు సిద్ధం అవుతున్న తరుణంలో విజయ్‌కు అనుకోని పరిణామాలు అనూహ్యంగా ఎదురయ్యాయి. ఒకే ఒక్క ఓటుతో గెలిచిన ఎమ్మెల్యే సేతుపతి బలపరీక్షలో పాల్గొనవద్దని మద్రాస్ హైకోర్టు ఆదేశాలిచ్చింది. దీనితో విజయ్ బలం 119కి తగ్గింది. అయినా కూడా మెజార్టీపరంగా విజయ్‌కు మంగళవారం అనుకోని విజయాలు వచ్చిచేరాయి. అన్నాడిఎంకె లోని చీలికవర్గం ఎమ్మెల్యేలు 27 మంది సీనియర్ నాయకుడు షణ్ముగం నేతృత్వంలో విజయ్‌కు మద్దతు పలికేందుకు సిద్ధం అయ్యారు. దశాబ్దాలుగా వస్తున్న రాజకీయ వైరుధ్యాన్ని కాదని డిఎంకెతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేద్దామన్న అన్నాడిఎంకె నేత మాజీ సిఎం పళనిస్వామి వాదనను తీవ్రంగా విభేదించిన సీనియర్ నాయకులు షణ్ముగం, వేలుమణి, సి విజయభాస్కర్‌లు పళనిస్వామి నిర్వహించిన సమావేశం నుంచిబయటకువచ్చేసారు. అంతేకాకుండా >>2

# ఎపికి 10, తెలంగాణకు 21 టిఎంసిల కృష్ణా జలాలు

## రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై కెఆర్ఎంబి కీలక నిర్ణయం

**విజయవాడ,మే 12, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల తాగునీటి అవసరాల మేరకు శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) కీలక నిర్ణయం తీసుకుంది. ఎపి, తెలంగాణ తాగునీటి అవసరాల కోసం శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పచ్చజెండా ఊపింది. ఆగస్టు 15 వరకు ఎపికి 10 టిఎంసిలు, తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టిఎంసిలు వాడుకునేందుకు కెఆర్ఎంబి అనుమతించింది. హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ మేరకు అంగీకారం కుదిరింది.

**నాగార్జున సాగర్‌లో ఆగస్టు 15 వరకు కోటా**

నాగార్జున సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఎపికి 10 టిఎంసిల నీటిని కేటాయించగా, తెలంగాణకు సాగర్ నుంచి 16 టీఎంసీలు, శ్రీశైలం నుంచి 6 టిఎంసిల చొప్పున మొత్తం 21 టిఎంసిలను వినియోగించుకునేందుకు కెఆర్ఎంబి అనుమతించింది. సమావేశంలో కెఆర్ >>2

# కడప మాజీ డిప్యూటీ మేయర్‌కు 14 రోజులు రిమాండ్

**కడప మే,12 ప్రభాతవార్త :** కడప మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డిని మొబైల్ కోర్టు జడ్జి 14 రోజులు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కడప మాజీ డిప్యూటీ మేయర్ అంటే నిత్యానంద రెడ్డి పెద్ద దస్తగిరి హత్య కేసులో ముద్దాయిగా ఉండటంతో మంగళవారం రోజు కడప మొబైల్ కోర్టులో రిమ్స్ పోలీసులు హాజరుపరచగా ఆయనను 14 రోజులు రిమాండ్ విధిస్తూ కడప సెంట్రల్ జైలుకు తరలించారు. పెద్ద దస్తగిరి హత్య కేసులో ముద్దాయిగా ఉన్న మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి గత కొన్ని >>2





మంగళవారం గువాహతి విమానాశ్రయంలో నితిన్ గడ్కరీ, సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహననాయుడు, మంత్రి లోకేష్

# గడ్కరీ 'హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా'

## ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్

**విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గవాహటిలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అసోం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు వెళ్లిన వీరు, గవాహటి విమానాశ్రయంలో గడ్కరీని కలిశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా తన స్పందనను పంచుకున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా అని అభివర్ణించిన లోకేష్, ఆయనను కలవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జాతి నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనలో గడ్కరీ చూపిస్తున్న ఉత్సాహం తమందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశాన్ని వేగంగా, బలంగా నిర్మించాలన్న ఆయన తపన అమోఘమని కొనియాడారు.

ఈ సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను గడ్కరీ ప్రశంసించారని లోకేష్ వెల్లడించారు. ఎపిలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు నిర్మించేందుకు తాము చేస్తున్న కృషికి ఆయన ప్రోత్సాహం ఎంతో విలువైనదని లోకేష్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ భేటీలో చంద్రబాబు, గడ్కరీ పలు అంశాలపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.

# విజయ్ బలపరీక్ష

>> విజయ్‌కు మద్దతివ్వనున్నట్లు ప్రకటించారు. దీనితో అసెంబ్లీలో విజయ్ బలం ఇపుడు 147 దాటుతోంది. దీనితో ఆయన బలపరీక్షను సులువుగా అధిగమిస్తారన్న ధీమా టివికె ఎమ్మెల్యేల్లో ఏర్పడింది. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్; సిపిఐ, సిపిఎం, విసికె, ఐయుఎంఎల్ వంటి పార్టీలు కప్పదాటువేసినా తన మెజార్టీకి ఏమాత్రం ఢోకాలేని విధంగా విజయ్ ఇప్పటికే ఏర్పాట్లు సిద్ధంచేసారు. అందులోభాగంగానే వేలుమణి,షణ్ముగంల ప్రకటన ఆహ్వానంమేరకు వారి నివాసాలకు వెళ్లి అన్నా డిఎంకె రెబెల్ ఎమ్మెల్యేందరినీ కలుసుకున్నారు. తనతో కలిసి వచ్చిన ఎమ్మెల్యేలకు ఎప్పటికీనష్టం జరగనీయనన్న భరోసా కల్పించడంతో వారంతా విజయ్‌కు అసెంబ్లీ బలపరీక్షలో మద్దతిచ్చేందుకే నిర్ణయించారు. ఇందుకోసం వారు ఒక ప్రత్యేక కూటమిగా ఏర్పడి మద్దతిస్తారని సమాచారం. ఇప్పటికే రెబెల్ ఎమ్మెల్యేలు ప్రొటెం స్పీకర్‌కు తమ పార్టీ శాసనసభా పక్ష నాయకుడిగా వేలుమణిని గుర్తించాలని కోరుతూ లేఖరాసారని చెపుతున్నారు. అయితే వీరి నిర్ణయాన్ని పళనిస్వామి తీవ్రంగా వ్యతిరేకిస్తూ తానే లెజిస్లేచర్‌పార్టీనాయకుడినని చెపుతున్నారు. అయితే వీరిద్దరిలో ఎవరిని శాసనసభా పక్షనేతగా గుర్తిస్తారనేది అసెంబ్లీలో తేలిపోతుంది. స్పీకర్ నిర్ణయం ఆధారంగా కూడా పార్టీలో చీలిక ఏర్పడుతుంది. అన్నాడిఎంకెకు 47 సీట్లు అసెంబ్లీలో ఉండగా వారిలో ఇప్పటికిప్పుడు 30 మంది వరకూ టివికె విజయ్‌కు సంపూర్ణమద్దతుప్రకటిస్తున్నట్లు స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. దీనితో బుధవారం నాడు సిఎం విజయ్ బలపరీక్ష అత్యంత సులువుగా గట్టెక్కుతారని పార్టీ వర్గాల్లోను, విజయ్ కూటమిలోనూ అత్యంత ధీమా వ్యక్తం అవుతోంది. మద్దతు కూడగట్టడంలో విజయ్ కూడా దూకుడుగానే ఉన్నారు. షణ్ముగం నివాసానికివెళ్లి రెబెల్ ఎమ్మెల్యేందరితోనూ భేటీ అయ్యారు. వారంతా బహిరంగంగానే తమ మద్దతును ప్రకటించారు. దీనితో విజయ్ బలపరీక్షలో సులువుగా గట్టెక్కేందుకు అనువైన వాతావరణం ఏర్పడింది.

# రైతులు పిఆర్ 126, 1010 రకాలు సాగు చేయొద్దు : మంత్రి నాదెండ్ల

**విజయవాడ మే 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులు వచ్చే సీజన్‌లో వరిలో పిఆర్ 126, 1010 రకాలను సాగు చేయొద్దని రైతులకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. సాధారణంగా నూకల శాతం 25శాతం లోపు ఉండాలని ఈ 2 రకాల్లో 56 శాతానికి మించి వస్తున్నట్లు తేలిందన్నారు. దీంతో కొనుగోలులో రైతులు, మిల్లర్లకు ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. వైసిపి హయాంలో వ్యవస్థల నిర్వీర్యంలో సాగుదారులు పడిన కష్టాలను గుర్తించి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుత రబీ సీజన్‌లో ధాన్యంసేకరణ ప్రక్రియ వేగంగా సాగుతోందని గణాంకాలతో సహా వివరించారు. వైసిపి ప్రభుత్వంతో పోలిస్తే ఈసారి 57 శాతం అదనంగా, గత ఏడాదితో పోలిస్తే 18 శాతం అదనంగా ధాన్యం సేకరించామన్నారు. ఇప్పటివరకు



19.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి తెలిపారు. ఖరీఫ్‌లో 48,700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.11, 550 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ఇంధన సరఫరాపై ప్రభుత్వం నిరంతరం సమీక్షనిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. ఎల్పీజీ గ్యాస్ డెలివరీ సమయాన్ని నాలుగురోజులకు తగ్గించాలని చమురు కంపెనీలను ఆదేశించామన్నారు. వాణిజ్య సిలిండర్ల ధర పెరిగినందున వీటినిమళ్లించేందుకు ప్రయత్నించిన ఏడు ఏజెన్సీ లపై చర్యలు తీసుకున్నామని నిఘాను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు.

## ఏసిబికి చిక్కిన మున్సిపల్ డిఇ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే12, ప్రభాతవార్త:** కాంట్రాక్టర్ వద్ద నుండి 10వేల రూపాయలు లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా సామర్లకోట మున్సిపల్ డిఇ శశిధర్ ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్ కానూరి పవన్ ను బిల్లుల మంజూరుకు సొమ్ములు డి ఈ డిమాండ్ చేసారు.డియికీ విడతల వారీగా సొమ్ములు ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. అయితే మామూళ్ళ కోసం వత్తిడి పెరగడంతో విసుగు చెందిన కాంట్రాక్టర్ ఎసిబి అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ అదికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్‌గా డిఇ ని పట్టుకున్నారు.

# 288 క్వార్టర్లు

>> భవనాలను సాధారణ పరిపాలనా శాఖ (జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్) కు అప్పజెపుతామని మంత్రి నారాయణ వివరించారు. అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం మొత్తం 12 టవర్లలో 288 ఆధునిక ఫ్లాట్లు నిర్మిస్తున్నారు. వీటిని అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారు. క్లబ్ హౌస్, ఆసుపత్రి, స్విమ్మింగ్ పూల్, భద్రతా వ్యవస్థలు, సౌరశక్తి వినియోగం, వర్షపు నీటి సంరక్షణ, మురుగునీటి శుద్ధి వంటి సదుపాయాలు కల్పించనున్నారు.రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం దాదాపు రూ.524.70 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని వివరించారు.

# నీట్ పరీక్ష రద్దు

ఆస్తులు, ఆరోగ్యం, భవిష్యత్తు పణంగా పెట్టి పిల్లలను చదివించారు.ఇప్పుడు ప్రశ్నపత్రం లీకేజీతో పరీక్ష అర్ధాంతరంగా రద్దయింది. ప్రపంచంలోనే అతిపెద్ద పరీక్షగా చెప్పబడుతున్న నీట్ నిర్వహణలో ఎన్‌టిఎ సామర్థంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జరిగిన 2024 నీట్ పరీక్ష పేపర్ కూడా లీకయ్యింది. అయినా ప్రశ్నపత్రం తయారీలో ఎన్‌టిఎ ఎటువంట భద్రతా ప్రమాణాలు పాటించలేదని, గత లీకేజీ వ్యవహారం నుండి ఎటువంటి గుణపాఠం నిర్వలేదని ప్రస్తుత లీకేజీతో తేటతెల్లం అవుతుంది. ఇలా ప్రతి సంవత్సరం నీట్ ప్రశ్నపత్రం లీకవ్వతుండటంతో ఎన్‌టిఎ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తున్నాయి. ప్రతి ఏడు పరీక్షల రద్దుతో పిల్లల మానసిక స్థితి దెబ్బతీసే చర్యలకు ఎవరుబాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**కార్పొరేట్ , కోచింగ్ సెంటర్లకు పండుగ**

రేయింబవళ్లు కష్టించి నీట్ పరీక్ష రాసి విశ్రాంతి తీసుకుంటున్న విద్యార్థులకు గట్టి షాక్ తగిలింది. నీట్ ఫలితాలు వచ్చేంత వరకు వినోద, విహార యాత్రలతో ఎంజాయ్ చేయాలనుకున్న విద్యార్థులకు నిరాశే మిగిలింది. నీట్ పరీక్ష రద్దుతో తిరిగి పుస్తకాలు పట్టుకునే పరిస్థితి వచ్చింది. మరల పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిన సమయం ఆసన్నమైంది. తిరిగి నీట్ పరీక్ష జరిగేంత వరకు కార్పొరేట్, కోచింగ్ సెంటర్లు, కళాశాలకు వెళ్లాల్సిన దుస్థితి విద్యార్థులకు నెలకొంది.ఈసారి మరింత టఫ్‌గా పేపర్ వచ్చే అవకాశం ఉందని ఇప్పటికే ఆయా కోచింగ్ సంస్థలు విద్యార్థులను భయపెడుతున్నాయి. దీన్నే ఆసరాగా చేసుకొని కార్పొరేట్ కళాశాలలు, కోచింగ్ సెంటర్లు అదనంగా ఫీజులు వసూలు చేసేందుకు సిద్ధం అయ్యాయి. టెస్ట్ పేపర్లు, కొత్త మెటీరియల్, హాస్టల్, రవాణా ఇలా పేరేదైన విద్యార్థుల నుండి అదనంగా డబ్బులు దండుకొని పండుగ చేసుకునేందుకు రెడీ అయ్యాయి.

# రాష్ట్రంలో ఇక విద్యావిప్లవం

>> షన్, హార్టికల్చర్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయని సిఎం తెలిపారు. పాలిటెక్నిక్‌లు ఇంజనీరింగ్ కళాశాలల ద్వారా ఎనర్జీ, లాజిస్టిక్స్, క్వాంటం, ఎఐ లాంటి రంగాల్లో నైపుణ్యాలు పెరగాలని స్పష్టం చేశారు. దీంతో పాటు జిల్లాల వారీగా స్కిల్ మ్యాప్ తయారు చేయటం ద్వారా ఏ ప్రాంతంలో ఎంత మంది నిపుణుల లభ్యత ఉందనేది తెలియచేసే అవకాశముందన్నారు. గడచిన 23 నెలల్లో ఇప్పటి వరకూ 7 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని.. స్వయం ఉపాధితో పాటు ఎంఎస్ఎంఈల ద్వారా కూడా ఉపాధి వచ్చిందన్నారు. వివిధ శాఖల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చిన వివరాలను ఓ సమీకృత పోర్టల్ ద్వారా సమాచారం ఇవ్వాలని సిఎం ఆదేశించారు. త్వరలోనే నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ వివరాలను వెల్లడించాలని సూచించారు. రాష్ట్రంలోని యువత ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఏమేరకు నైపుణ్యాలు కలిగి ఉన్నారో ర్యాండమ్ స్కిల్ ఆడిట్ నిర్వహించాలని సిఎం సూచనలు చేశారు. ఈ విషయంలో ప్రపంచ స్థాయి అత్యుత్తమ నైపుణ్యాలు మన యువతకు అందేలా చేయాలని.. దీని కోసం ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక సంస్థలతో అనుసంధానం చేసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు అవసరమైన సూచనలు చేసేందుకు స్కిల్ గ్యాప్ అడ్వైజర్లను ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి పూర్తి నైపుణ్యంతో ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. తద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు మెరుగవటంతో పాటు ఆర్థిక లావాదేవీలు పెద్ద ఎత్తున జరుగుతాయన్నారు. పీఎం సేతు ప్రాజెక్టు ద్వారా ఐటీఐలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని సూచించారు

## మండుటెండలు..

# పిడుగుల వానలు

## రాష్ట్రంలో విభిన్న వాతావరణం

**విజయవాడ మే 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో ఎండ ప్రభావం చూపుతుందని వెల్లడించారు. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం అదే ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందిని, ఇది రాగల 48 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందన్నారు. అల్పపీడనం నుంచి ఉత్తర తమిళనాడు, రాయలసీమ, కర్ణాటక మీదుగా మరాఠ్వాడా వరకు ద్రోణి విస్తరించి ఉందని తెలిపారు. వీటి ప్రభావంతో బుధవారం అల్లూరి, పోలవరం, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. చెట్ల కిందకు వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. మరోవైపు అల్లూరి జిల్లా జీకే వీధి, ముంచింగిపుట్టు, పెదబయలు, పోలవరం జిల్లా చింతూరు కూనవరం, వరరామచంద్రాపురం, గుర్తేడు మండలాల్లో (07) వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. మంగళవారం కర్నూలు నగరడోనలో 42.9డిగ్రీలు, ప్రకాశం కొపెర్వరపాడులో 41.9 డిగ్రీలు, మర్కాపురం కంభంలో 41.7 డిగ్రీలు పల్నాడు గురజాలలో 41.3 డిగ్రీలు అనంతపురం తెరన్నపల్లి, వైఎస్సార్ కడప జమ్మలమడుగులో 41.1 డిగ్రీలు అనకాపల్లి దేవరపల్లిఓ 41.1 డిగ్రీలు, పశ్చిమగోదావరి తాడేపల్లిలో 40.6 డిగ్రీలు, చిత్తూరు రాయలపేటలో 40.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు.

### వారం - వర్జ్యం

13-05-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
ఏకాదశి మ.1.24
ఉత్తరాభాద్ర రా.12.13
వర్జ్యం : ఉ.10.25-ఉ.11.57
దు. ఉ.11.38-మ.12.30
శుభసమయం: ఉ.8.30-9.30
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం:** మీరు తలపెట్టిన కార్యక్రమాలు, వ్యవహారములు విజయవంతమవుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**వృషభం:** విలువైన పత్రములు డాక్యుమెంట్స్ మొదలైన వాటిలో జాగ్రత్త అవసరం. పురోభివృద్ధి మాత్రం నామమాత్రమే.

**మిథునం:** విలువైన వస్తువుల కొనుగోలు విషయాలలో తగిన శ్రద్ధ చూపడం చెప్పదగినది. విందు, వినోదాలు పాల్గొంటారు.

**కర్కాటకం:** మిమ్ములను మోసం చేసే ప్రయత్నాలు ఫలించవు. నేర్పుతో ముఖ్యుల వద్ద గుర్తింపు పొందుతారు. వస్త్రలాభం.

**సింహం:** సంతాన విద్యా విషయాలు పురోభివృద్ధిలో ఉంటాయి. కొంతమేర జాగ్రత్తలు అవసరం. ఆధ్యాత్మికరంగంలో పాల్గొంటారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలలో జాగ్రత్తలు అవసరం. పెట్టుబడుల విషయంలో తొందరపాటువద్దు. వాహనసౌలభ్యం.

**తుల :** కోర్టు కేసుల నుండి బయట పడతారు. ఎంతోకాలంగా ఊరిస్తున్న అవకాశాలు లాభిస్తాయి. స్థలాలు కొనుగోలు.

**వృశ్చికం:** కుటుంబంలో మరొకరి సంపాదన ప్రారంభమయ్యే సూచన లున్నాయి. ఆత్మీయవర్గానికి ధన సహాయం చేస్తారు.

**ధనుస్సు:** విధి నిర్వహణలో పై అధికారుల ప్రశంసలు అందుకుంటారు. వాహనాల విషయంలో కాస్త అప్రమత్తంగా ఉండండి.

**మకరం:** తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. ఉద్యోగాల పరంగా ఆటంకాలు తొలగిపోతాయి.

**కుంభం:** పని వత్తిడి అధికంగా ఉంటుంది. మనస్సు విశ్రాంతిని కోరుకున్న పరిస్థితులు అందుకు అంగీకరించవు.

**మీనం:** ముఖ్యంగా ఎంతసేపూ ఆర్థిక వనరులను పెంపొందించుకునే విషయంపైనే దృష్టిని సారిస్తారు. వస్త్రలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రొయ్యల ఫీడ్ ధరల పెంపుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం

## పెంచిన ధరలను వెంటనే నిలిపివేయాలని ఫీడ్ కంపెనీలకు నోటీసులు జారీ



**విజయవాడ, మే 12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఆక్వా రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా రొయ్యల ఫీడ్ కంపెనీలు ఏకపక్షంగా ధరలు పెంచడం సరైన విధానం కాదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు పెరిగిన నేపథ్యంలో వనామీ ఫీడ్‌పై కిలోకు రూ.8, టైగర్ రొయ్యల ఫీడ్‌పై కిలోకు రూ.10 పెంచినట్లు సమాచారం అందిందన్నారు. ఇప్పటికే సాగు వ్యయాలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై ఈ ధరల పెంపు మరింత భారం మోపే పరిస్థితి తీసుకొచ్చిందని తెలిపారు. ఎపిఎస్ఎడిఎ చట్టం ప్రకారం రైతు సంఘాలతో సంప్రదింపులు జరిపిన అనంతరమే ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఫీడ్ కంపెనీలు ఆ నిబంధనలను పాటించకుండా వ్యవహరించడం ఆందోళనకరమన్నారు. ఈ విషయంపై ఫిషరీస్ కమిషనర్ ఇప్పటికే ఫీడ్ తయారీ సంస్థలకు రైతులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించినప్పటికీ, ధరల పెంపును అమలు చేయడం సమంజసం కాదన్నారు. రైతుల ఆందోళనలు, సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో పెంచిన ధరల అమలును తక్షణమే నిలిపివేయాలని సంబంధిత ఫీడ్ తయారీ సంస్థలకు ఫిషరీస్ కమిషనర్ ద్వారా నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఈ అంశంపై రైతు సంఘాలు, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులతో నేడు (బుధవారం) ఉదయం సమావేశం నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని లక్షలాది ఆక్వా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షానే నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



మంగళవారం గువహతిలో సిఎం చంద్రబాబుకు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

# అసోంలో సిఎం చంద్రబాబుకు ఘనస్వాగతం

**విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి:** అసోం రాష్ట్ర సిఎం హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.ఆయన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి హాజరైన ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో పాటుగా కీలక అతిథిగా సభా వేదికపై ఆశీనులయ్యారు.సీఎంగా బాధ్యతలు స్వీకరించిన హిమంత బిశ్వశర్మను ఆయన అభినందించారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్‌తో కలిసి గత రాత్రి గువాహతి చేరుకున్నారు.ఆ సందర్బంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది.నేడు షెడ్యూల్‌ను అనుసరించి సిఎం చంద్రబాబు మంత్రి లోకేష్‌తో కలిసి అసోం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు.ఈ సందర్బంగా సభా ప్రాంగణంలో పలువురు ఎన్డీఏ పాలిత రాష్టాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులతో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సరదాగా సంభాషించారు. రాష్టాభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలు వివరించారు.ఏపీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఎన్నికల కమీషనర్ కీలక సమావేశం

**విజయవాడ,మే 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంగళవారం కీలక సమావేశం నిర్వహించింది. స్టేట్ ఎలక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల సన్నాహకాలు, ప్రీఎలక్షన్ కార్యకలాపాల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్, మున్సిపల్, బీసీ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రామ పంచాయతీలు, అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులు వివరాలు సమర్పించారు.స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగా చేపట్టాల్సిన కార్యక్రమాల పురోగతిని ఎస్ఈసీ సమీక్షించారు. ఓటరు జాబితాల సవరణ, రిజర్వేషన్ల ఖరారు, వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు వంటి అంశాలపై చర్చించారు. ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. ప్రీఎలక్షన్ పనులను వేగవంతం చేయాలని స్టేట్ ఎలక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఆలస్యం లేకుండా అన్ని ఏర్పాట్లు గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటికే రాజకీయ పార్టీల్లో చర్చ మొదలైంది. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ సంస్థల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ సన్నాహకాలను వేగవంతం చేస్తోంది.

# సిబిఐ డైరెక్టర్ పదవికి ఆరుగురి పేర్ల పరిశీలన

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థ సిబిఐకి కొత్త డైరక్టర్‌ను ఎంపిక చేసేందుకు మంగళవారం సాయంత్రం ప్ర ధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ భేటీ అయ్యింది. ప్రధాని కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో మోదీతో పాటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా పాల్గొన్నారు. ఈ భేటీలో ఈ నెల 25వ తేదీన పదవీ విరమణ చే స్తున్న సిబిఐ ప్రస్తుత డైరక్టర్ ప్రవీణ్ సూద్ స్థానంలో కొత్త బాస్‌ను ఎంపిక చేసేందుకు ఎనిమిది మంది సీనియర్ ఐపిఎస్ అధికారుల పేర్లను పరిశీలించారని సమాచారం. ఇందులో ఉమ్మడి ఎపి కేడర్‌కు చెం న జాతీయ పోలీసు అకాడమి డైరక్టర్ అమిత్ గార్గ్‌తో పాటు ఉత్తరాది రాష్ట్రా లకు చెందిన సీనియర్ ఐపిఎస్ అధికారులు శత్రుజిత్ సింగ్ కపూర్, జిపి సింగ్, అజయ్ కుమార్ శర్మ. పీయూష్ ఆనంద్, సతీష్ గోల్చా, రా డైరక్టర్ పరాగ్ జైన్, మహారాష్ట్ర డిజిపి సదానంద్ దాతేల పేర్లను ఈ భేటీలో పరిశీలించినట్లు తెలిసింది. ఇందులో నుంచి ఒకరిని సిబిఐ డైర క్టర్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం. అయితే సిబిఐ కొత్త బాస్ పేరును అధికారికంగా ప్రకటించాల్సి వుంది.

# 14 రోజులు రిమాండ్

>> రోజులుగా పోలీసులకు దొరకకుండా అజ్ఞాతంలోనికి వెళ్లి హైకోర్టులో ముందస్తుబేయిల్‌కు దరఖాస్తు చేసుకొనడం జరిగింది. ముందస్తు బెయిల్ కోసం మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి దరఖాస్తును హైకోర్టు తిరస్కరించడంతో సోమవారం నాడు తన తన న్యాయవాది తో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. దీంతో జిల్లా ఎస్పీ తెన్సి పోలీసులకు అప్పగించడం జరిగింది. సోమవారం సోమవారం, మంగళవారం విచారించిన ప్రిన్సి పోలీసులు ఎట్టికేలకు కడప మొబైల్ కోర్టులో హాజరు పరిచారు దీంతో మొబైల్ కోర్టు మాజిస్ట్రేటు ఆసియా ప్రియ మాజీ డిప్యూటీ మేయర్‌కు 14 రోజులు రిమాండ్ విధించి కడప సెంట్రల్ జైలుకు తరలించాలని రిమ్స్ పోలీసులకు ఆదేశించడంతో వారు కడప సెంట్రల్ జైలుకు తరలించారు. అజ్ఞాతంలో ఉన్న మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి హైకోర్టులో ముందస్తు బెయిల్‌ను తిరస్కరించడంతో సోమవారం నాడు కోర్టులో లొంగిపోతున్నాడు అన్న సమాచారం పోలీసులకు అందడంతో జిల్లా కోర్టు ప్రాంగణమంతా పోలీసులు నిండిపోయారు. కోర్టుకు వచ్చే ప్రతి వాహనాన్ని విస్తృత తనిఖీలు చేశారు. అయితే ఇటిక్యాలకు మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి తన న్యాయవాదితో కలిసి పోలీస్ కార్యాలయానికి వెళ్లి లొంగిపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకొని పోలీస్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఉన్న మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డిని కడప చిన్న చౌక్ పోలీస్ స్టేషన్‌కు తరలించి తీసుకుపోయారు.

# టిఎంసిల కృష్ణా జలాలు

>>ఎంబి సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజ్, తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఎపి జలవనరుల శాఖ ఇఎన్సీ నర్సింహమూర్తి పాల్గొన్నారు. సమావేశంలో తెలంగాణ అధికారులు ఎపి ఇప్పటికే ఎక్కువ నీటిని వాడుకుందని ప్రస్తావించారు. సాగర్‌లో ఎపికి 10 టిఎంసిలు పోగా మిగిలిన మొత్తం నీరు తమకే చెందుతుందని స్పష్టం చేశారు. అయితే తాగునీటి అవసరాల దృష్ట్యా ఇరు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారు.

**ఈ నెల 14న మళ్లీ భేటీ**

త్రిసభ్య కమిటీ సమావేశం సాఫీగా సాగిందని ఏపీ ఈఎన్‌సీ నరసింహమూర్తి తెలిపారు. ఆగస్టు 15 వరకు ఎపి నీటి అవసరాల కోసం 10 టిఎంసిలు, తెలంగాణకు శ్రీశైలం నుంచి 6, సాగర్ నుంచి 16 టిఎంసిలు వినియోగించుకోవచ్చు అని ఆయన ప్రకటించారు. ఈ నెల 14న జరిగే బోర్డు సమావేశంలో మిగిలిన అంశాలపై చర్చిస్తామని పేర్కొన్నారు. సాగునీటి విడుదల, ఇన్‌ఫ్లోలపై అప్పుడు సమీక్షించనున్నారు.

# ఎసిపి సత్యానందం ఇంటిలో పేలిన సిలిండర్

## ఒకరి మృతి

**విజయవాడ, మే12,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర పరిధిలోని పటమటలంకలోని ఓ అపార్ట్‌మెంట్‌లోని ఓ ఇంట్లో ప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎసి కంప్రెషర్‌లో చెలరేగిన మంటలు గ్యాస్ సిలిండర్‌కు అంటుకోవడంతో సిలిండర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఎసిపి సత్యానందం ఇంట్లో ప్రమాదం చోటుచేసుకోగా ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ నెల 7న సత్యానందం కుటుంబ సభ్యులు విదేశాలకు వెళ్లగా పదో తేదీన సత్యానందం సైతం విదేశాలకు వెళ్లారు. ఈ క్రమంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగగా అపార్ట్‌మెంట్ వాసులు కిందికి దిగి మంటలను గమనిస్తుండగా ఒక్కసారిగా సిలిండర్, ఏసీ కంప్రెషర్ పేలిపోయాయి. పేలుడు ధాటికి అపార్ట్‌మెంట్ బాల్కనీ గోడ, గ్రిల్స్ ఎగిరి పడగా ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు, ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

- ఆండర్సన్

# సాగుకు జవసత్వాలు!

ఒక దశాబ్ద కాలంగా దేశవ్యాప్తంగా సాగు గాడి తప్పిందన్న విస్తృత విశ్లేషణలు విశేషంగా వినపడుతున్నాయి. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తృణధాన్యాలు, ఉద్యాన పంటలు రైతు ఆదాయాన్ని పెంచుతాయనే అంచనాలున్నాయి.కానీ ఇప్పుడు వాటి విస్తీర్ణం తగ్గుతోంది. దేశవ్యాప్తంగా 'వరి' సాగు పెద్ద ఆదాయ 'సిరి' కాదనే వాదనల మధ్య ఎంతో మంది రైతులు ఇతర పంటల వైపు మొగ్గుచూపారు. పంట సాగులోఉత్పత్తుల నిల్వ, ప్రాసెసింగ్ వంటి అన్ని అంశాల్లో మానవేతర సాగు ద్వారానే పంట దిగుబడులు పెరిగి సాగు వ్యయాన్ని తగ్గించుకోవచ్చుననే హితవు వినబడుతుంది. అటు రైతులు ఇటు వ్యవసాయ శాస్త్రజ్ఞులు కూడా ఆధునిక సాగు యంత్రాలు పరికరాలు వాడకానికి ప్రోత్సహిస్తున్నారు. ఎవరెన్ని ప్రత్యామ్నాయాలు చూపినా వాటిని స్వీకరించడానికి రైతు సిద్ధంగానే ఉన్నాడు. కాగా కొత్త ప్రత్యామ్నాయ సాగులో రైతుకు విశేషమయిన ఆర్థికలబ్ధి పొంద గలరనన్న నమ్మకం చిక్కితేతప్ప కొత్త ఆలోచనల వైపు మొగ్గ చూపలేడు. కొద్ది కాలం క్రితం 'చేనుకు చేవ – రైతుకు రొఖ్ఖం' అనే నినాదం కింద అధిక ఎరువులతో అధిక సాగుబడి అనే ధోరణితో రైతులు అహర్నిశలూ శ్రమపడి వ్యవసాయ క్షేత్రాలను పటిష్టం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో సాగు వ్యయకర్తనం, పంటల మార్పిడి,అధిక ఎరువుల నుండి పంటల నియంత్రణ అనే అంశాలమీద ప్రభుత్వాలు దృష్టి సారించాయి. ఈ అంశాల ప్రాతిపదికగా విస్తృతస్థాయిలో ప్రచారం చేపట్టింది.పశ్చిమాసియా యుద్ధ ప్రభావం రసాయనిక ఎరువుల ధరల పెంపు, లభ్యతలో సంక్లిష్ట సమస్యలు తలెత్తి ఏకంగా ఎరువుల మోతాదులను నియంత్రించాలనే ఆలోచన పుట్టింది. ఎక్కడో సౌదీ అరేబియా నుంచి రావాల్సిన యూరియా వంటి ఎరువులు భారత్‌కు చేరుకోకపోవడం పెద్ద సమస్యగా ఏర్పడింది. అయినా ఆయా ఎరువుల్ని రైతుకందించడంలో ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. అంతే తప్ప ధరలు పెంచలేదు. అదేవిషయాన్ని నరేంద్రమోడీ ప్రజల ముందు ఏకరువు పెట్టి ఎరువుల వాడకం క్రమేపీ తగ్గించేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకతను చెప్తూ వచ్చారు. సాంప్రదాయ సాగులో అత్యధిక దిగుబడుల కోసంచేసిన ప్రయత్నమే రైతులోకంలో అలజడి సృష్టించింది. సమస్య రైతు దురదృష్టానిదా?పంట నాణ్యతదా, సాగు నిర్వహణ యాజమాన్యాంలో లోపాలా? అన్నది విశ్లేషించుకుంటే 'కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు' అన్నట్లు అన్నీ రైతునెత్తిన పిడుగు పడేట్లు చేశాయి.రైతు వ్యవసాయం పట్ల ఆసక్తి కోల్పోయే పరిస్థితులు తలెత్తాయి.ఐదారేళ్ల క్రితం 'కోవిడ్' తర్వాత ఇంతవరకు జరిగిన సాగు అధ్యాయాలను తెరచి చూసుకుంటే రైతు ఆత్మహత్యలు కూడా వ్యవసాయాన్ని కృంగ దీసే పరిస్థితులు తెచ్చిపెట్టాయి. ప్రధానిగా నరేంద్రమోడీ ఎరువులపై సాగు ఖర్చు నియంత్రణ కోరుకుంటే రైతులు ప్రధానంగా పంట మార్పిడిచేసి భూసారాన్ని పెంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ పట్టుపడ్తోంది. కారణమేదైనా తెలంగాణలో రైతు ఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయన్న వాస్తవాల్ని కాదనలేం. సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతుంటే పంటల మార్పిడి ద్వారానే దిగుబడులు పెరుగుతాయని అందుకే పదిశాతం విస్తీర్ణంలోనైనా 'వరి'కి బదులు ప్రత్యామ్నాయ పంటల ఆవశ్యకత ఉంది. వరిని ఆరుతడి పంటలనూ ప్రత్యామ్నాయంగా సాగు చేయడం అవసరమని తెలంగాణ రాష్ట్రవ్యవసాయ కమిషన్ ఇటీవల తన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. నీరు సమృద్ధిగా అవసరమైన 'వరి' సాగును ఒకసారికే పరిమితం చేయడం అవసరమని ప్రభుత్వానికిచ్చిన నివేదికలో పేర్కొంది.ఈనివేదిక రాష్ట్రంలో అమలు చేయగల వ్యవసాయ విధానాన్ని రూపొందించేందుకు మార్గదర్శకం కావచ్చు. రాష్ట్రంలోయేటా 'వరి'సాగు విస్తీర్ణం పెరుగుతోంది.ఉద్యాన పంటలు సాగు బాగా తగ్గిపోతోంది.కూరగాయల పెంపకానికి కూడా ఓ మోస్తరు రైతులు ఇష్టపడడం లేదు.ఈరీత్యా వాతావరణ జోన్ల ఆధారంగా పంటల ప్రణాళికను రూపొందించి పంట మార్పిడికి నిర్దిష్ట లక్ష్యాలను, ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కమిషన్ సూచిస్తోంది. సుస్థిర వ్యవసాయం, సాగు వ్యయ ఆదాయ, సహజవనరుల సంరక్షణవంటి అంశాలను ఆహార భద్రతకు తోడ్పడాలని నివేదికలో పేర్కొంది.ప్రాసెసింగ్ యూనిట్లు, ప్యాక్‌హౌస్‌లు, కోల్డ్‌స్టోరేజీల నిర్మాణం తక్షణమే ఏర్పాటు చేయాలి. అపరాలు, చిరుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించే వ్యవస్థను రూపొందించాలి. కేరళ, మహారాష్ట్ర ప్రాంతాలలోఉన్నట్లు కూరగాయల క్లస్టర్, ఎన్‌పిసి ఏర్పాటు అవసరం. మార్కెట్లలో దళారీ వ్యవస్థ అత్యంత ప్రమాదకరంగా రైతు ప్రయోజనాలను దెబ్బకొడ్తోందన్న నిశ్చితాభిప్రాయానికి కమిషన్ వచ్చింది. ఇది నిజమేకాకుండా రైతుకోణంలో చూస్తే వ్యయ ప్రయా సలకోర్చి పంట పండించినా తీరా ఉత్పత్తుల విక్రయం సమయంలో దళారుల జోక్యంధరల నిర్ణయంలో గిట్టు బాటు ధర లేకుండా చూసి బోల్తాకొట్టిస్తారు. అందుకే పంట ఉత్పత్తుల విషయంలో దళారీ వ్యవస్థ ఉండరాదు.పంటల విక్రయంలోనూ వారిపాత్రను కుదించాలని కమిషన్ అభిప్రాయపడింది. రైతు ప్రయోజనాలు కాపాడే విషయంలో కమిషన్ నివేదికలోని అన్ని అంశాలపైనా రైతుపరంగా చర్చించడానికి అసెంబ్లీ సిద్ధంగా ఉంది. ఒకే రకమైన పంటల సాగుతో నేలసారం దెబ్బతింటుంది కనుక తప్పనిసరిగా పంటల మార్పిడికి తెలంగాణ సిద్ధపడాల్సిన అగత్యం ఏర్పడుతోంది. కాస్త ఆలస్యమైనా రైతుకమిషన్ సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో నివేదికను సిద్ధం చేసినందున అసెంబ్లీలో చర్చించి తెలంగాణ సాగును బలోపేతం చేయడం అవసరమే.



కీర్తి కాంక్ష లేకుండా చేసేదేదో చక్కగా చేయడమే విజయానికి మూలం.

హరివంశ రాయ్ బచన్



చేజారిన ఓ నిమిషాన్ని భూమిపై ఉండే సిరిసంపదలేవీ తిరిగి చేకూర్చలేవు.

ఆదిశంకరాచార్యులు

## ప్రజావాక్కు

### పసిడి మాట ప్రధాని నోట

బామ్మ మాట బంగారు బాట అంటారే, ఆ తరహాలో ప్రధాని చెప్పిన బంగారు మాట ప్రస్తుతం దేశం ఆచరించాల్సిన బాట. దశాబ్దాలక్రితం నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఒక పూట తిండి మానేస్తే దేహానికీ, దేశానికీ మంచిది అని పిలుపునిచ్చారు. దేశంలో ఆహార ఉత్పత్తి చాలక, దిగుమతులు భారమైన స్థితిలో అప్పటి ఆహార భద్రతకి ఊతమిచ్చే సందేశం అది. ఇప్పుడు మళ్లీ నేటి ప్రధాని మోడీజీ పది శాతం వంటనూనె వినియోగం తగ్గిస్తే కుటుంబ ఆరోగ్యానికీ, దేశఆర్థికానికీ మేలు చేస్తుంది అని, బంగారం కొనడం ఒక ఏడాది పాటు మానెయ్యమని.ఈ రెండు సూచనలు దేశ ప్రజలు కళ్ళుమూసుకుని పాటించవచ్చు. తమ అలవాట్లను, ఆకర్షణల్ని కట్టడి చెయ్యడం ద్వారా. మిగిలిన సూచనలు కష్ట తరమైనవి. పెట్రోల్ వాడకం తగ్గించడానికి కార్ పూలింగ్ లాంటివి పాటించమని, ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం పెంచమని,ప్రయాణాలు తగ్గిస్తూ వర్క్ ఫ్రమ్ హోమ్ లాంటి అవకాశాల్ని వెతకమని. ఈ సూచనలు కూడా మంచివే కానీ అమలుచెయ్యగల స్కోప్ తక్కువ.ఇవి అమలు కావాలంటే ఆ తరహా వ్యవస్థని అంచెలవారీగా నిర్మించాలి

- డా. డి.వి.జి.శంకర రావు,విజయనగరం

### అడుగంటిపోతున్న భూగర్భ జలాలు

దేశంలో రోజురోజుకు మారిపోతున్న వాతావరణ పరిస్థితులు సమతుల్యత లేని కాలాలు దృష్ట్యా అడుగంటిపోతున్న భూగర్భ జలాలతో ప్రతి ఏటా జలాలు తగ్గుతూ అటు సాగునీటికి ఇటు త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు అంత ఇంత కావు. వేసవి కాలంలో అయితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.పరిష్కార మార్గాల చర్యలు తీసుకుంటేనే భవిష్యత్ తరాలకు నీళ్లను ఇవ్వగలం.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### పర్యవేక్షణ తప్పనిసరి

ఇప్పటి కాలంలో చిన్న పిల్లల చేతుల్లో కూడా మొబైల్ ఫోన్లుకనిపిస్తున్నాయి. చదువుకోడానికి, ఆటలకోసం అని మొదలైన ఈ అలవాటు క్రమంగా హానికరంగా మారుతోంది. ఎక్కువసేపు మొబైల్ వాడడం వల్ల కంటి చూపు తగ్గిపోవడం,నిద్రసరిగా లేకపోవడం,శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది.అలాగే సమయం వృథా అవ్వడంతో చదువుపై దృష్టితగ్గిపోతోంది. స్నేహితులతో ఆడుకోవడం,మాట్లాడడంతగ్గిపిల్లలుఒంటరిగామారుతున్నారు.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

### అసాధారణ ఉష్ణోగ్రతలు

భారతదేశ వాతావరణ పరిస్థితులను బట్టి మనది ఉష్ణమండల దేశంగా పరిగణిస్తారు. మనదేశంలో వివిధ ప్రాంతాలలో విభిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉండటంకద్దు. వేసవిలో అయితే అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉంటాయి. ఈమధ్యకాలంలో పిల్లలు,యువతీ యువకులు, స్త్రీలు, పురుషులు ఉష్ణతాపం తట్టుకోలేకనో లేక పాశ్చాత్య ధోరణిలోనో ఉండి లాగూలు,పొట్టిగౌనులు, స్కర్ట్‌ల వంటి దుస్తులు ధరించి మండు వేసవిలో యధేచ్ఛగా సంచరిస్తున్నారు. సాధారణంగా సూర్యకిరణాలవేడిమి 30నుంచి35 డిగ్రీల సెల్సియస్ అంతకు మించితే సూర్యకిరణాలలో అల్ట్రా వయొలెట్ కిరణాలు ఎక్కువగా ఉంటాయి. ఈ కిరణాలు చర్మానికి నేరుగా సోకితే చర్మ క్యాన్సర్లువచ్చే ప్రమాదం ఉంది. పాశ్చాత్యదేశాలలో సూర్యకిరణాల వేడిమి, తీక్షణత 30–32 డిగ్రీల సెల్సియస్‌కు మించదు కాబట్టి అక్కడి ప్రజలు లాగూలు, పొట్టి గౌనుల వంటివి ధరించినా వారికి పెద్ద ప్రమాదం ఉండదు. ఎటొచ్చీమన భారత్‌లో జాగ్రత్తలు ఎక్కువగా తీసుకోవాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### ముందు ప్రభుత్వం ఆచరించాలి

ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడానికి ప్రపంచీకరణలో భాగంగా ఐటిఉద్యోగాలు సృష్టించాలి.కృత్రిమ మేధస్సు పై యువత అవగాహన పెంచుకొని ఆ దిశగా అడుగులు వేయాలి. కాలం చెల్లిపోయిన యోగ, ధ్యాన,హస్త సాముద్రికము జ్యోతిష్యము, దైవభక్తి పేరుతో ఈకాలం యువతీ యువత విపరీతంగా ప్రవర్తిస్తూ ఉన్నారు. వర్క్ ఫ్రంహోం వలన పెట్రోల్ వినియోగం తగ్గుతుందని తద్వారావాళ్లకు ధనం ఆదావుతుందని, ఐటీ కంపెనీలకు లాభాలు బాగా వస్తాయని ప్రధాని సూచించడంకూడా ఆయన విజ్ఞతకే వదిలేయాలి. భారతీయ జనతా పార్టీ ఒక అద్భుతమైన శక్తిగా ఇప్పుడు మారిపోయింది. వచ్చే ఎన్నికల సమయానికి నియంతృత్వ పోకడలు అవలంబించినా ఆశ్చర్యం లేదు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### తనిఖీ అధికారులను నియమించాలి

ఇంటర్‌విద్యనుపాఠశాల విద్యలోకలపాలి అని నిర్ణయం తీసుకొన్న ప్రభుత్వం డాక్టరేట్ లెక్చరర్‌లను స్కూల్ ఎడ్యుకేషన్ తనిఖీ అధికారులుగా నియమించడం అవసరం. పరిపాలన పరంగా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్‌గా నియమించాలి. గురుకులాల్లో పని చేస్తున్న లెక్చరర్‌లకు గెజిటెడ్ హోదా కలిపించాలి.

-రాపాక రవీందర్, జనగాం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# పాఠశాల నుంచి ఇంటర్ వరకు ఒకే గొడుగు!

**ఒకే విద్యా వాతావరణంలో కొనసాగితే విద్యా ర్థుల్లో భయం తగ్గి, సృజనాత్మకత పెరుగుతుందని విద్యా మానసిక శాస్త్ర నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఈ వ్యవస్థ విజయవంతం కావాలంటే కేవలం పరిపాలనా ఉత్తర్వులు సరిపోవు.మౌలిక సదుపాయాల విస్తరణ, నాణ్యమైన అధ్యాపక నియామకాలు, పాఠ్యాంశాల సమన్వయం, డిజిటల్ వనరుల కల్పన,గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యం వంటి అంశాల్లో ప్రభుత్వం దీర్ఘకాలిక దృష్టితో ముందుకు సాగాల్సి ఉంటుంది. లేదంటే ఇది కూడా గతంలో వచ్చిన అనేక విద్యా సంస్కరణల మాదిరిగానే కాగితాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. విద్య అనేది కేవలం పరీక్షల వ్యవస్థ కాదు, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి. అలాంటి విద్యా వ్యవస్థలో మార్పులు చేపట్టేటప్పుడు రాజకీయ ప్రయోజనాలకన్నా విద్యార్థుల భవిష్యత్తు, సామాజిక సమానత్వం, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.**



రామ కిష్టయ్య సంగన భట్ల

రాష్ట్ర విద్యా వ్యవస్థలో మరో కీలక సంస్కరణకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ప్రాథమిక పాఠశాలల నుంచి ఇంటర్మీడియట్ స్థాయి వరకు విద్యా సంస్థలను ఒకే పరిపాలనా వ్యవస్థ కిందకు తీసుకురావాలనే యోచనకు రూపురేఖలు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం వేర్వేరు శాఖల ఆధీనంలో నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు,జూనియర్ కళాశాలలను సమన్వయంతో నడిపించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రానున్న విద్యా సంవత్సరం నుంచే ఈ విధానాన్ని అమలు చేయాలని ఉన్నతస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. విద్యార్థుల నిరంతర విద్యాభ్యాసం, ఉపాధ్యాయుల వినియోగం మౌలిక సదుపాయాల సమీకరణ, పరిపాలనా వ్యయాల తగ్గింపు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖ నిర్మాణం విభజిత పద్ధతిలో కొనసాగుతోంది. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు ఒక శాఖ పరిధిలో ఉండగా, ఇంటర్మీడియట్ విద్య మరో ప్రత్యేక బోర్డు ఆధ్వర్యంలో కొనసాగుతోంది. ఫలితంగా పాఠ్యాంశాలు, బోధనా విధానాలు, ఉపాధ్యాయ నియామకాలు, పరీక్షా విధానాల్లో అనేక అసమానతలు కనిపిస్తున్నాయి. పదో తరగతి వరకు ఒక విధానంలో చదివిన విద్యార్థి, ఇంటర్‌కు చేరిన వెంటనే పూర్తిగా భిన్నమైన విద్యా వాతావరణాన్ని ఎదుర్కొంటున్నాడు. ఈ మార్పుకు చాలా మంది విద్యార్థులు అలవాటు పడలేక మధ్యలోనే చదువు మానేస్తున్నారని విద్యా నిపుణులు చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దేశవ్యాప్తంగా కొత్త జాతీయ విద్యా విధానం–2020 అమలులోకి వచ్చిన తర్వాత విద్యా నిర్మాణంలో సమూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. 5+3+3+4 విధానంలో పాఠశాల విద్యను పునర్వ్యవస్థీకరించాలని కేంద్రం సూచించింది. ఈ నేపథ్యంలోనే పదో తరగతి తరువాతి రెండు సంవత్సరాలను కూడా పాఠశాల విద్యలో భాగంగానే పరిగణిస్తూ, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యతో అనుసంధానం చేయాలనే ఆలోచన బలపడింది. ఇప్పటికే పలు రాష్ట్రాలు ఈ దిశగా చర్యలు ప్రారంభించాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే మార్గంలో అడుగులు వేస్తూ, 'స్కూల్ కాంప్లెక్స్' విధానాన్ని మరింత విస్తరించి జూనియర్ కళాశాలలను అందులో భాగం చేయాలని చూస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలల పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వందలాది జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. అనేక కళాశాలల్లో పూర్తిస్థాయి అధ్యాపకులు లేక గెస్ట్ లెక్చరర్లతోనే బోధన సాగుతోంది. కొన్ని కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పదులలోకి పడిపోగా, మరికొన్ని చోట్ల తరగతులే లేకుండా మారిపోయిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో పాఠశాలలతో జూనియర్ కళాశాలలను అనుసంధానంచేస్తే విద్యార్థుల ప్రవాహం పెరిగేఅవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు అదే విద్యా సముదాయంలో ఇంటర్ విద్యను కొనసాగించగలుగుతారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా బాలికలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ప్రస్తుతం ఇంటర్ చదువుకోవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో చాలా మంది బాలికలు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారు. ఒకే క్యాంపస్‌లో ఇంటర్ సదుపా యం ఉంటే తల్లిదండ్రుల్లో భద్రతాభావం పెరిగి విద్యార్థుల ప్రవేశాలు అధికమయ్యే అవకాశముంది. విద్యాహక్కు చట్టం కొనసాగిస్తూ 'స్కూల్



టు కాలేజ్' మార్పును సులభతరం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటోందని విద్యావర్గాలు చెబుతున్నాయి.మరోవైపు ఉపాధ్యాయ వనరుల వినియోగం కూడా ఈ మార్పుతో మెరుగుపడే అవకాశం కనిపిస్తోంది. ఒకే పరిపాలనా వ్యవస్థలోకి తీసుకువస్తే సబ్జెక్టు నిపుణులను అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, ఇంగ్లీష్ వంటి విషయాల్లో నాణ్యమైన బోధన అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అయితే ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇంటర్మీడియట్ విద్యస్వతంత్ర లక్ష్యాలతో ఏర్పడిన ప్రత్యేకదశ అని, దానిని పూర్తిగా పాఠశాల విద్యలో కలిపేస్తే అకాడమిక్ నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని కొందరు విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షల దృష్ట్యా ఇంటర్ స్థాయిలో ప్రత్యేక బోధన అవసరమని వారుచెబుతున్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, సైన్స్ రంగాలకు పునాది వేసే దశ ఇంటర్మీడియట్ కావడంతో దాని ప్రత్యేకతను కాపాడాలని సూచిస్తున్నారు. అదేవిధంగా జూనియర్ లెక్చరర్ల సేవా నిబంధనలు, పదోన్నతులు, పరిపాలనా హోదాలపై కూడా స్పష్టత అవసరమని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం మాత్రం ఈ సంస్కరణను కేవలం విలీనంగా కాకుండా సమగ్ర విద్యా పునర్నిర్మాణంగా ప్రచారంచేస్తోంది. విద్యార్థి ఒకే విద్యా వాతావరణంలో నిరంతరంగా అభ్యసిం చేసే లక్ష్యంగా పనిచేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. డిజిటల్ తరగతులు, కామన్ లైబ్రరీలు, సమగ్ర ప్రయోగశాలలు, క్రీడా మైదానాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు వంటి సదుపాయాలను ఒకే విద్యా సముదాయంలో కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించి 'ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ క్యాంపస్'లుగా అభివృద్ధి చేసే అవకాశాలను కూడాపరిశీలిస్తున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం వేలసంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలు,వందలాది జూనియర్ కళాశాలలు పనిచేస్తున్నాయి. కానీ విద్యార్థుల నమోదు గణాంకాలను పరిశీలిస్తే ప్రభుత్వ విద్యాసంస్థలపై ఆధారపడే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు తెలుస్తోంది. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల వైపు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వపాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం 'మన ఊరు–మన బడి' వంటి పథకాలు అమలు చేసినప్పటికీ, ఇంటర్ స్థాయిలో అదేస్థాయి సంస్కరణలు జరగలేదనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలలతో ఇంటర్ విద్యను అనుసంధానం చేయడంద్వారా ప్రభుత్వ విద్యపై మళ్లీ ప్రజల్లోవిశ్వాసం పెంపొందించాలని ప్రభుత్వం యత్నిస్తోంది.ఇక విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించే కోణంలో కూడా ఈ నిర్ణయాన్ని పరిశీలిస్తున్నారు. పదోతరగతి వరకు ఒక వాతావరణంలో చదివిన విద్యార్థి అకస్మాత్తుగాకార్పొరేట్ ఇంటర్ కళాశాలల ఒత్తిడికి గురవుతూ మానసిక ఆందోళనకు లోనవుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఒకే విద్యా వాతావరణంలో కొనసాగితే విద్యార్థుల్లో భయం తగ్గి, సృజనాత్మకత పెరుగుతుందని విద్యా మానసిక శాస్త్ర నిపుణులు సూచిస్తున్నారు.అయితే ఈవ్యవస్థ విజయవంతం కావాలంటే కేవలం పరిపాలనా ఉత్తర్వులు సరిపోవు. మౌలిక సదుపాయాల విస్తరణ, నాణ్యమైన అధ్యాపక నియామకాలు, పాఠ్యాంశాల సమన్వయం, డిజిటల్ వనరుల కల్పన, గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యం వంటి అంశాల్లో ప్రభుత్వం దీర్ఘకాలిక దృష్టితో ముం దుకు సాగాల్సి ఉంటుంది. లేదంటే ఇదికూడా గతంలోవచ్చిన అనేక విద్యా సంస్కరణల మాదిరిగానే కాగితాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. విద్య అనేది కేవలం పరీక్షల వ్యవస్థకాదు, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి. అలాంటి విద్యా వ్యవస్థలో మార్పులు చేపట్టేటప్పుడు రాజ కీయ ప్రయోజనాలకన్నా విద్యార్థుల భవిష్యత్తు, సామాజిక సమానత్వం, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. 'ఇంటర్ దాకా ఒకే గొడుగు కిందకు" అనే ప్రభుత్వ ఆలోచన అమలులో సఫలమైతే రాష్ట్ర విద్యా రంగంలో ఇది చారిత్రక మలుపుగా నిలిచే అవకాశం ఉంది. అదే సమయంలో అమలులో నిర్లక్ష్యం జరిగితే ప్రభుత్వ విద్య మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం కూడా లేకపోలేదు. ●

# 'లే ఆఫ్'లతో సరికొత్త సామాజిక సంక్షోభం!

ఎల్లబోయిన వెంకటేశ్వర్లు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతోంది. ఈ మార్పుకు ప్రధాన కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరణ. ఒకప్పుడు మనిషి శ్రమతో జరిగే పనులు ఇప్పుడు యంత్రాలు, ఆల్గోరిథమ్స్ చేతిలోకి వెళ్లిపోయాయి. ఫలితంగా, ప్రపంచవ్యాప్తంగా కంపెనీలు ఖర్చులను తగ్గించేందుకు ఉద్యోగులను తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నాయి.'లే ఆఫ్' అనే పదం ఇప్పుడు కేవలం కార్పొరేట్ టర్మ్ కాదు – ఇది లక్షలాది కుటుంబాల ఆందోళనగా మారింది. ఇటీవలి కాలంలో ఐటీ, స్టార్టప్, ఫైనాన్స్, ఈకామర్స్ రంగాల్లో భారీ స్థాయిలో లే ఆఫ్స్ జరుగుతున్నాయి. మంచి అనుభవం, మంచి పనితీరు ఉన్న ఉద్యోగులే ఒక్కసారిగా బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఎఐ ఆధారిత టూల్స్, ఆటోమేషన్ పెరుగుదల కంపెనీలకు లాభదాయకంగా కనిపించినా, ఉద్యోగుల జీవితాలను సంక్షోభంలోకి నెడుతోంది. ఈ పరిస్థితిలో ప్రధానంగా ఎదురయ్యే ప్రశ్న – ఉద్యోగులు తప్పేంటి? టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా కంపెనీలు తమ వ్యూహాలను మార్చుకోవడం సహజమే. కానీ, ఉద్యోగులను ఒక్కసారిగా బయటకు పంపడం ఎంతవరకు సమంజసం? ఉద్యోగం కోల్పోయిన వ్యక్తి కేవలం ఆదాయం కోల్పోవడం కాదు – అతని కుటుంబ భద్రత, పిల్లల భవిష్యత్తు, మానసిక స్థితి అన్నీ ప్రభావితం అవుతాయి. ఇక్కడ ప్రభుత్వాల పాత్ర కీలకం అవుతుంది. ఇప్పటివరకు లే ఆఫ్స్‌ను కేవలం ప్రైవేట్ కంపెనీల అంతర్గత వ్యవహారంగా చూసిన ప్రభుత్వాలు, ఇకపై ఈ సమస్యను సామాజిక సమస్యగా గుర్తించాలి. ఉద్యోగ భద్రత, స్కిల్ డెవలప్మెంట్, రీఎంప్లాయ్‌మెంట్ వంటి అంశాల్లో ప్రభుత్వాలు చురుకైన పాత్ర పోషించాలి. మొదటిగా లే ఆఫ్ అయిన ఉద్యోగులకు తాత్కాలిక ఆర్థిక భద్రత కల్పించే విధంగా ప్రత్యేక పథకాలు తీసుకురావాలి. నిరుద్యోగ భృతి వంటి వ్యవస్థలను బలోపేతం చేయాలి. అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ విధానాలు అమల్లో ఉన్నప్పటికీ, మన దేశంలో ఇవి ఇంకా పరిమితంగానే ఉన్నాయి. ఒక ఉద్యోగి అకస్మాత్తుగా ఆదాయం కోల్పోతే, అతనికి కనీస జీవన భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. రెండవది, స్కిల్ డెవలప్మెంట్‌పై దృష్టి పెట్టాలి. ఎఐ వల్ల మారుతున్న ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలు నేర్పించే ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు అందుబాటులోకి తీసుకురావాలి. డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో ఉచిత లేదా సబ్సిడీ ట్రైనింగ్ ఇవ్వాలి.'రీస్కిలింగ్' 'అప్‌స్కిలింగ్' అనేవి ఇప్పుడు అవసరం మాత్రమే కాదు – అవి జీవనాధారం. మూడవది, కంపెనీలపై కొన్ని నియంత్రణలు విధించాలి. లే ఆఫ్ చేయడానికి ముందు కంపెనీలు ఉద్యోగులకు ముందస్తు నోటీసు ఇవ్వడం, సరైన పరిహారం చెల్లించడం తప్పనిసరి చేయాలి. అదేవిధంగా, ఉద్యోగులను తొలగించే ముందు వారికి ట్రైనింగ్ ఇచ్చే అవకాశాలు కల్పించాలని చట్టబద్ధంగా నిర్దేశించాలి. కేవలం లాభాల కోసం ఉద్యోగులను త్యాగం చేసే సంస్కృతిని నియంత్రించాలి. నాలుగవది, స్టార్టప్‌లు, చిన్న వ్యాపారాలను ప్రోత్సహించాలి.ఉద్యోగాలుకోల్పోయిన వారికిస్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు లోన్లు,సబ్సిడీలు ఇవ్వాలి. స్టార్టప్ ఎకోసిస్టమ్ బలపడితే,కొత్త ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయి. ఉద్యోగుల పరంగా చూస్తే, ఈ పరిస్థితి ఒకహెచ్చరిక.ఒకే స్కిల్ లేదా ఒకే ఉద్యోగంపై ఆధారపడే కాలం ముగిసింది.నిరంతరం నేర్చుకోవడం, మార్పుకు అనుగుణంగా మారడం అవసరం.ఎఐను శత్రువుగా కాకుండా,సాధనంగా ఉపయోగించుకోవడం నేర్చుకోవాలి. టెక్నాలజీని అర్థంచేసుకున్నవారికి అవకాశాలు ఎప్పుడూఉంటాయి. సమాజపరంగా చూస్తే, లేఆఫ్స్ కేవలం ఆర్థికసమస్యకాదు. ఇది ఒక సామాజిక సంక్షోభం. నిరుద్యోగం పెరిగితే, అసమానతలు పెరుగుతాయి.అది చివరికి సామాజిక అస్థిరతకు దారితీస్తుంది. అందుకే, ఈసమస్యను సమగ్రంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. మొత్తంగా, ఎఐ యుగం ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తోంది. కానీ ఆ ప్రపంచం అందరికీ సమాన అవకాశాలు కల్పించాలి. కంపెనీలు, ప్రభుత్వాలు, ఉద్యోగులు – ఈ ముగ్గురు కలిసి పనిచేస్తేనే ఈ సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకోవచ్చు. ●

# అంచనాలను మించిన అప్పుల్లో తెలుగు రాష్ట్రాలు

ఇస్కా రాజేష్ బాబు

తెలుగు రాష్ట్రాలు అప్పుల వలయంలో విలవిలలాడుతున్నాయి. ఏళ్ల క్రితం చేసిన పాత అప్పుల అసలు, వడ్డీ చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అప్పులు చేయాల్సి వస్తోంది. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం చేతికి అందుతున్నది చాలా తక్కువగా ఉంటోంది. గత మూడేళ్ల సగటును తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బహిరంగ మార్కెట్ రుణాల్లో 58శాతం సొమ్ము పాత అప్పుల కిస్తీలు, వడ్డీల చెల్లింపుకే వెళ్లిపోయింది. రాష్ట్రానికి 42 శాతమే సొమ్ము అందింది. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు, 2025-26 సంవత్సరపు బడ్జెట్‌లపై ఓ అధ్యయనం పేరిట రిజర్వు బ్యాంకు విడుదల చేసిన నివేదిక ఈ అంశాలను వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం తెలంగాణ ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెచ్చిన అప్పుల్లో 70 శాతం,2024-25లో తెచ్చిన అప్పుల్లో 56శాతం, 2025-26లో తెచ్చిన అప్పుల్లో 49శాతం సొమ్మును పాత అప్పులు, వడ్డీలు తిరిగి చెల్లించడానికే వినియోగించింది. దక్షిణాదిలో అత్యధికంగా అప్పులు చేసిన రాష్ట్రంగా తమిళనాడు రూ.95,300 కోట్లతో నిలిచింది. ఆ తర్వాత ఎక్కువగా అప్పులు చేసిన రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. కర్ణాటక రూ.12,000 కోట్లు, కేరళ రూ.36,338 కోట్లు రుణ సమీకరణ చేశాయి. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దేశించుకున్న రుణ అంచనాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రతిపాదనలు రూ.54,009 కోట్లు ఉండగా ఇప్పటి వరకు సేకరించిన రుణాలు అక్షరాలా రూ.83,300 కోట్లకు (154.23 శాతం)చేరాయి. ఆర్థిక సంవత్సరం ముగియక ముందే బడ్జెట్ అంచనాల కంటే దాదాపు రూ.29,000 కోట్లకుపైగా అదనపు అప్పులు చేయడం ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ వైఫల్యానికి అద్దం పడుతున్నది. రాష్ట్ర సొంత ఆదాయ మార్గాలు సృష్టించుకోవడంలో విఫలమైన తెలంగాణ సర్కార్ ప్రతి నెలా అప్పు చేస్తేగానీ బండి నడవని పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికే అప్పుల కుప్పగా మారిన తెలంగాణపై ఈ అదనపు భారం భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీసే ప్రమాదం ఉన్నది. సంక్షేమ పథకాలు, జీతభత్యాల కోసం కూడా అప్పుల వైపు చూడటం ఆర్థిక క్రమశిక్షణారాహిత్యమేనని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల పేరిట గ్యారంటీ అప్పులు చేసింది. 2025 మార్చి నాటికి సవరించిన అంచనాల ప్రకారం ఈ అప్పులు రూ.2,41,528 కోట్లకు చేరినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో రాష్ట్ర అప్పుల శాతం పెరిగిపోతోంది. ఎఫ్‌ఆర్‌బీఎం చట్టం ప్రకారం రాష్ట్ర జీఎస్డీపీలో అప్పులు 25శాతానికి మించకూడదు. కానీ ఆ పరిమితి దాటుతున్నాయి. 2021లో



28.8శాతం, 2022లో 28శాతానికి చేరాయి. 2025–26లో రాష్ట్ర బడ్జెట్ అంచనాల ప్రకారం జీఎస్డీపీలో అప్పులు 27.5శాతం వరకు ఉంటాయని ఆర్బీఐ పేర్కొంది.రాష్ట్ర ప్రభుత్వం గతంలో దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న నేపథ్యంలో భవిష్యత్తులో తిరిగి చెల్లించాల్సిన అప్పుల మొత్తం గణనీయంగా పెరగనుంది. 2025-64 మధ్యలో అప్పుల అసలు సొమ్మే రూ.3,63,883 కోట్లు కట్టాల్సి ఉందని, వడ్డీలు దీనికి అదనమని ఆర్బీఐ నివేదికలో వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిది నెలల్లో రూ.69,300 కోట్లు, ఏపీ సర్కార్ రూ.56,072 కోట్ల అప్పు సేకరించించినట్టు గణాంకాలు వెల్లడించారు. 2025-26లో తెలంగాణ ప్రభుత్వం మొదటి మూడు నెలల్లో రూ.17,400 కోట్లు, రెండో త్రైమాసికంలో రూ.32,500కోట్లు, మూడో త్రైమాసికంలో రూ.19,400కోట్లు ఇలా తొమ్మిది నెలల్లో రూ.69,300 కోట్ల అప్పులు చేసినట్టు వెల్లడించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటి మూడు నెలల్లో రూ.26,572 కోట్లు, రెండో క్వార్టర్‌లో రూ.17,600 కోట్లు, మూడో త్రైమాసికంలో రూ.11,900 కోట్లు. ఇలా తొమ్మిది నెలల్లో రూ.56,072 కోట్ల రుణ సమీకణ చేసినట్టు వివరించారు. కేంద్రం విడుదల చేసిన డాటా ప్రకారం బిజెపిపాలిత మహారాష్ట్ర రూ.99,000 కోట్ల రుణ సమీకరణతో దేశంలోనే మొదటిస్థానంలో నిలిచింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పట్టాలు తప్పిందా? అప్పుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితులను గాలికొదిలేసిందా?అంటే తాజా గణాంకాలు అవుననే సమాధానం చెప్తున్నాయి. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే తెలంగాణ సర్కార్‌చేసిన అప్పులు బడ్జెట్ అంచనాలను మించిపోయి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఇది చాలదన్నట్టు ప్రభుత్వం ఆర్బీఐ నిర్వహించినసెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా మరో రూ.2,540కోట్ల రుణాన్ని సమీకరించింది.ఇందులో 19ఏండ్ల కాలపరిమితితో 7.75 వార్షిక వడ్డీకి రూ.540 కోట్లు, 28 ఏండ్ల కాలపరిమితితో 7.70 వడ్డీకి రూ.1,000 కోట్లు, 30ఏండ్ల కాలపరిమితితో 7.69 వడ్డీకి మరో రూ.1,000 కోట్లు తీసుకున్నది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఆర్బీఐ నుంచి తెచ్చిన మొత్తం అప్పు రూ.85,840 కోట్లకు చేరింది. ఇది రాష్ట్ర బడ్జెట్‌లో పేర్కొన్న రూ.54,009 కోట్ల వార్షిక రుణ సమీకరణ లక్ష్యంకంటే 58.93అధికం.గత ఐదేండ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వ అప్పులు భారీగా పెరిగాయి. 2022-23లో వార్షిక బడ్జెట్ అంచనాలో కేవలం 61 శాతానికే పరిమితమైన రుణాలు ఇప్పుడు ఏకంగా మూడు రెట్లు పెరగడం గమనార్హం. రాష్ట్ర సొంత ఆదాయ వనరులు ఆశించిన స్థాయిలో పెరుగకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ఇతర ఖర్చుల కోసం పూర్తిగా మార్కెట్ రుణాలపైనే ఆధారపడుతున్నది. అంచనాలకు మించి అడ్డగోలుగా తెస్తున్న అప్పులు, వాటిపై చెల్లించాల్సిన వడ్డీలు భవిష్యత్తులో రాష్ట్ర ఖజానాకు పెనుభారంగా మారడం, తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోవడం ఖాయమని ఆర్థిక విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ●

MN 5 PAGE-GNT :MN 5 PAGE-GNT 01/01/2001 11:20 Page 1



# గుంటూరు వార్త

## గుంటూరు నగరంలో పోలీసుల ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు

**గుంటూరు క్రైమ్,మే12,ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం గుంటూరు జిల్లాలోని అన్ని హనుమాన్ ఆలయాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.హనుమాన్ జయంతి సందర్భంగా గుంటూరు నగరంలో నిర్వహించిన శోభాయాత్రకు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్,స్పెషల్ బ్రాంచ్ విభాగాల సమన్వయంతో ప్రత్యేక నిఘా,భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.గుంటూరు, తెనాలి పట్టణాల్లో నిర్వహించిన శోభాయాత్రలు పోలీసు బందోబస్తు సమక్షంలో ప్రశాంతంగా ముగిశాయి.హనుమాన్ జయంతి శోభాయాత్రలను విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.



## అంగరంగ వైభవంగా హనుమత్ జయంతి వేడుకలు

**గుంటూరు కల్చరల్,మే 12,ప్రభాతవార్త :** స్థానిక ఆర్ అగ్రహారంలోని శ్రీ రామనామక్షేత్రంలో రాగం వెంకట లీలాసుందరి,మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పూజారులు హనుమత్ జయంతి ఉత్సవాలు మంగళవారం ఉదయం అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఆంజనేయస్వామికి ప్రత్యేకంగా నాగవల్లీ దళార్చన, హనుమాన్‌చాలీసా,భక్తులు ఉత్సాహంగా నృత్యం చేస్తూ స్వామివారి ఉత్సవాలు వేడుకగా నిర్వహించారు.కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు,భజనమండలి వారికి ఆంజనేయ ప్రసాదం,పానకం అందించారు.అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది.



## కమనీయం...హానుమజ్జయంతి ఉత్సవం

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** టెంపుల్ సిటీగా, దక్షిణ కాశీగా పేరుగాంచిన స్వర్ణపురి(పొన్నూరు) పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామివారి దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి(అతిపెద్ద ఏకశిలా విగ్రహం) హనుమజ్జయంతి సందర్భంగా వేలాదిగా భక్తులు దేవాలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. హనుమజ్జయంతి ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా నుంచి కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారి ఉత్సవాల్లో పాల్గొంటారు. హనుమజ్జయంతి సందర్భంగా స్వామివారికి వేకువజామున జరిగే అభిషేకానికి విశేషమైన ప్రాధాన్య ఉండడంతో రాత్రి నుంచి దేవాలయంలో పడిగాపులు కాచి అభిషేకాల్లో పాల్గొంటారు. వేకువ జామున జరిగే అభిషేకానికి భక్తులు పద్దె ఎత్తున రావడంతో దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఒకానొక సందర్భంలో భక్తులు ఒత్తిడికి గురైయినట్లు తెలుస్తోంది. అంటే స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు ఎంత ఉత్సాహాన్ని చూపిస్తున్నారో ఇట్టే అర్ధమవుతుంది. ఆలయ అధికారులు ఎన్ని ముందస్తు చర్యలు చేపట్టినప్పటికీ భక్తులు ఒక్కసారిగా వస్తుండడంతో కొంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడు తున్నాయి. ఏది ఏమైనా మొత్తం మీద హనుమజ్జయంతి ఉత్సవాలు శాస్త్రోక్తంగా, కన్నుల పండువగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. అభిషేకాల అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున క్యూలైన్లో నిలబడి స్వామివారిని దర్శించుకొని తరించారు. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థ ప్రసాదాల వినయోగం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఇరుముడులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరాఘాటంగా సాగాయి. కూచిపూడి, భరత నాట్యం, కోలాటాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, ఆహుతులను ఎంతో ఉత్సాహ పరిచాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కార్యనిర్వహణాధికారి ఆరికాటి శ్రీనివాసరావు ఎక్కడి క్కడ ఏర్పాట్లను పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ జిఎంఎస్ గుప్తా నేతృత్వంలో సభ్యులు కత్తుల రవికిరణ్, రాంబాబు, కలపాల విజయలక్ష్మి తదితరులు భక్తులకు దేవాలయం తరపు నుంచి ప్రసాదాలను పంపిణీ చేశారు.



## నీట్ 2026 పరీక్ష రద్దు

**ప్రశ్నపత్రం లీకేజీ వాస్తవమని తేలడంతో ఎన్ టి ఏ నిర్ణయం**

**తిరిగి నీట్ పరీక్ష తేదీలు ప్రకటిస్తామని వెల్లడి**

**ఇలా లీకేజీలకు బాధ్యులు ఎవరిని ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు**

**గుంటూరు మే 11, ప్రభాతవార్త ప్రతినిధి :** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ 2026 పరీక్ష రద్దయింది. దేశవ్యాప్తంగా మే 3వ తేదీన జరిగిన ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) మంగళవారం అధికారికంగా ప్రకటించింది. రాజస్థాన్‌లోని సికార్ వేదికగా గెస్ పేపర్ రూపంలో జరిగిన ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం నిజమని తేలడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఎన్ టి ఏ స్పష్టం చేసింది. అయితే త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రకటిస్తామని ఎన్ టి ఏ తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీ కేసును దర్యాప్తు చేయడానికి కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగించింది. నీట్ 2026 కోసం విద్యార్థులు ఇప్పటికే నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ అలాగే కొనసాగుతుందని ఎన్ టి ఏ స్పష్టం చేసింది. గతంలో ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాల్లోనే మళ్లీ పరీక్ష నిర్వహించే అవకాశం ఉందని వెల్లడించింది. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, అదనంగా ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం కూడా లేదని పేర్కొంది.కొత్త పరీక్ష తేదీలు, అడ్మిట్ కార్డ్ వివరాలు అన్నీ కేవలం ఎన్ టి ఏ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే ప్రకటిస్తామని పేర్కొంది. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, ఫేక్ మెసేజ్‌లను నమ్మవద్దని హెచ్చరించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు కేవలం అధికారిక సమాచారాన్నే అనుసరించాలని ఎన్ టి ఏ సూచించింది.




**ప్రశ్నపత్రం లీకేజీ బాధ్యత ఎవరిది ?**

వైద్య వృత్తిలోకి ప్రవేశించేందుకు దేశవ్యాప్తంగ లక్షలాది మంది విద్యార్థులు నీట్ 2026 పరీక్షకు హాజరయ్యారు. ఎంతో తపనతో ఏళ్ల తరబడి రాత్రి పగలు కష్టపడి చదివారు. తల్లిదండ్రులు తమ ఆస్తులు, ఆరోగ్యం, భవిష్యత్తు పణంగా పెట్టి పిల్లలను చదివించారు.ఇప్పుడు ప్రశ్నపత్రం లీకేజీతో పరీక్ష అర్ధాంతరంగా రద్దయింది. ప్రపంచంలోనే అతిపెద్ద పరీక్షగా చెప్పబడుతున్న నీట్ నిర్వహణలో ఎన్ టి ఏ సామర్థ్యం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జరిగిన 2024 నీట్ పరీక్ష పేపర్ కూడా లీకయ్యింది. అయినా ప్రశ్నపత్రం తయారీలో ఎన్ టి ఏ ఎటువంటి భద్రతా ప్రమాణాలు పాటించలేదని , గత లీకేజీ వ్యవహారం నుండి ఎటువంటి గుణపాఠం నిర్వలేదని ప్రస్తుత లీకేజీతో తేటతెల్లం అవుతుంది. ఇలా ప్రతి సంవత్సరం నీట్ ప్రశ్నపత్రం లీకవ్వతుండటంతో ఎన్ టి ఏ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తున్నాయి. ప్రతి ఏడు పరీక్షల రద్దుతో పిల్లల మానసిక స్థితి దెబ్బతీసే చర్యలకు ఎవరుబాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**కార్పొరేట్, కోచింగ్ సెంటర్లకు పండుగ**

రేయింబవళ్లు కష్టించి నీట్ పరీక్ష రాసి విశ్రాంతి తీసుకుంటున్న విద్యార్థులకు గట్టి షాక్ తగిలింది. నీట్ ఫలితాలు వచ్చేంత వరకు వినోద, విహార యాత్రలతో ఎంజాయ్ చేయాలనుకున్న విద్యార్థులకు నిరాశే మిగిలింది. నీట్ పరీక్ష రద్దుతో తిరిగి పుస్తకాలు పట్టుకునే పరిస్థితి వచ్చింది. మరల పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిన సమయం ఆసన్నమైంది. తిరిగి నీట్ పరీక్ష జరిగేంత వరకు కార్పొరేట్, కోచింగ్ సెంటర్లు , కళాశాలకు వెళ్లాల్సిన దుస్థితి విద్యార్థులకు నెలకొంది.ఈసారి మరింత టఫ్ గా పేపర్ వచ్చే అవకాశం ఉందని ఇప్పటికే ఆయా కోచింగ్ సంస్థలు విద్యార్థులను భయపెడుతున్నాయి. దీన్నే ఆసరాగా చేసుకొని కార్పొరేట్ కళాశాలలు, కోచింగ్ సెంటర్లు అదనంగా ఫీజులు వసూలు చేసేందుకు సిద్ధం అయ్యాయి. టెస్ట్ పేపర్లు , కొత్త మెటీరియల్ , హాస్టల్ ,రవాణా ఇలా పేరేదైన విద్యార్థుల నుండి అదనంగా డబ్బులు దండుకొని పండుగ చేసుకునేందుకు రెడీ అయ్యాయి.

## గుంటూరు జి.జి.హెచ్‌లో అగ్ని ప్రమాదం

### అప్రమత్తమైన అధికార యంత్రాంగం

**గుంటూరు, మే 12,ప్రభాతవార్త ప్రతినిధి :** గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తం అయింది. జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ సంబంధిత అధికారులను, అగ్నిమాపక శాఖను అప్రమత్తం చేశారు. మంగళవారం ఉదయం గుంటూరు యల్లాప్రగడ బ్లాక్‌లోని 24వ ల్యాబొరేటరీ గదిలో షార్ట్



సర్క్యూట్ కారణంగా స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. సమీప బ్లాక్‌లో ఉన్న సిబ్బంది పొగను గమనించి వెంటనే ఆసుపత్రి భద్రతా సిబ్బందికి సమాచారం అందించారు. తక్షణమే అగ్నిమాపక పరికరాలతో స్పందించగా, ఆటోమేటిక్ ఫైర్ స్ప్రింక్లర్ వ్యవస్థ కూడా పనిచేసి మంటలను కొద్ది సమయంలోనే అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ ఘటన రోగులు లేని బయోకెమిస్ట్రీ విభాగంలోని చివరి గదిలో జరిగింది. అక్కడ రెండు ఎసిలు, ఫ్రిజ్ లు మినహా ఇతర ముఖ్యమైన పరికరాలు లేవు. ఎటువంటి ప్రధాన పరికరాల నష్టం జరగలేదు. అక్కడ ఏర్పడిన పొగ ఇతర గదులు లేదా బ్లాక్‌లకు వ్యాపించలేదు. అగ్నిమాపక శాఖ కొన్ని నిమిషాల్లోనే పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం లేదా ఎక్కువ మొత్తంలో ఆస్తి నష్టం సంభవించలేదు.

ఫైర్ మాక్ డ్రిల్ మరియు అవగాహన కార్యక్రమాలు దోహదం

**జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మరుక్షణమే కలెక్టర్ సాయి కాంత్ వర్మ**

అగ్నిమాపక శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ జి.జి.హెచ్, ఇతర సంస్థలలో ఫైర్ మాక్ డ్రిల్ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వేసవిలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు రీత్యా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించడం, ఆ మేరకు అగ్నిమాపక శాఖ ఈ నెల 8వ తేదీన జి.జి.హెచ్ లో " ఫైర్ మాక్ డ్రిల్ మరియు అవగాహన కార్యక్రమాలు" నిర్వహించారు. అగ్నిమాపక అధికారులు ఆసుపత్రి భవనాలను సమగ్రంగా తనిఖీ చేసి ఫైర్ ఆడిట్ నిర్వహించారు. అంతేకాకుండా గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని ఆసుపత్రి సిబ్బంది, భద్రతా సిబ్బందికి ఫైర్ మాక్ డ్రిల్ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు మరియు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. ఈ ఫైర్ మాక్ డ్రిల్ ప్రాణ లేదా ఆస్తి నష్టం జరగక పోవడానికి ప్రధాన కారణం కాగా, తక్షణం స్పందించి అగ్ని ప్రమాదం నివారణకు బాగా ఉపయోగించింది. జిల్లా యంత్రాంగం ఈ నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు అగ్నిమాపక సేవా వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఆటోమేటిక్ స్ప్రింక్లర్ వ్యవస్థలు, అలారం వ్యవస్థలు ఏ విధంగా పని చేస్తాయో వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఫైర్ ఆడిట్, అవగాహన కార్యక్రమాలు మరియు మాక్ డ్రిల్స్ కారణంగా ఆసుపత్రి సిబ్బంది సమర్థవంతంగా స్పందించగలిగారు. దాంతో ఈ ఘటనలో నష్టం గణనీయంగా తగ్గించగలిగారు.

ఆసుపత్రి నిర్వాహకులు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి తెలిపిన వివరాల ప్రకారం సుమారు 5 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. ఎ.సిలు, ఫ్రిజ్ లు, గది పై కప్పు, ఎలక్ట్రికల్ వైర్లు కొంత మేరకు దెబ్బతిన్నాయి.

**15 రోజుల్లో యథాస్థితికి తేవాలి..**

ప్రమాదంలో దెబ్బతిన్న భవనాన్ని 15 రోజులలో యథాస్థితికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అగ్ని ప్రమాదం పై ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అగ్ని మాపక శాఖ అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు రద్దీగా ఉన్న ప్రదేశాలలో అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని సందర్శించారు. ప్రమాద పరిస్థితులను ఆరా తీసారు.

## ఒక్కసారిగా ఉలిక్కి పడ్డ పొన్నూరు

**-దుండగులపై పదిరౌండ్లు కాల్పులు జరిపిన రైల్వే పోలీసులు**

**-ఆలూరు గేటు సమీపంలో సిగ్నల్స్‌ను కట్ చేసేందుకు యత్నం**

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** పొన్నూరు మండల పరిధిలోని ఆలూరు రైల్వే గేటు సమీపంలోని రైల్వే ట్రాక్‌ను హైజాక్ చేసేందుకు గుర్తు తెలియని దుండగులు కత్తులు, కఠారులు, ఇతర సామాగ్రితో సంచరిస్తున్న విషయాన్ని జీఆర్పీఎఫ్ పోలీసులు గుర్తించారు. మంగళవారం తెల్లవారు జామున సుమారు 3గంటల ప్రాంతంలో రైల్వే ట్రాక్‌పై అపరచిత వ్యక్తులు పోలీసుల కంటపడ్డారు. అదే సమయంలో రైల్వే పోలీసులు ట్రాక్‌పై గస్తీ తిరుగుతూ ఉండడంతో పోలీసులకు దుండగులు తారసపడ్డారు. ఈ నేపథ్యంలో దుండగులు పోలీసులపై రాళ్ళు రువ్వారు. దీంతో రైల్వే పోలీసులు పది రౌండ్‌లు కాల్పులు జరిపారు. దీంతో దుండగులు పారిపోయారు. ఇటీవల కాలంలో రైళ్ళలో దొంగతనాలు జరుగుతుండడంతో రైల్వే పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. దుండగులు సిగ్నల్స్‌ను కట్ చేసి రైళ్ళలో దోపిడీకి పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. ఇక్కడి ప్రాంతం నిర్మానుష్యంగా ఉండడంతో ఆలూరు ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తుంది. అదే రైల్వే పోలీసులు ఆ సమయంలో గస్తీ ఏర్పాటు చేయకపోయినట్లయితే పెను ప్రమాదం జరిగి ఉండేదని పలువురు ప్రయాణీకులు చెప్పున్నారు. ఇటీవల కాలంలో రైళ్ళలో దొంగతనాలు ఎక్కువ కావడంతో పోలీసులు కూడా కంటి మీద కునుకు లేకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళల్లో రైల్వే పోలీసులు ట్రాక్‌లను చెకింగ్ చేసుకొంటూ రైళ్ళ రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సంఘటన జరగడంతో పోలీసులు కూడా దీన్ని సవాల్‌గా తీసుకున్నారు. దుండగులను త్వరలోనే పట్టుకొంటామన్నారు. కాల్పులు జరిపిన పోలీసులు తక్షణమే రంగం లోకి దిగి, క్లూస్ టీము ఇతర మార్గాల ద్వారా దుండగల ఆచూకి తెలుసుకొనే పనిలో పడ్డారు. తెనాలి డిఎస్పీ జనార్ధనరావు, పొన్నూరు అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు.





## నర్సులందించే సేవలతోనే రోగులకు సాంత్వన

**కేరళ నర్సుల ప్రత్యేక గుర్తింపు మీరు సాధించలేరా**

**వృత్తి పట్ల నిబద్ధతపై ఆత్మ పరిశీలన చేసుకోవాలి**

**వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యలు**

**గుంటూరులో ఘనంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డుల ప్రదానం**

**గుంటూరు మే 12, ప్రభాతవార్త ప్రతినిధి :** సిస్టర్ అనే పదంలో అప్యాయత, ప్రేమ, కరుణ, దయ వంటి లక్షణాలు దాగి ఉన్నాయని మంత్రి సత్యకుమార్ అన్నారు. గుంటూరులోని ప్రభుత్వ వైద్య కళాశాల జింఘానా ఆడిటోరియంలో మంగళవారం




సాయంత్రం జరిగిన ఖిఅంతర్జాతీయ నర్సుల దినోత్సవఖి వేడుకల్లో ఐదుగురికి మంత్రి సత్యకుమార్ ఖిఫ్లోరెన్స్ నైటింగేల్ఖి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులకు రోగులు వచ్చినప్పటి నుంచి ఆరోగ్యం కుదటపడి ఇళ్లకు వెళ్లేంత వరకూ అడుగడుగునా నర్సులు సేవలు అందిస్తుంటారని అన్నారు. అమెరికాలో జరిగిన ఓ అధ్యయనం ప్రకారం నర్సింగ్ అత్యంత పవిత్రమైన వృత్తిగా తేలిందని అన్నారు. నర్సులు తమ విధుల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు బేరీజువేసుకుంటూ నైపుణ్యాలు పెంచుకుంటూ ఉండాలి. ఇంటికి వెళ్లినప్పుడు సోదరి ఏ విధంగా తమ అప్పులపట్ల చిరునవ్వుతో కనబరిచే ప్రేమనే రోగులపట్ల కనబరచాలని అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి ఇప్పటికీ జరుపుకుంటున్నామంటే గాయపడిన సైనికులకు ఆమె అందించిన సేవలు ఎవరూ ఎప్పటికీ మరచిపోలేనివి కావడమే అని అన్నారు.

## సూర్యలంకకు మహర్దశ

### అంతర్జాతీయ స్థాయికి బాపట్ల తీరం!



**రూ. 97.52 కోట్లతో స్వదేశీ దర్శన్ 2.0 పనులు ప్రారంభం**

**వాటర్ స్పోర్ట్స్ హంగామా..**

**జెట్ స్కీపై మంత్రుల సందడి**

**బే ఆఫ్ బాపట్ల పేరుతో బ్రాండింగ్..**

**బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పై కసరత్తు**

10

## క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి కొండపల్లి

**మంగళగిరి, మే 12, ప్రభాతవార్త :** రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం సాయంత్రం ఏపీ ఎస్ఆర్ ఎం యూనివర్సిటీలో పర్యటించారు. యూనివర్సిటీలో ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన క్వాంటం కంప్యూటర్ సెంటర్ ను మంత్రి సందర్శించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్ కల్లూరిలు మంత్రి శ్రీనివాస్ కు సాదర స్వాగతం పలికి క్వాంటం కంప్యూటర్ వివరాలను వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ ప్రాధాన్యత, ప్రపంచ దేశాల్లో క్వాంటం కంప్యూటర్లకు పెరుగుతున్న ఆదరణ గురించి సతీష్ కుమార్ మంత్రికి వివరించారు. క్వాంటం కంప్యూటర్ల పనితీరు, ఏ ఏ రంగాల్లో కంపోనెంట్లు తయారీ, వాటి ప్రాముఖ్యతల గురించి ఏపీ క్వాంటం మిషన్ డైరెక్టర్ సివి శ్రీధర్ మంత్రి శ్రీనివాస్ కు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ క్వాంటం కంప్యూటర్లను ఆసక్తిగా తిలకించి పారిశ్రామిక రంగంలో కంప్యూటర్ల ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీలోని క్వాంటం డీన్ డాక్టర్ సోమనాథ్, ప్రొఫెసర్ వర్మ, రిజిస్టర్ డాక్టర్ వినాయక్ లు మంత్రి శ్రీనివాస్ కు యూనివర్సిటీ వివరాలు వెల్లడించారు. అనంతరం మంత్రి శ్రీనివాస్ యూనివర్సిటీ భవనాలను, అడితోరియం,, లేబోరేటరీ లను సందర్శించారు.



# మహిళా గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరణ

## మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మే 12,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళా గ్రీవెన్స్ నిర్వహించి మహిళలు, దివ్యాంగులు, పేద కుటుంబాల నుంచి వినతిపత్రాలు



స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.గ్రీవెన్స్‌లో బ్రాడీపేటకు చెందిన బి.సుభాషిణి ఆర్థిక వివాదంపై న్యాయం చేయాలని కోరగా, బట్టు ఉమా మహేశ్వరావు తన కుమారునికి దివ్యాంగుల కోటాలో ఉద్యోగావకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్.అగ్రహారానికి చెందిన ఆషా సంఘ సభ్యులు రూ.2 లక్షల రుణ సమస్యపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.షేక్ హుస్సేన్ ఖాన్ వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరగా, టీ.తిరుపతమ్మ ఉపాధి అవకాశం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఆకులవారి తోట ప్రాంతానికి చెందిన షేక్ ఖాదర్ బి తమ స్థలంలో ఉన్న ఎలక్ట్రిక్ పోల్ తొలగించాలని కోరగా, తుఫాన్ నగర్ మదర్సా ప్రతినిధులు ట్యాప్ కనెక్షన్, స్లాబ్ నిర్మాణానికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారం చూపడమే గ్రీవెన్స్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి అర్జీపై స్పందించి సంబంధిత శాఖలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలిసిన కాశీనాథ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు విజయనగరంలో జరిగిన పోటీల్లో సాధించిన విజయాలను పంచుకున్నారు. రాష్ట్రంలోని 22 జిల్లాల నుంచి జరిగిన పోటీల్లో గుంటూరు పశ్చిమానికి చెందిన విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలు సాధించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో శారీరక, మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్న ఎమ్మెల్యే, విద్యార్థులకు శిక్షణ అందిస్తున్న అకాడమీ నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత రాణించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# జొన్న,మొక్కజొన్నలకు కనీస మద్దతుధర చెల్లించాలి

## వైకాపా సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి డిమాండ్

**దుగ్గిరాల, మే12,(ప్రభాతవార్త):** జొన్న,మొక్కజొన్న రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి జొన్న మొక్కజొన్న పంటలకు కనీస మద్దతు ధరను పెంచాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం, దుగ్గిరాల మండలం ఈమని లోని నల్ల మేకల వారి పొలం లో రైతులు పండించిన మొక్కజొన్నను పరిశీలించిన మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త,దొంతి రెడ్డి వేమారెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు కొమ్మినేని దుర్గాప్రసాద్.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, మొక్కజొన్న రైతును ఆదుకోండి, రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలి రైతు కష్టాలను అర్థం చేసుకుని ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలని కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటా రూ.2,400 కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ, మార్కెట్లో వ్యాపారులు కేవలం రూ.1,600 నుంచి రూ.1,700కే కొనుగోలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు క్వింటాకు సుమారు రూ.700 తక్కువ ధర రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఒక ఎకరానికి సుమారు 40 బస్తాలు మొక్కజొన్న పండితే రైతుకు రూ.28 వేల వరకు నష్టం వస్తోందని ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఇప్పటికీ ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు క్వింటా 2400 రూపాయల మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్. మొక్కజొన్న పంట వేసే సమయంలోనే రైతులకు అవసరమైన యూరియా ఎరువును సరఫరా చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమైంది రైతులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు యూరియా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులను



రైతు పంటను ఆదుకోకపోతే ఏ ప్రభుత్వం ఎక్కువకాలం నిలబడినట్టు చరిత్రలో లేదని రైతు పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేదంటే రైతుల తరఫున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివ గోపయ్య, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్క వేణుగోపాలరెడ్డి, తాడేపల్లి మండల అధ్యక్షులు అమర నాగయ్యలతో పాటు ధనుంజయ్, కొప్పుల శ్రీను, ప్రసాద్, పిల్లి ధర్మ రత్నం (ఈమని గ్రామ అధ్యక్షులు), శ్రీనివాస్ రెడ్డి (వీర్లపాలెం గ్రామ అధ్యక్షులు), దుళ్ళ బుజ్జి (కేఆర్.కొండూరు గ్రామ అధ్యక్షులు), నాగేశ్వరావు (పేరకలపూడి గ్రామ అధ్యక్షులు), జార్జి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండో అడిషనల్ సీనియర్ న్యాయమూర్తి రాజశేఖర్‌కు బార్ అసోసియేషన్ సత్కారం

**తెనాలి మున్సిపాలిటీ, మే12,(ప్రభాతవార్త):** తెనాలి రెండో అదనపు సీనియర్ న్యాయమూర్తి పి. రాజశేఖర్,గుంటూరులోని జిల్లా న్యాయస్థానానికి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పై బదిలీ అయిన సందర్భాన్ని పురస్కరించుకొని, మంగళవారం తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనసత్కారం నిర్వహించారు. ముందుగా సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, న్యాయమూర్తి రాజశేఖర్ కి పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం తెనాలి



బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుపల్లి రాజారాం మాట్లాడుతూ, న్యాయమూర్తి రాజశేఖర్ గతంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గా పనిచేసే సందర్భంలో సమయపాలనను మించి తన బాధ్యతలు నిర్వర్తించే వారిని న్యాయవాదుల వాదనలు కక్షిదారుల వాదనలను పరిగణనలోకి తీసుకొని సమర్థవంతమైన తీర్పులిచ్చారని, అదేవిధంగా రెండో అదనపు సీనియర్ న్యాయమూర్తిగా క్రిమినల్ కేసుల్లో త్వరగా నిర్ణయం తీసుకుని,కక్షిదారులను న్యాయవాదు లను, ఎవ్వరిని నొప్పించని విధంగా తీర్పులిచ్చే వారిని, న్యాయమూర్తిగా చాలా సున్నిత మనస్తత్వంతో కలిగి, యువన్ న్యాయవాదులకు మార్గదర్శకంగా నిలిచిన వ్యక్తి అని,ఎవ్వరిని నొప్పించని మనస్తత్వం ఆయన సొంతమన్నారు.సీనియర్ మహిళా న్యాయవాది ఎం.ఎల్.జగదీశ్వరాంబ మాట్లాడుతూ,న్యాయమూర్తి రాజశేఖర్, జూనియర్ న్యాయవాదులకు విలువైన సలహాలు అందించేవారని,భవిష్యత్లో మళ్ళీ తెనాలి కోర్ట్ కి న్యాయమూర్తిగా రావాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం న్యాయమూర్తి రాజశేఖర్ మాట్లాడుతూ,న్యాయమూర్తిగా పదోన్నతి పొందానంటే,ఇక్కడ ఇచ్చిన తీర్పుల ఆధారంగానే అని, కేసులు సత్వరపరిష్కారం చేయటంలో గానీ,లోక్ అదాలత్ ల ద్వారా కేసులు పరిష్కారం చూపించటంలో జిల్లాలో రెండోస్థానం రావటానికి చేసిన కృషికి గుర్తింపుగా,ఈరోజు పదోన్నతి పొంది గుంటూరు కు బదిలీ అయిందని,ఉద్యోగి జీవితంలో బదిలీలు సాధారణమని,ఇక్కడ న్యాయవాదులందరూ వృత్తిపరంగా సహకరించారని, అందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుపల్లి రాజారాం, ఉపాధ్యక్షురాలు తాడిబోయిన శ్యామలాదేవి, జనరల్ సెక్రటరీ అప్పల కిషోర్, జాయింట్ సెక్రటరీ అడకా వెంకటేశ్వరరావు, కోశాధికారి పి.బేబీ సుశీల, ఇతర సభ్యులు చిట్టా శారద, అంజనీకుమారి, షేక్ రిహానా, పలువురు సీనియర్ న్యాయవాదులు జన్ను శశి కుమార్,వి.సాగర్, దుర్గాప్రసాద్,వై.రమేష్ ఇతర జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద గుమ్మస్తాలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పండ్ల దుకాణాల్లో రసాయనాలు వాడితే కఠినచర్యలు

తెనాలి మున్సిపాలిటీ మే12(ప్రభాతవార్త): పండ్ల దుకాణదారులు ,రసాయనాలతో కాయలు పండిస్తే కఠినచర్యలు తీసుకుంటామని,మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసుబాబు, దుకాణదారులను



హెచ్చరించారు.మంగళవారం పట్టణంలోని మామిడి కాయల కావు దుకాణాలను పరిశీలించారు. మామిడికాయలను పండించేందుకు కార్బైడ్ ఇతర రసాయనాలను వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.దుకాణాల వద్ద వచ్చే చెత్తను రోడ్లపై ,ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని అన్నారు. చెత్తను, ఇతర వ్యర్థాలను రోడ్లపై వేస్తే అపరాధ రుసుము విధించడం జరుగుతుందని హెచ్చరించారు. దుకాణదారులు పురపాలక సంఘం నుండి తప్పక లైసెన్స్ పొంది ఉండాలని, లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఎంహెచ్ఓ వెంట శానిటరీ సెక్రటరీ ఎ.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన తెదేపా నేతలు

**తెనాలి,మే12(,ప్రభాతవార్త):** మానవత్వమే ధ్యేయంగా, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు.తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలం,పిడపర్రు గ్రామానికి చెందిన యేమినేని నాగలక్ష్మి వైద్య చికిత్స కోసం,తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్,మాజీ మంత్రి, శాసనమండలి



సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి లెటర్ అఫ్ క్రెడిట్ నుంచి రూ.1,49,443/ మంజూరైంది.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించి, మంగళవారం బాధిత కుటుంబానికి 1,49,443/ ల చెక్కును, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దుస్,తెనాలి నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు విజయ్ కుమార్ లు అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి బాధితకుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీభక్త ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం

**తెనాలి మే12(ప్రభాతవార్త):** హనుమజ్జయంతి పర్వదిన సందర్భంగా మంగళవారం సుల్తానాబాద్ లోని శ్రీ కోదండరామస్వామివారి దేవస్థానం నందు శ్రీ భక్త ఆంజనేయ స్వామివారికి పంచామృతాభిషేకమువిశేష పూజ కార్యక్రమం అనంతరం హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.పట్టణంలోని అన్ని



దేవాలయాల్లో ఉదయం 6 గంటల నుండే ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. భక్తుల సమక్షంలో స్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకములు మరియు (ఆకుపూజ) నిర్వహించబడ్డాయి. రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించిన ఆలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.నిర్వాహకుల సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా హనుమజ్జయంతి వేడుకల ముగింపు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.రంగురంగుల పుష్ప అలంకరణల మధ్య భక్తులు స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయ పరిసరాలు హనుమ నామస్మరణతో మారుమోగింది.



# విజ్ఞాన్స్‌లో ప్రొఫెసర్ ఆర్‌వీఆర్ నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం

### -సమాజ నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత విద్యావేత్తకు విజ్ఞాన్ వర్సిటీ ఘన నివాళి

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఎన్టీఆర్ లైబ్రరీలో ప్రొఫెసర్ ఆర్‌వీఆర్ చంద్రశేఖరరావు నాలెడ్జ రిసోర్స్ సెంటర్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యా రంగానికి, సమాజానికి ప్రొఫెసర్ చంద్రశేఖరరావు అందించిన విశిష్ట సేవలను స్మరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ ఆర్‌వీఆర్ చ ంద్రశేఖరరావు కుటుంబ సభ్యులు 27విభాగాలకు చెందిన మొత్తం 3,530 విలువైన పుస్తకాలను విజ్ఞాన్ యూనివర్సిటీలోని ఎన్టీఆర్ లైబ్రరీకి అందజేయడం అభినందనీయమన్నారు. ఈ పుస్తక సంపద విద్యార్థులు, పరిశోధకులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. ప్రొఫెసర్ చంద్రశేఖరరావు జా ్ఞన వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల్లో పఠనాసక్తి, పరిశోధనా దృక్పథం, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించడంలో ఈ కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతిక వనరులతో ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేసి విద్యార్థులకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రొఫెసర్ ఆర్‌వీఆర్ చంద్రశేఖరరావు రాజకీయ శాస్త్రంలో విశిష్ట పండితుడిగా దేశ విదేశాల్లో అపార గౌరవం పొందారని పేర్కొన్నారు. బోధన, పరిశోధన, విద్యాసంస్థల నిర్మాణం వంటి రంగాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యను సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనంగా భావించి వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకులయ్యారని కొనియాడారు. ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ స్థాపకాధ్యక్షుడిగా సేవలందించారని, హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్ర విభాగాధిపతిగా, సామాజిక శాస్త్రాల



డీన్‌గా విశేష కృషి చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతిగా విద్యా విస్తరణకు విశేషంగా కృషి చేశారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆయన సేవలు ప్రశంసనీయమని, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్‌లో ఆసియా ప్రోగ్రామ్‌ల డైరెక్టర్గగా పనిచేసి ఓపెన్, దూరవిద్యాభివృద్ధికి విశేషంగా దోహదపడ్డారని డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. విద్య, పరిశోధన, ప్రజాసేవల పట్ల ఆయనకున్న అంకితభావం భావితరాలకు ఆదర్శనమని అన్నారు. అనంతరం ప్రొఫెసర్ ఆర్‌వీఆర్ చంద్రశేఖరరావు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చంద్రశేఖరరావు కుమారుడు హైదరాబాదు లోని సప్లై చైన్ అండ్ ఇన్సురెన్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రమణమూర్తి, అల్లుడు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సురెన్స్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్ అడ్జసెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, విజ్ఞాన్స్ వర్సిటీ అడ్వైజర్, మాజీ డీజిపి మాలకొండయ్య, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, లైబ్రరీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ త్వరలో ప్రారంభం

**-రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి**

**-ఓటర్ల జాబితా పక్కాగా తయారు చేయడమే లక్ష్యం**

**-ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ధీరావత్ దుర్గాబాయి**

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** ఓటర్ల జాబితాకు సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) త్వరలో ప్రారంభం అవుతుందని, అన్నీ రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి, జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ధీరావత్ దుర్గాబాయి కోరారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో మంగళవారం అన్నీ రాజకీయ పార్టీల



నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం బిఎల్వోలు ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 57శాతం మ్యాపింగ్ పూర్తయినట్లు చెప్పారు. 2002,2025ఓటర్ల జాబితాలను పరిశీలించి ఈ మ్యాపింగ్ చేస్తున్నట్లు చెప్పారు. 2002లో ఓటర్ల జాబితాలో ఉన్న వ్యక్తులు 2025లో ఉన్నారా..?లేదా..? లేకపోతే వీరు ఎక్కడ ఉన్నారనే విషయాలను త్వరలో ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రధానోద్దేశం ఓటర్ల జాబితాను నూరుశాతం పక్కాగా, ఎలాంటి తప్పులకు తావులేకుండా తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు. ఇందుకు అన్నీ రాజకీయ పార్టీల నాయకులు బిఎల్వోలతో పాటు బిఎల్యేలను కూడా పంపినట్లయితే నూరుశాతం జాబితాను పక్కాగా తయారు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ షేక్ కరీముల్లా, మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, కంప్యూటర్ ఆపరేటర్లు సయ్యద్ లాల్, షేక్ సిరాజుద్దీన్, రాజకీయ పార్టీల నాయకులు మాదల వెంకటేశ్వరరావు, షేక్ కరీముల్లా, గోవాడ వెంకటకృష్ణారావు, గోపిశెట్టి వాసు, చింతలపూడి మురళీకృష్ణ తదితరులున్నారు.

# గుంటూరు ఛానల్ ఆధునీకరణా..? పొడిగింపా..?

**పెదనందిపాడు, మే 12,(ప్రభాతవార్త) :** గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగింపు పనులు ప్రారంభిస్తామని, ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమేనని, అయితే, గుంటూరు ఛానల్ ఆధునీకరణా? పొడిగింపా? అనే వివరణ ఇవ్వాలని సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పెదనందిపాడు తెళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన పార్టీ సర్వసభ్య సమావేశంలో రామారావు పాల్గొని మాట్లాడారు. సమావేశానికి మండల నాయకులు కందుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల సదస్సులో, గుంటూరు ఛానల్ పొడిగింపు పనులు ప్రారంభిస్తామని ప్రకటించారని, మరో వైపు ప్రజాప్రతినిధులు ,గుంటూరు ఛానల్ ఆధునీకరణ చేస్తామని ,నిధులు కేటాయిస్తామని ప్రకటిస్తున్నారని, రెండు పనులు పూర్తి కావాలంటే ,కనీసం 700 కోట్లు అవసరమవుతాయని చెప్పారు. ప్రస్తుతం 7 గ్రామాలకి నోటిఫికేషన్ ఇచ్చారనీ, మిగిలిన గ్రామాలకు కనీసం నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా, గ్రామసభలు జరుపుకుండా, రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా, పొడిగింపు పనులు ఎలా ప్రారంభిస్తారని,దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరారు..

**వర్షాకాలంలో..**

గుంటూరు ఛానల్ కు అనేక చోట్ల గండ్లు పడి, పంటపొలాలు ముంపునకు గురవుతున్నాయని ,ప్రభుత్వం స్పందించి కట్టలను పటిష్టం చేయాలని, దీని




కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. నల్లమడ ఆధునీకరణకు నిధులు కేటాయించాలని ,కాకుమాను మండలంలో కొండపాటూరు వద్ద నల్లమడకు పడిన గండిని వెంటనే పుడ్చి వేయాలని కోరారు. సి.పి.ఎం. మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ, మొక్కజొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలోని అర్హులైన పేదలందరికీ, ఇళ్ల స్థలాలు ఇచ్చి, పట్టాలు మంజూరు చేయాలని ఈ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు,ఫణిదపు భువనేశ్వరి, నల్లమోతు రాజేంద్ర ,కాపు వెంకట సుబ్బారావు లు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన గూడవల్లి

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌ను పొన్నూరు పట్టణానికి చెందిన పీపుల్స్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు, హ్యూమన్ రైట్స్ సభ్యుడు గూడవల్లి గంగాధరరావు న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ సామాజిక వర్గానికి




చెందినవారు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వారిరువురు చర్చించారు. ఎస్సీల అభ్యున్నతికి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గూడవల్లి సూచించారు. ఎస్సీ కమిషన్ పల్లెల్లో పర్యటించి ఎస్సీ సామాజిక వర్గానికి ఏమేరకు న్యాయం చేసేందుకు అవకాశం ఉంటుందో, అందుకు సంబంధించిన మార్గాలను అన్వేషించేవిధంగా కమిషన్ పనిచేయాలని కోరారు.

# సేవా కార్యక్రమాలే జనసేన ధ్యేయం

**-నియోజకవర్గ అధికార ప్రతినిధి వల్లంశెట్టి శ్రీధర్**

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాలు నిర్వహించడమే జనసేన పార్టీ ధ్యేయంగా ముందుకు సాగుతుందని జనసేన పార్టీ



నియోజకవర్గ అధికార ప్రతినిధి వల్లంశెట్టి శ్రీధర్ తెలిపారు. స్థానిక సహస్రలింగేశ్వరస్వామివారి దేవాలయంలో హనుమజ్జయంతిని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులందరికీ చల్లని మజ్జగను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, జనసేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు యరసాని నాగభూషణం, నాయకులు చందు శివనాగేశ్వరరావు, నారాయణ, సురేష్, మాదాసు అప్పారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయస్వామికి పట్టు వస్త్రాల బహూకరణ

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి వారికి దేవాలయం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ చీమకుర్తి నాగ భూషణం (అచ్చియ్య) పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏడాది హనుమజ్జయం తిని పురస్కరించుకొని పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అందులో భాగంగా పట్టు వస్త్రాలను సమర్పించినట్లు చెప్పారు. అదేవిధంగా



సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలోని ఇతర ఆలయాలకు కూడా విశేష కార్యక్రమాలప్పుడు పట్టు వస్త్రాలు సమర్పిస్తూ ఉంటున్నట్లు అచ్చియ్య తెలిపారు. స్వామివారిపై అచంచల భక్తి విశ్వాసాలు ఉన్నాయని అందుకే తన వంతుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# హనుమాన్ శోభాయాత్రతో పులకించిన భక్తులు

**తెనాలి మే12,(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర మంగళవారం సాయంత్రం, అంగరంగ వైభవంగా,ఎంతో శోభాయమానంగా నిర్వహించారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర,మంగళవారం సుల్తానాబాద్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం నుండి బోస్ రోడ్డు లోని చిట్టి



ఆంజనేయస్వామి దేవస్థానం వరకు నిర్వహించిన ఈ శోభాయాత్రలో, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీ ఆంజనేయ స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ శోభాయాత్రలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ శోభాయాత్రలో పెద్ద ఎత్తున హిందూ సోదరులు పాల్గొని, జై శ్రీరామ్ నినాదాలతో, పెద్ద ఎత్తున భక్తులు చిన్నారులు కాషాయ జాతీయ జెండాలు చేత భూమి జై శ్రీరామ్, జై హనుమాన్ అనే నినాదాలతో పట్టణంలోని పురవీధులు మార్మోగిపోయాయి. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/2001 10:42 Page 1



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుక

**వినుకొండ,మే12,ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి పురస్కరించుకొని స్థానిక శ్రీ గుంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో హనుమాన్ వేడుకలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా



ఉదయం ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు నారాయణం ఆనందాచార్యులు ఆధ్వర్యంలో అర్చన పూజాది కార్యక్రమాలు ఘనంగా చేశారు. విచ్చేసిన భక్తులందరికీ కూడా తమలపాకులతో స్వామివారికి అర్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విచ్చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిలంకూరి కోటేశ్వరరావు సాధర స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ వినుకొండ వేగంగా అభివృద్ధి చెందుతుందని స్వామి ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని జీ.వీ ప్రారంభించడం జరిగింది. దేవస్థానం చైర్మన్ చిలంకూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ భక్తులందరి సహాయ సహకారాలతో కమిటీ సభ్యుల సమన్వయంతో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



**శ్రీ గమిడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయం..** పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులోని శ్రీ గమిడి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. చీఫ్ విప్ జీ.వీ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జీ.వీకి ఘనస్వాగతం పలికారు.

**నూజెండ్ల మండలం.........** మండలంలోని రవ్వవరం గ్రామంలోని ఆంజనేయ స్వామిని చీఫ్ విప్,ఎమ్మెల్యే జీ.వీ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. జీ.వీ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్,కూటమి నాయకులు,మండల తెదేపా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## పట్టణంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**నరసరావుపేట టౌన్, మే 12, ప్రభాతవార్త :** పట్టణంలోని పట్టాభిరామ స్వామి వారి దేవస్థానంలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి ప్రాత కాలార్చన, విశ్వక్సేన పూజ,పుణ్యా వచన,మండ పారాధన కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా నవ



కలశ ఆరాధన,విశేష స్నాపన, అలంకారణ,108 మంది మహిళల చే 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్,వంశ పారంపర్య ధర్మకర్త నాగసరపు సుబ్బరాయ గుప్తా అనురాధ దంపతులచే అత్యంత వైభవంగా జరిగినాయి. ఈ పూజా కార్యక్రమములు ఆలయ అర్చకులు శ్రీ వేదాంతం రాంబాబు, రంగనాథం నిర్వహించారు. విశేషంగా భక్తులు మహిళలు సుమారు 300 మంది కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. వినుకొండ రోడ్డు అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్థానిక వినుకొండ రోడ్ లోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ ఆరాధన, పంచామృత అభిషేకం, విశేష అలంకరణలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు పరుచూరి ఉదయ్ కిషోర్ తెలియజేశారు. అలాగే స్వామివారికి సంపూర్ణ రజిత కవచ అలంకరణ జరిగిందన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అదే విధంగా ఉప్పలపాడు, అరవపల్లి గ్రామాలలోని ఆంజనేయ స్వామి దేవాలయాల్లో వేడుకలు జరిగాయి. పట్టణంలోని స్టేషన్ రోడ్ లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో, పాతూరు లోని ఆంజనేయస్వామి దేవాలయంలో, కోట సెంటర్ పులుపుల వారి వీధిలో వేం చేసియున్న శ్రీ వీరాంజనేయ సహిత శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. స్వామివారికి మండపారాధన, నవ కలశ స్నాపన, పంచామృత అభిషేకం వంటి విశేష పూజలు జరిగాయని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసినట్లు తెలిపారు.

## ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ,మే12,ప్రభాతవార్త:** ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలోని చీఫ్‌విప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజక వర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని జీవి



పేర్కొన్నారు. పట్టణంతోపాటు గ్రామాల్లో పింఛన్లు,సైడ్ డ్రైన్స్,సిసి రోడ్లు,భూ వివాదాలు సంబంధించి 57 అర్జీలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

## జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన అధ్యతక్షన సమావేశం

**వినుకొండ,మే12,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిపాలన కార్యాలయం నందు జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ ఎంపవర్డ్ కమిటీ (డిఎల్ఈసి) సమావేశం జరిగినది. ఈ యొక్క సమావేశానికి గుంటూరు జిల్లా సహకార అధికారి (డిసివో)



వీరాచారి,పల్నాడు డిసిఏవో నాగ శ్రీనివాస్‌రావు,బాపట్ల జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ (ఏఆర్ ) మధుసూదన్‌రెడ్డి,జిడిసిసి బ్యాంకు సీఈఓ వి.వి.ఎస్.ఫణికుమార్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**వినుకొండ,మే12,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను పట్టణంలోని ప్రభుత్వ చీఫ్‌విప్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వీ,మక్కెన కేక్ కట్ చేసి పల్లా శ్రీనివాసరావుకు జన్మదిన



శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాసరావు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటూ పార్టీ బలోపేతానికి,ప్రజా సేవకు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మాచర్ల, మే 12 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని,





స్వామివారికి ఆకు పూజ, విశేష పూజలు నిర్వహించారు. శ్రీశైలం రోడ్డులోని పెద్దాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారిని ఎమ్మెల్యే, ఆయన సతీమణి, తనయుడు గౌతమ్‌తో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి వేదపండితుల ఆశీర్వనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ నాయకులు కజ్జం సైదయ్య, బండ్ల బ్రహ్మయ్య, కంభంపాటి అనిల్, కొమెర అనంతరాములు, మంజుల వెంకటేశ్వర్లు, జానీ పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తకు ఆటో అందించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మే 12, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు అండగా



నిలవడమే తన ధ్యేయమని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.మంగళవారం తనను నమ్ముకొని తెలుగుదేశం పార్టీకి నిస్వార్థంగా సేవలందిస్తున్న కార్యకర్త షేక్ ఖాజాకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు ఆర్థిక సహాయం అందించారు. పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన షేక్ ఖాజాకు ఫైనాన్స్ ద్వారా కొనుగోలు చేసిన నూతన ఆటోకు సంబంధించిన డౌన్ పేమెంట్‌ను ఎమ్మెల్యే స్వయంగా చెల్లించారు. ఆటోను ఇప్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నూతన ఆటోను డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. అనంతరం ఆటో తాళాలను కార్యకర్త షేక్ ఖాజాకు అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు . షేక్ ఖాజా కుటుంబం ఈ ఆటో ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని మన "స్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే చేసిన సహాయానికి కార్యకర్త షేక్ ఖాజా కృతజ్ఞతలు తెలిపారు. నాలాంటి సామాన్య కార్యకర్తను గుర్తించి, ఉపాధి మార్గం చూపిన ఎమ్మెల్యే కి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మాచర్ల, మే 12 ప్రభాతవార్త:** మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో వెలిసిన శ్రీసీతారామస్వామి ఆలయం, పాటిమీద వెలిసిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దర్శించుకుని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందజేశారు.

## సత్తెనపల్లిలో ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

**సత్తెనపల్లి, మే 12, ప్రభాతవార్త:** సత్తెనపల్లిలో మంగళవారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇక్కడి మహారాష్ట్ర వీధిలోని శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో హనుమజ్జయంతోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు సాయంత్రం 108 మామిడి ఫలాలతో ఫలార్చన, విసనకర్రల అలంకరణలో శ్రీ భక్తాంజనేయ స్వామి వారు భక్తులకుకనువిందు చేశారు.



## ప్రధానమంత్రి సిఎంల భేటీతో రాష్ట్రానికి అదనపు ప్రయోజనాలు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మే12, ప్రభాతవార్త:** ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుల మర్యాదపూర్వక భేటీ ఒక చారిత్రాత్మక రాజకీయ సమావేశమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఈ భేటీని రాజకీయ విశ్లేషకులు ఒక అసాధారణ ఊహాతీత రాజకీయ చర్యగా అభివర్ణిస్తు న్నారని అనాననరు. రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ మైత్రీ సమావేశం కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, ప్రజల ఆకాంక్షలకు సాక్షిగా నిలుస్తుందని తెలిపారు. గతంలో ప్రధానిగా ఉన్నప్పుడు వాజ్ పేయ్ కూడా అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగు ణంగా పలు సంద్బర్భాల్లో మిత్రపక్షాల



నాయకులతో ఇలాంటి భేటీలు జరిపేవారని, నాడు పాలనా పరమైన, ప్రజహిత నిర్ణయాల్లో ఆయన విధిగా తమ మద్ధతుదారుల ఆలోచనల్ని గౌరవించి, వారి అభిప్రాయాలకు విలువ నిచ్చారన్నారు. అదే తరహా సంస్క ృతి, సత్సంబంధాలను నేడు మోదీ కొనసాగిస్తూ దేశ ప్రజాస్వామ్యనికి శుభ పరిణామం అని పేర్కొన్నారు. సమైక్య ప్రభుత్వ వ్యవస్థలో ఈ తరహా సమావేశాలు పరస్పర సహకార, సామరస్య, స్నేహపూర్వక సంబంధాలను బలపరుస్తాయని, మోదీ, చంద్రబాబుల వ్యూహాత్మక భేటీ, సుదీర్ఘ చర్చలు రాష్ట్రాభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహృద్భావతకు నిదర్శనం అని తెలిపారు. ఇద్దరు రాజకీయ దిగ్గజాల ప్రత్యేక ఆంతరంగిక సమావేశం తమ రాజకీయ ప్రత్యర్థులకు బలమైన సంకేతాలు పంపిందనే చెప్పాలన్నారు. ఈ సమావేశంతో ఎన్డీయే పక్షంలో నమ్మకమైన భాగస్వామిగా ఉన్న టీడీపీకి జాతీయస్థాయిలో మరింత ప్రాధాన్యత, ప్రత్యేక గుర్తింపు తో పాటు అదనపు ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొన్నారు. . రాష్ట్రానికి నిధుల మంజూరు.. ప్రాజెక్టులు, పరిశ్రమల కేటాయింపు.. ప్రధాన నిర్ణయాల కార్యాచరణలో మరింత వేగం, పారదర్శకత, జవాబుదారీతనం, పెరుగుతాయని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

## ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, మే 12, ప్రభాతవార్త: :** నియోజకవర్గంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ హనుమాన్ దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.స్థానిక ప్రకాష్‌నగర్‌లోని శ్రీ హనుమాన్ జ్యోతిష్యాలయంలో హనుమాన్ పూజా కార్యక్రమంలకు హాజరయ్యారు. అనంతరం



ఇస్సపాలెం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం, గుంటగార్లపాడు గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం, అలాగే కోటప్పకొండలోని శ్రీశ్రీశ్రీ త్రికోటేశ్వర కృష్ణ బలిజ సంఘం అన్నదాన సత్రంలోని ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ హనుమాన్ జయంతిని చైత్ర మాస పౌర్ణమి రోజున జరుపుకుంటామని అన్నారు. ఈ రోజే హనుమంతుడు అవతరించిన తిథి అని పేర్కొన్నారు. భక్తులు ఈ రోజు సూర్యోదయానికి ముందే స్నానం చేసి హనుమాన్ చాలీసా, సుందరకాండ పఠనం, అష్టోత్తర శతనామావళి, సహస్రనామాలు చదువుతూ విశేష పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అరటి పండ్లు, వడపప్పు, పానకం, కుంకుమ, జాజి పూలు, బెల్లం వంటి నైవేద్యాలు హనుమాన్ స్వామికి ప్రీతికరమని వివరించారు. హనుమంతుడు బ్రహ్మచర్యం, భక్తి, శక్తి, వినయం, సేవా గుణాలకు ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. ఆయన రామభక్తి ద్వారా "సర్వం రామమయం" అనే భావనను మనకు బోధించారని చెప్పారు. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే పూజలు మనలోని రాజస, తామస గుణాలను తొలగించి సాత్వికతను పెంపొందిస్తాయని, మనస్సును బలోపేతం చేస్తాయని తెలిపారు. సంకల్పబలం, శారీరక ఆరోగ్యం, శత్రుభయం నుంచి విముక్తి కలగాలంటే హనుమాన్ సాధన ఉత్తమమని పేర్కొన్నారు. ఈ పండుగ ద్వారా మనం అన్ని కష్టాలను ఎదుర్కొనే మానసిక ధైర్యాన్ని, భక్తిని పొందుతామని అన్నారు. ఎమ్మెల్యే డా.అరవింద బాబు భక్తులందరికీ ఆరోగ్యం, సుఖం, శాంతి కలగాలని, హనుమాన్ స్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వీధి విక్రయదారుల సమస్యలను పరిష్కరించాలి
### మున్సిపల్ కమిషనర్‌కు ఏఐటీయూసీ వినతి

**సత్తెనపల్లి, మే 12, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణంలోని వీధి విక్రయదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్, ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా , వ్యాపార స్థలాల సమస్య, రుణ సదుపాయాల లోపం, వర్షాకాలంలో రక్షణ లేకపోవడం, పారిశుధ్ధ్య సమస్యలు వంటి అంశాలు వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని




ఏఐటీయూసీ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ ఆనంద్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ సత్తెనపల్లి ఇంచార్జి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు అనుగుణంగా వీధి విక్రయదారులకు రుణాలు, గుర్తింపు కార్డులు, వ్యాపార స్థలాలు, సంక్షేమ పథకాలు వంటి సహాయ సహకారాలు అందించాలని కోరారు. పట్టణాల్లో నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందుల కారణంగా అనేక మంది చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబం పోషిస్తున్నారని తెలిపారు. అయితే వీధి విక్రయదారులు పలు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన వీధి విక్రయదారుల సంరక్షణ చట్టం అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, టౌన్ వెండింగ్ కమిటీలను సమర్థవంతంగా నిర్వహించి విక్రయదారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీధి వ్యాపారులను ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి సత్తెనపల్లి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఈ.అంజిరెడ్డి, సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, గోపి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి విడదల రజనీ లక్ష్యంగా వైకాపా బీసీ నేత శ్రీకాంత్ సంచలన ఆరోపణలు

**చిలకలూరిపేట, మే 12, ప్రభాతవార్త:** స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకుడు నకరికంటి శ్రీకాంత్ ఈ నెల 3వ తేదీ రాత్రి తనపై జరిగిన దాడి గురించి పట్టణంలో ఉన్న రజక కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వైసీపీ మాజీ మంత్రి విడదల రజనీ ప్రోద్బలంతోనే తనపై ఈ దాడి జరిగిందని ఆయన



సంచలన ఆరోపణలు చేశారు.ఒక నర్సు బదిలీ కోసం తాను గతంలో రూ.3 లక్షలు ఇచ్చానని, ఆ పని పూర్తికాకపోవడంతో ఆ డబ్బును తిరిగి అడగడమే ఈ దాడికి ప్రధాన కారణమని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ దాడి మాజీ మంత్రి విడదల రజిని కనుసన్నల్లోనే జరిగిందని ఆయన ఆరోపించారు.మాజీమంత్రి విడుదల రజనీ అనుచరుడు పల్నాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నరసరావుపేట, సాతులూరు, గోవిందపురం ప్రాంతాల నుండి మనుషులను రప్పించి దాడి చేయించారని సమాచారం ఉందన్నారు.దాడిలో ఐరన్ రాడ్లు, బీరు సీసాలు ఉపయోగించినట్లు బాధితుడు తెలిపారు.దాడిలో పాల్గొన్న 12 మందిలో కుప్పల ప్రభుదాసు నాయుడు, అన్నపురెడ్డి దుర్గాప్రసాద్‌లను తాను స్పష్టంగా గుర్తించానని శ్రీకాంత్ చెప్పారు. తనకి కంటికి తీవ్ర గాయం కావడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాని తెలిపారు,ఈ లోపు పోలీసులు నిందితులపై నామమాత్రపు సెక్షన్లతో కేసు నమోదు చేశారని, సరైన విచారణ జరగడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అయితే సీఐ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.ఇప్పటికే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి వంటి సీనియర్ నేతలు తనని పరామర్శించడం జరిగిందని తనకు న్యాయం జరగకపోతే ఎస్పీ, ఐజీ కార్యాలయాల ముందు ధర్నా చేస్తానని, అలాగే తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో తన వద్దనున్న దాడికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ సాక్ష్యాలు తో పాటుగా అసలు విషయాలన్నీ బయటపెడతానని శ్రీకాంత్ హెచ్చరించారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలపైనే ఇలా దాడులు చేయించడం దారుణమని, మాజీ మంత్రి మరియు ఆమె అనుచరుల నుండి తనకు ప్రాణహాని ఉందని శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు,దీంతో సొంత పార్టీకి చెందిన కార్యకర్తపైనే ఇలాంటి దాడులు జరగడం పార్టీ ప్రతిష్టకు విఘాతం కలిగించే అంశమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ లో ఘనంగా నర్సింగ్ డే

**నరసరావుపేట టౌన్, మే 12 ప్రభాతవార్త :** అంతర్జాతీయ నర్సింగ్ డే సందర్భంగా డా. అంజిరెడ్డి హాస్పిటల్ నందు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి నర్సింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నర్సింగ్ సిబ్బంది అందిస్తున్న సేవలను డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస రెడ్డి కొనియాడారు.రోగుల సంరక్షణలో నర్సుల పాత్ర



ఎంతో కీలకమని పేర్కొన్నారు. అనంతరం నర్సింగ్ స్టాఫ్‌కు బహుమతులు అందజేసి వారిని డాక్టర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పరిటాల సత్యనారాయణ, నర్సులు, హాస్పటల్ ఉద్యోగులు పాల్గొని ఉత్సాహంగా నర్సింగ్ డే వేడుకలను జరుపుకున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**విజయపురిసౌత్, మే 12 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి వేడుకలను విజయపురిసౌత్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీ ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త రమావత్ లస్కర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగార్జునసాగర్ టీజంక్షన్ ఆంజనేయస్వామి ఆలయంలో ధర్మకర్త రంగస్వామి ఆధ్వర్యంలో, కొప్పునూరు ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు శివరామకృష్ణ స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో న్యూటన్స్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమావత్ గోవింద్, వెంకటేశ్వర్లు నాయక్, నాగబాబు, రవినాయక్, శ్రీను, భవాని తదితరులు పాల్గొన్నారు.



బాపట్ల జిల్లా వార్త



## వేసవిలో తాగునీటికి ఇబ్బందిలేకుండా చూడాలి



**నిజాంపట్నం, మే 12, ప్రభాతవార్తః** ప్రజలకు తాగునీరు ఎంతో ముఖ్యమని వేసవిలో తాగునీటికి కొరతలేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని డిడిఓ పద్మ అన్నారు. మంగళవారం మండలంలోని బావాజీపాలెం రక్షిత మంచినీటిసరఫరా పథకం చెరువును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువును నీటితో పూర్తిగా నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగలక్ష్మీ, జిఎస్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపిడిఓ శివకుమార్, రబ్బాని, మీరావలి, గాలివాసు, సుబ్రహ్మణ్యం, రాకేష్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యువత దుర అలవాట్లకు దూరంగా ఉండాలి



**నిజాంపట్నం, మే 12, ప్రభాతవార్తః** యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వరూపరాణి అన్నారు. మంగళవారం మండలంలోని దిండి అదవలలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏది మంచో ఏది చెడో తెలుసుకోవాలని ఆమె కోరారు. 11-18 వయస్సు ఎంతో ముఖ్యమైనదన్నారు. బాల్యవివాహాలు నేరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోరి బాలబాలికలు పాల్గొన్నారు.

# పర్యాటక రంగానికి కేరాఫ్..బే ఆఫ్ బాపట్ల..

**బాపట్ల,మే12, ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల జిల్లా పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ప్రఖ్యాత సూర్యలంక తీరంలో పర్యాటకులను ఆకర్షించేలా రూపొందించిన బే ఆఫ్ బాపట్ల బ్రాండ్ లోగోను, సాహస క్రీడలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని



సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ బాలాజీలతో కలిసి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తీరంలో థ్రిల్లింగ్ రైడ్స్..పర్యాటకులకు వినోదాన్ని పంచేందుకు జెట్ స్కీ రైడ్స్, ఏటీవీ బైక్ రైడ్స్, వాటర్ జోర్బింగ్ వంటి అడ్వెంచర్ యాక్టివిటీస్‌ను

### సూర్యలంకలో వాటర్ స్పోర్ట్స్ ప్రారంభం
### లోగోను ఆవిష్కరించిన మంత్రులు కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్

మంత్రులు ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో పర్యాటక రంగం విప్లవాత్మక మార్పుల దిశగా అడుగులు వేస్తోందన్నారు.భవిష్యత్తులో బాపట్ల జిల్లా పర్యాటక ముఖచిత్రం పూర్తిగా మారుతుందని ఈ సందర్భంగా ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు.పెరుగుతున్న యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టిందన్నారు. డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా తీరం పొడవునా నిరంతర నిఘా పెట్టామన్నారు.ఏవైనా ఆపదలు సంభవించినప్పుడు తక్షణమే స్పందించేలా వాచ్ టవర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోలీసులు నిరంతరం యాత్రికుల మధ్య ఉంటూ భద్రతను పర్యవేక్షిస్తారన్నారు.పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

స్థానిక యాత్రికులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే సందర్శకులకు సైతం భద్రత విషయంలో ఎటువంటి లోటు రాకుండా బాపట్ల జిల్లా పోలీసు యంత్రాంగం సర్వసిద్ధంగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

# అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీలో బాపట్లకు బంగారు పతకం

### పురుషుల జట్టుకు ప్రథమ స్థానం.. మహిళల జట్టుకు కాంస్యం

**బాపట్ల, మే 12, ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీ పోటీల్లో బాపట్ల జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. ఇటీవలే ముగిసిన 13వ అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా పురుషుల జట్టు ఘనవిజయం



సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, మహిళల జట్టు తృతీయ స్థానంతో మెరిసింది. ఈ విజయకేతనం ఎగురవేసిన క్రీడాకారులను, కోచ్‌లను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.విజేతలకు అవార్డులు అందజేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా రంగంలో బాపట్ల జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించడం జిల్లాకే గర్వకారణమన్నారు.క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమించి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ప్రతిభ గల క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

**విజేతల వివరాలు:**

పురుషుల విభాగం: మరుప్రోలు వారి పాలెంకు చెందిన కావూరి కృష్ణంరాజు సారథ్యంలో జి. లక్ష్మణ్ రెడ్డి, వై. రాజశేఖర్ రెడ్డి, పి. బ్రహ్మా రెడ్డి, లీలా



శివ గణేష్ రెడ్డి, కే. ప్రసాద్ రెడ్డి బృందం ప్రథమ స్థానం సాధించింది. వీరికి కోచ్‌గా కే. హరిప్రసాద్ రెడ్డి, మేనేజర్‌గా కే. జనార్ధన్ రెడ్డి వ్యవహరించారు.

మహిళల విభాగం: ఎస్.కే. కరిష్మా కెప్టెన్సీలో మహితా రెడ్డి, జే. ప్రవళిక, జి. మానస, పి. ధరణి, ఎస్. కార్తీక్ వెన్నెల సభ్యులుగా ఉన్న జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఈ జట్టుకు ఎం. సాయికుమార్ కోచ్‌గా, లక్ష్మీ తిరుపతమ్మ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నక్కల అర్జునరావు, సెక్రటరీ మంతెన సుబ్బరాజు, జాయింట్ సెక్రటరీ మరక సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సకల వసతులు కల్పించాలి

### అధికారుల సమీక్షలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశం

**బాపట్ల,మే12,ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను సకాలంలో కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని బోర్డు రూంలో విద్యాశాఖపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. రానున్న నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.విద్యార్థి కిట్ల పంపిణీ: స్కూళ్లు తెరిచే నాటికే విద్యార్థులకు కిట్లను సిద్ధం చేయాలన్నారు.తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుదీకరణ పనుల్లో జాప్యం ఉండకూడదు. పాఠశాలల్లో భద్రత కోసం సీసీటీవీల ఏర్పాటును వేగవంతం చేయాలన్నారు.ఆరోగ్యం పోషణ: విద్యార్థుల్లో రక్తహీనత (అనీమియా) నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజన పథకం నాణ్యతగా అమలు చేయాలనీ తెలిపారు.

**నైపుణ్యాభివృద్ధి:** ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్‌తో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ క్లాసులు నిర్వహించి, జాబ్‌మేళాల ద్వారా ఉపాధి కల్పించాలన్నారు.పీఎం శ్రీ: కేంద్ర ప్రభుత్వ పథకమైన ఖిపీఎం శ్రీఖి కింద



ఎంపికైన పాఠశాలల్లో పనులను పర్యవేక్షించాలన్నారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందాలన్నారు.ఉపాధ్యాయుల హాజరు, యూడైస్ డేటా నమోదులో పారదర్శకత ఉండాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) పి.వి. శ్రీనివాస్ సింగ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి మాధవి మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులపై కేసుల బనాయింపు విచారకరం : కన్నెగంటి రమేష్‌బాబు

**రేపల్లె, మే 12, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో 520 మంది కార్మికులపై కేసులను బనాయించడం విచారకరమని ఎఐటియుసి రేపల్లె ఏరియా గౌరవాధ్యక్షుడు కన్నెగంటి రమేష్‌బాబు ఆందోళన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా నోయిడా కార్మికులకు మద్దతుగా మంగళవారం నేషనల్ డిమాండ్స్ డే పిలుపులో భాగంగా రేపల్లె ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎఐటియుసి,సిఐటియుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కన్నెగంటి రమేష్‌బాబు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నిర్బంధ చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ దేశంలో ఏ రంగంలోనైనా పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు.నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించరాదన్నారు.స్కీం వర్కర్లు,కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో కనీస వేతనాలను సవరించి 15 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ 2011 ధరల ప్రకారమే పారిశ్రామిక కార్మికులకు వేతనాలు




అమలు చేయడం శోచనీయమన్నారు.సమస్యలకు పరిష్కారం లభించకుంటే ఆందోళన తీవ్రతరం చేయాల్సి వస్తుందని మణిలాల్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బాపట్ల జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోన శ్రీనివాసరావు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు,ఆర్టీసీ విభాగం కార్యదర్శి రంగనాథ్,కె.ఆశీర్వాదం,డి .ప్రభాకర్,డి.బాబూరావు,డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ సేవలు ఇక ఇంటి చెంతకే



### నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్‌ఖికు దరఖాస్తుల ఆహ్వానం

**బాపట్ల,మే12. ప్రభాతవార్త ప్రతినిధి:** సొంత ఊర్లోనే ఉంటూ ఐటీ నిపుణులు, ఫ్రీలాన్సర్లు తమ విధులను నిర్వహించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఖిఆంధ్రప్రదేశ్ నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్ పాలసీ 202530ఖి జిల్లాలో కార్యరూపం దాల్చనుంది. ఈ పాలసీ కింద వర్క్‌స్పేస్ (పని ప్రదేశం) కల్పించేందుకు ఆసక్తి ఉన్న డెవలపర్ల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ .వినోద్ కుమార్ మంగళవారం తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని వ్యక్తిగత నిపుణులు, ఫ్రీలాన్సర్లు మరియు సూ సంస్థలకు మెరుగైన వసతులతో కూడిన పని స్థలాలను అందుబాటులోకి తీసుకురావడమే ఈ పాలసీ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.తమ భవనాలు లేదా ఖాళీగా ఉన్న పని ప్రదేశాలను లీజుకు ఇవ్వాలనుకునే డెవలపర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**ముఖ్య వివరాలు ఇవే:** పాలసీ కాలపరిమితి: 2025 నుంచి 2030 వరకు.

అమలు సంస్థ: ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ తరఫున ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్.

ఆదునిక వసతులతో వర్క్‌స్పేస్ సదుపాయం కల్పించగల డెవలపర్లు దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు.

కేవలం ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆసక్తి గల డెవలపర్లు పూర్తి వివరాల కోసం మరియు దరఖాస్తు సమర్పణ కోసం ఈ క్రింది అధికారిక వెబ్‌సైట్లను సందర్శించవచ్చు https://investandhra.ap.gov.in www.apts.gov.in జిల్లాలోని నిరుద్యోగ యువతకు, ఐటీ రంగ నిపుణులకు ఈ నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడతాయని, డెవలపర్లు పెద్ద ఎత్తున ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# కిశోర బాలికలు నైపుణ్యాభివృద్ధి సాధించాలి

**రేపల్లె, మే 12, ప్రభాతవార్త:** నైపుణ్యాభివృద్ధికి అవసరమైన అంశాలలో శిక్షణ పొంది స్వయం ఉపాధి సాధనకు కిశోర బాలికలు కృషి చేయాలని రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపివో ఎం.సుచిత్ర అన్నారు.మంగళవారం రేపల్లె మండలంలోని నల్లూరుపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర వ్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



వేసవి కాలాన్ని వృధా చేయకుండా స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు.ఆరోగ్యం,పౌష్టికాహారం,వ్యక్తిగత పరిశుభ్రత,సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం ఆరోగ్యకరమైన భవిష్యత్‌కు అత్యవసరమని చెప్పారు.చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగిఉండాలని ఆమె సూచించారు.ఐరన్,ఫోలిక్ యాసిడ్ లోపం నివారణకు పౌష్టికాహారం, ఆకుకూరలు, పండ్లు,పాలు తీసుకోవాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కిశోర బాలబాలికలు,అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను అడ్డుకున్నందుకు కేసు నమోదు

**రేపల్లె, మే 12, ప్రభాతవార్త:** రేపల్లె పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం పక్కనే జరుగుతున్న ఎలక్ట్రికల్ ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను నిలిపివేయాలని అధికారులపై దౌర్జన్యం చేసిన నాగిశెట్టి పవన్ తేజ,మరి కొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట రాజ్యలక్ష్మి మంగళవారం తెలిపారు.అభివృద్ధి పనులను అడ్డుకున్న నేరంపై రేపల్లె విద్యుత్ శాఖ డిఇఇ దాసరి శ్యామ్‌సుందర్‌రావు ఫిర్యాదు మేరకు రేపల్లె సిఐ అశోక్‌కుమార్ ఆదేశాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఆమె చెప్పారు.

# వైభవంగా హనుమత్ జన్మదినోత్సవం

నిజాంపట్నం, మే 10, ప్రభాతవార్తః ఆంజనేయస్వామి పుట్టినరోజును మండలంలోని వివిధ దేవాలయాలలో వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నిజాంపట్నంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి, కూచినపూడిలోని శ్రీ అభయాంజనేయస్వామి, అడవులదీవిలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలలో ఉదయం నుంచి ప్రత్యేక పూజాది కార్యక్రమాలను జరిపించారు. వివిధ రామాలయాలలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారికి తమలపాకులతో ఆకుపూజ, అప్పాలతో పూజాది కార్యక్రమాలను జరిపించారు. భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి పూజాది కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

### సిబ్బందికి అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

**బాపట్ల.మే12,ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్న నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీస్తుంది. తెలిసిన రోడ్డే కదా.. కొంచెం దూరమే కదా.. అని హెల్మెట్ లేకుండా ప్రయాణించడం తగదు. ప్రజల ప్రాణాలను కాపాడే పోలీసులే



ఇతరులకు ఆదర్శంగా నిలవాలి" అని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు క్యాంపు కార్యాలయంలో ఖిఆప్ సబ్ కి అవాజ్ఖి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 120 మంది మహిళా పోలీసులు, హోంగార్డులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులేనని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తలకు గాయాలు కావడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయని, దీనిని నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా శిరోరక్ష ప్రాణరక్షఖి పేరుతో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు సిబ్బందికి హెల్మెట్ ధరించడాన్ని తప్పనిసరి చేశామన్నారు.

**బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక నిఘా:**

జిల్లాలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ఖిబ్లాక్ స్పాట్స్ఖిగా గుర్తించామన్నారు.ఆయా చోట్ల ఇతర శాఖల సమన్వయంతో భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు.సూర్యలంక, వాడరేవు వంటి పర్యాటక ప్రాంతాలకు సందర్శకుల తాకిడి పెరగడం వల్ల వాహనాల రద్దీ పెరిగిందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సామాజిక బాధ్యతతో హెల్మెట్లు అందజేసిన ఖిఆప్ సబ్ కి అవాజ్ఖి సంస్థ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డాక్టర్ రాధా మాధవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఈశ్వరరావు, ఆర్ఐలు మోలిద్దీన్, శ్రీకాంత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి



**నిజాంపట్నం, మే 12, ప్రభాతవార్తః** ఎస్ఎంఎఎం పథకానికి మండలంలోని రైతుల కోసం రూ.14,30,000లు మంజూరైనాయని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్లు, నాగళ్ళు, రోటోవేటర్‌లు, తైవాన్ స్ప్రేయర్లు, ఆయిల్ ఇంజన్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు 50 శాతం రాయితీ, సన్నచిన్నకారు రైతులకు 40 శాతం రాయితీ ఇస్తారన్నారు. ఈనెల 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 23-25 తేదీల మధ్య లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తారని, జూన్ 9-26మధ్య అందజేస్తారన్నారు.

# విద్యా సంస్థల బస్సులు తనిఖీలు

**రేపల్లె, మే 12, ప్రభాతవార్త:**

భట్టి ప్రోలులోని విశ్వశాంతి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం బస్సులను బాపట్ల జిల్లా రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి.రంగారావు తనిఖీ




చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విద్యా సంస్థల బస్సుల ఫిట్‌నెస్,బ్రేకింగ్ సిస్టమ్,టైర్ల కండిషన్, అత్యవసర కిటికీలు,ఫస్ట్ ఎయిడ్ బాక్సులు వంటి నిబంధనలను పాటించాలని సూచించారు.బాపట్ల జిల్లా పరిధిలో విద్యార్థుల రవాణాకు సంబంధించిన బస్సుల విషయంలో రవాణా శాఖ నిబంధనలను అతిక్ర మిస్తే చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.బ ట్టిప్రోలులోని విశ్వశాంతి విద్యా సంస్థకు చెందిన బస్సులు నిబంధనల ప్రకారమే ఉన్నాయని తనిఖీలలో నిర్ధారించినట్లు ఆయన తెలిపారు.

# కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

### బాపట్లలో అఖిలపక్ష కార్మిక సంఘాల నిరసనోయిడా కార్మికులపై నిర్బంధం ఆపాలని డిమాండ్

**బాపట్ల.మే12, ప్రభాత వార్తా ప్రతినిధి:** దేశవ్యాప్తంగా ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మంగళవారం బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. బాబురావు, ఎం. ప్రసాద్, డి. రవి మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ధ్వజమెత్తారు.నోయిడాలో తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలకు పాల్పడటం




దుర్మార్గమన్నారు.సుమారు 520 మంది కార్మికులపై తప్పుడు కేసులు బనాయించి అరాచకత్వానికి తెరలేపారని ఆరోపించారు. కనీస వేతనాలు అమలు చేయని యాజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా, నిరసన తెలిపే కార్మికులను అణచివేయడం మోదీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల వైఖరికి నిదర్శనమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కనీస వేతనాలను సవరించి 15 ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికీ 2011 నాటి ధరల ప్రకారమే వేతనాలు చెల్లించడం హాస్యాస్పదం. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే వేతనాలను సవరించాలి" అని డిమాండ్ చేశారు.కనీస వేతనం రూ. 26,000 తక్షణమే అమలు చేయాలన్నారు.విశాఖ ఉక్కు సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలన్నారు.కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు.స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు.నోయిడా కార్మికులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు కె. శరత్, ఎం. కిరణ్, కె. నాగేశ్వరరావు, బ్రహ్మం, చిన్ని, రాజ్ కుమార్, ఐఎన్‌టీయూసీ నాయకులు యుగంధర్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు



**నగరం, మే 12, ప్రభాతవార్త:** వైశాఖ బహుళదశమి సందర్భంగా మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా స్వామివారిని దర్శించుకుని అభిషేకాలను నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయాలలో ఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని పూలమాలలతో, తమలపాకులతో ప్రత్యేక అలంకరణ చేసి, అప్పాలు, గారెలతో తయారుచేసిన మాలలను స్వామివారికి అలంకరించారు. భక్తులు వేలాదిగా విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# అసోం పీఠంపై హిమంత

## వరుసగా రెండోసారి అధికారంలోకి

### మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం

**గువాహతి, మే 12:** అస్సాంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వంలో రెండోసారి సీఎంగా హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం గువాహతిలోని ఖానాపారాలో అత్యంత ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలతోపాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య హిమంత బిశ్వ శర్మ చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అస్సాం సంప్రదాయ వస్త్రధారణలో ఉన్న శర్మ, ప్రమాణం చేస్తున్న సమయంలో పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. హిమంతతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో కేంద్ర మాజీ మంత్రి రామేశ్వర్ తేలి, అసోం గణ పరిషత్ (ఏజీపీ) అధ్యక్షుడు అతుల్ బోరా, యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ (యూపీపీఎల్) నేత చరణ్ బోరో, సీనియర్ బీజేపీ నేత అజంత నియోగ్ ఉన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్‌తో పాటు 22 ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ జాతీయ నాయకులు హాజరయ్యారు. వీరితో పాటు అస్సాంలోని వైష్ణవ మఠాలకు చెందిన 15 మంది సత్రాధికారులు వంటి ప్రముఖ మత పెద్దలు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో హిమంత బిశ్వ శర్మ రెండోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఆయన తొలిసారిగా 2021లో సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన నాయకత్వంలో బీజేపీ ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో తన రాజకీయ ఆధిపత్యాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. ప్రమాణ స్వీకారానికి ముందు బీజేపీ, ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా హిమంత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఆయన గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

# సహనం, దయాభావం జడ్జిలకు చాలా ముఖ్యం



## యువన్యాయవాదులు, జడ్జిలను ప్రోత్సహించాలి: సిజెఐ సూర్యకాంత్

**న్యూఢిల్లీ, మే 12:** న్యాయమూర్తులు ముఖ్యంగా యువ న్యాయవాదుల పట్ల సహనం, దయాభావంతో వ్యవహరించాలని, వారిని ప్రోత్సహించాలని సుప్రీంకోర్టు హితవు పలికింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఇటీవల ఓ యువ న్యాయవాదిని జడ్జీలని జడ్జి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, బార్ అసోసియేషన్ జోక్యంతో వివాదం సామరస్యంగా పరిష్కారమైనందున ఈ కేసును తాము ముగిసేస్తున్నట్లు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నెల 4న ఏపీ హైకోర్టులో జస్టిస్ రాజశేఖర్‌రావు, ఓ యువ న్యాయవాది కోపంతో షైలను పోడియంపై కొట్టారని భావించి, అతడిని పోలీసు కస్టడీకి పంపిస్తానని హెచ్చరించారు. ఆ న్యాయవాది చేతిలోంచి ఫైలు జారిపోయిందని తెలిపారు. ఈ ఘటనపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ తీర్మానాలు చేయడంతో సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. హైకోర్టు న్యాయమూర్తి కేవలం మౌఖికంగా వ్యాఖ్యానించారని, ఎటువంటి లిఖితపూర్వక ఆదేశాలు ఇవ్వలేదని ధర్మాసనం గుర్తుచేసింది. ఈ సందర్భంగా, బెంచ్‌బార్ న్యాయమూర్తులు న్యాయవాదులు మధ్య వివాదాల పరిష్కారానికి అన్ని హైకోర్టులు, జిల్లా, తాలూకా స్థాయిల్లో గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీలను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. కోర్టు విచారణలకు సంబంధించిన ఎడిట్ చేసిన వీడియో క్లిప్పులను సందర్భం లేకుండా ప్రసారం చేయడంపై మీడియా బాధ్యతతో వ్యవహరించాలని, సమాజంలో మీడియా క్రియాశీలక పాత్ర పోషించాలని ఆశిస్తున్నట్లు వ్యాఖ్యానించింది.

# రెండుగా చీలిన అన్నాడిఎంకె!





## - విజయ్ టివికెకు మద్దతు పలికిన షణ్ముగం వర్గం

## న- పళనిసామిపై తిరుగుబాటు చేసిన మెజారిటీ ఎమ్మెల్యేలు

**చెన్నై, మే 12:** తమిళనాడు ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం కూటమికి అనూహ్య మద్దతు లభించింది. అన్నాడీఎంకెలోని సీవీ షణ్ముగం నేతృత్వంలోని ఒక వర్గం మంగళవారం తమ మద్దతును ప్రకటించింది. ఈ పరిణామంతో విజయ్ ప్రభుత్వం మరింత బలోపేతమైంది. త్వరలోనే ముఖ్యమంత్రి విజయ్‌తో భేటీ కానున్నట్లు షణ్ముగం మీడియాకు తెలిపారు. గత దశాబ్ద కాలంగా అన్నాడీఎంకే ఎదుర్కొంటున్న వరుస ఓటములే తమ నిర్ణయానికి కారణమని షణ్ముగం వివరించారు. దశాబ్దాలుగా బద్ధ శత్రువుగా ఉన్న డీఎంకే చేతిలో మూడుసార్లు, గత నెలలో జరిగిన ఎన్నికల్లో టీవీకే చేతిలో ఓటమి పాలైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పార్టీని పునరుజ్జీవింపజేయాల్సిన అవసరం ఉంది. దాని భవిష్యత్తు గురించి చర్చించాలని అన్నారు. టీవీకేను అధికారంలోకి రాకుండా ఆపేందుకు, డీఎంకే మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిస్వామి (ఈపీఎస్) చేసిన ప్రతిపాదనను తాము తీవ్రంగా వ్యతిరేకించామని షణ్ముగం స్పష్టం చేశారు. మనం డీఎంకేకు వ్యతిరేకంగా ఈ పార్టీని స్థాపించాం. 53 ఏళ్లుగా మన రాజకీయాలు డీఎంకెకు విరుద్ధంగానే సాగాయి. అలాంటిది డీఎంకే మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న ఆలోచనను మా సభ్యుల్లో మెజారిటీ వర్గం తిరస్కరించింది. ఒకవేళ అలాంటి పొత్తు పెట్టుకుంటే అన్నాడీఎంకే మనుగడే ఉండేది కాదని ఆయన స్పష్టం చేశారు.

అన్నాడీఎంకేను చీల్చే ఉద్దేశం తనకు లేదని షణ్ముగం స్పష్టం చేశారు. ప్రస్తుతం మేం ఎలాంటి పొత్తు లేకుండా ఉన్నాం. పార్టీని బలోపేతం చేయడమే మా లక్ష్యం. అందుకే ఎన్నికల్లో గెలిచిన టీవీకేకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొత్తం 234 స్థానాలకు గాను విజయ్ పార్టీ 108 సీట్లు గెలుచుకుంది. మెజారిటీకి 10 సీట్ల దూరంలో నిలిచిపోయింది. కాంగ్రెస్ 5 సీట్లతో మద్దతివ్వగా, రెండు వామపక్ష పార్టీలు (4), వీసీకే (2) మద్దతుతో టీవీకే ప్రభుత్వం ఏర్పడింది.

ఈ పార్టీలన్నీ డీఎంకెకు దీర్ఘకాల మిత్రపక్షాలు కావడంతో ప్రభుత్వ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. తాజాగా షణ్ముగం వర్గం మద్దతుతో విజయ్ సర్కారుకు రాజకీయంగా మరింత స్థిరత్వం లభించినట్లయింది.

# పర్యాటకులు గుర్తుంచుకునే భారత్ ఇదే..



## డచ్ ట్రావెలర్ ఇన్‌స్టా అనుభూతి

**న్యూఢిల్లీ, మే 12:** సోలో మోటార్ సైకిల్ యాత్రలో భాగంగా భారతదేశాన్ని చుట్టేస్తున్న డచ్ ట్రావెలర్ మైకే హిజ్మాన్ కు ఒక హైవేపై చేదు అనుభవం ఎదురైంది. ఆమె ప్రయాణిస్తున్న బైక్ టైర్ మధ్యలోనే పంక్చర్ కావడంతో, ఎటు వెళ్లాలో తెలియక రోడ్డు పక్కన ఒంటరిగా నిలబడిపోయింది. ఆ ప్రాంతం తనకు కొత్త కావడం, బైక్ రిపేర్ చేయడం తెలియకపోవడంతో ఆమె తీవ్ర ఆందోళనకు గురైంది. అయితే, ఆమె పరిస్థితిని గమనించిన ముగ్గురు స్థానిక వ్యక్తులు వెంటనే తమ వాహనాన్ని ఆపి ఆమెకు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఆ ముగ్గురు వ్యక్తులు టైర్‌ను పరిశీలించి, తాత్కాలికంగా దాన్ని సరిచేయడమే కాకుండా, సమీపంలోని మెకానిక్ షాపుకు ఆమెను సురక్షితంగా తీసుకెళ్లారు. ఈ మొత్తం ఉదంతాన్ని మైకే తన ఇన్స్టాగ్రామ్ వీడియోలో పంచుకుంటూ, ఆ అపరిచితులు తనను ఆదుకున్న తీరును చూసి ఎంతగానో ఊరట చెందానని పేర్కొంది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా, పర్యాటకులు గుర్తుంచుకునే అసలైన భారతదేశం ఇదే అంటూ నెటిజన్లు కామెంట్లతో ముంచెత్తారు.

# టిఎంసినేత, మాజీ మంత్రి సుజిత్‌బోస్‌ను అరెస్టుచేసిన ఇడి



**కోల్‌కత్తా, మే 12:** పశ్చిమ బెంగాల్‌లో అధికార మార్పిడి తర్వాత తృణమూల్ కాంగ్రెస్‌కు (టీఎంసీ) గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి సుజిత్ బోస్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసింది. పురపాలక నియామకాల కుంభకోణం కేసుకు సంబంధించి కోల్‌కతాలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద ఈ అరెస్ట్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. సౌత్ దమ్‌దమ్ మున్సిపాలిటీలో డబ్బు తీసుకుని దాదాపు 150 మందికి అక్రమంగా ఉద్యోగాలు ఇప్పించారని సుజిత్ బోస్‌పై ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఉద్యోగాలు ఇప్పించినందుకు ప్రతిఫలంగా ఆయన ఫ్లాట్లు, భారీ నగదు డిపాజిట్లు పొందినట్టు ఆధారాలు గుర్తించామని ఈడీ ఒక ప్రకటనలో తెలిపింది.

సోమవారం ఉదయం తన కుమారుడితో కలిసి విచారణకు హాజరైన సుజిత్ బోస్‌ను ఈడీ అధికారులు గంటల తరబడి ప్రశ్నించారు. విచారణకు సహకరించకపోవడం, పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో ఆయనను అరెస్ట్ చేసినట్టు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయిన తర్వాత, ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి అరెస్ట్ కావడం ఇదే తొలిసారి.

# ఫ్లెక్సీలు, బ్యానర్లు కడితే చర్యలు తప్పవు!

## సిఎం విజయ్ పార్టీ టివికె హెచ్చరికలు



**చెన్నై,మే 12:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) శ్రేణులకు ఆ పార్టీ అధిష్టానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పార్టీని స్థాపించామని తెలిపిన టీవీకే, ప్రజలు ఇబ్బంది పడే పనులకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి ఎన్. ఆనంద్ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. నాయకుల పుట్టినరోజులు లేదా కుటుంబ వేడుకల సందర్భాల్లో వీధులు, బహిరంగ ప్రదేశాలు, జనసముహం ఉన్న చోట లేదా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఎలాంటి బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని పార్టీ కార్యకర్తలను ఆదేశించింది. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి వేడుకలు జరపకూడదని, ఒకవేళ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజయ్ నిర్ణయించినట్లు పార్టీ ప్రకటించింది. ప్రజలు మనపై ఎంతో నమ్మకం ఉంచారని, ఆ నమ్మకాన్ని కాపాడుకుంటూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని కార్యకర్తలకు సూచించింది. తమిళనాడు అభివృద్ధి కోసం పయనిస్తున్న తరుణంలో, ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని ఈ ప్రకటన ద్వారా టీవీకే గట్టి హెచ్చరిక జారీ చేసింది.

# ఒక్క ఓటుతో నెగ్గిన సేతుపతికి బ్రేక్!

## బలపరీక్షలో పాల్గొనవద్దని మద్రాసు హైకోర్టు ఆదేశం

## సుప్రీంలో సవాల్‌చేస్తున్న సేతుపతి

**చెన్నై, మే 12:** తమిళనాడు నూతన ముఖ్యమంత్రి విజయ్ శాసనసభలో తన బలాన్ని నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్న వేళ ఒక టీవీకే ఎమ్మెల్యే కు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. ఈ ఎన్నికల్లో ఒక్క ఓటు తేడాతో నెగ్గిన ఆ ఎమ్మెల్యే సేతుపతి సభలో సీఎం విజయ్ బలపరీక్షలో పాల్గొనవద్దని ఆదేశించింది. ఈ మేరకు న్యాయస్థానం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. దాంతో విజయ్ బలపరీక్షలో టీవీకే కూటమి బలం 119 సీట్లకు పడిపోయినట్లయ్యింది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో శివగంగై జిల్లా తిరుప్పత్తూర్ నియోజకవర్గం నుంచి టీవీకే నేత శ్రీనివాస సేతుపతి విజయం సాధించారు. ఇక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెరియకరుప్పన్‌పై కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో సేతుపతి గెలుపొందారు. డీఎంకే నేత పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పోలవగా శ్రీనివాస సేతుపతి 83,375 ఓట్లతో విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈ ఫలితాలపై డీఎంకే నేత పెరియ కరుప్పన్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో పొరపాటు జరిగిందని తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రక్రియలోనూ అవకతవకలు చోటుచేసుకున్నాయని, కాబట్టి తిరుప్పత్తూర్‌లో రీకౌంటింగ్ జరపాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అప్పటివరకు శ్రీనివాస సేతుపతి ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పెరియకరుప్పన్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం విజయ్ విశ్వాసపరీక్ష ఓటింగ్‌లో శ్రీనివాస సేతుపతి పాల్గొనవద్దని ఆర్డర్ వేసింది. మద్రాసు హైకోర్టు ఆదేశాలతో బలపరీక్షలో విజయ్‌కు ఒక ఓటు తగ్గినట్లయ్యింది. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో విజయ్‌కి కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ కలుపుకుని ప్రస్తుతం 120 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. అందులో ఇప్పుడు ఒక ఎమ్మెల్యే బలపరీక్షలో పాల్గొనే అవకాశం లేకపోవడంతో విజయ్ బలం 119కి తగ్గిపోయింది. విజయ్ బలపరీక్షలో నెగ్గేందుకు మాత్రం ఎలాంటి అవాంతరం లేదు. విజయ్ బలపరీక్షలో నెగ్గడానికి 118 మంది ఎమ్మెల్యేల మద్దతు సరిపోతుంది. శ్రీనివాస సేతుపతికి బలపరీక్షలో ఓటువేసే అవకాశం లేకపోయియినా 119 ఓట్లతో విజయ్ బలపరీక్షలో నెగ్గనున్నారు.

# కపూర్ కుటుంబ వివాదం మహాభారతం మించిపోయింది!

## సుప్రీం న్యాయమూర్తి వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, మే 12:** ప్రముఖ వ్యాపారవేత్త సంజయ్ కపూర్ మరణంతో మొదలైన రూ. 30వేల కోట్ల వారసత్వ వివాదంలో కుటుంబ సభ్యుల మధ్య నడుస్తున్న ఆధిపత్య పోరు సుప్రీంకోర్టుకు చేరింది. ఇందులో నటి కరిష్మా కపూర్ పేరు కూడా ముడిపడి ఉంది. ఈ వివాదంపై విచారణ సందర్భంగా జస్టిస్ జేబీ పార్థీవాలా నేతృత్వంలోని ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "మేము ఒక ఘట్టంలోకి ప్రవేశించాం. దీని ముందు మహాభారతం కూడా చాలా చిన్నదిగా కనిపిస్తుంది" అని వ్యాఖ్యానించడం ఈ వివాద తీవ్రతను తెలియజేస్తోంది. గతేడాది జూన్ లో ఇంగ్లండ్‌లో పోలో ఆడుతూ వ్యాపారవేత్త సంజయ్ కపూర్ మరణించారు. కాగా, ఆయన తల్లి రాణి కపూర్ (80) నేడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కుటుంబ ఆస్తులలో కీలకమైన రఘు వంశీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్ఐపీఎల్) బోర్డు ఈ నెల 18న సమావేశం కాకుండా నిరోధించాలని ఆమె తన పిటిషన్‌లో కోరారు. కోర్టు ఆదేశించిన మధ్యవర్తిత్వ ప్రక్రియను పక్కనపెట్టేందుకు ఇది ఒక మోసపూరిత ప్రయత్నమని ఆమె ఆరోపించారు. ఈ పిటిషన్‌పై ఈ నెల 14న విచారణ జరుపుతామని ధర్మాసనం తెలిపింది. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు గత వారం సుప్రీంకోర్టు భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్‌ను మధ్యవర్తిగా నియమించిన విషయం తెలిసిందే. ఆర్‌కే ట్రస్ట్, సోనా కామ్‌స్టార్ తో పాటు కపూర్ కుటుంబానికి చెందిన కంపెనీలకు సంబంధించిన వివాదాలను ఆయన పరిష్కరించనున్నారు. అసలు ఈ ఆర్‌కే ట్రస్ట్ చట్టవిరుద్ధమని, ఫోర్జరీ, మోసంతో దానిని సృష్టించారని రాణి కపూర్ గతంలోనే హైకోర్టులో సివిల్ దావా వేశారు. ఈ మధ్యవర్తిత్వ ప్రక్రియలో సంజయ్ కపూర్ రాసిన వీలునామాకు సంబంధించిన వివాదం లేదు. ఆ వీలునామాపై సంజయ్ కపూర్ మూడో భార్య ప్రియా కపూర్‌కు, ఆయన రెండో భార్య, నటి కరిష్మా కపూర్‌కు పుట్టిన పిల్లలు కియాన్, సమీరా కపూర్‌లకు మధ్య వేరే న్యాయపోరాటం జరుగుతోంది. సంజయ్ కపూర్ వీలునామాను ప్రియా కపూర్ ఫోర్జరీ చేశారని పిల్లలు ఆరోపిస్తున్నారు. ఇది కాకుండా ప్రియా కపూర్‌కు, సంజయ్ కపూర్ సోదరి మందిరా కపూర్ స్మిత్‌కు మధ్య పరువునష్టం కేసు కూడా నడుస్తోంది. ఈ కు టుంబ వివాదాలు బహుముఖ కోణాల్లో కొన సాగుతుండటంతో న్యాయస్థానాలు సైతం విసిగిపోతున్నాయి. ఫిబ్రవరిలో ఢిల్లీ హైకోర్టు ఇరు పక్షాలను గౌరవంగా ప్రవర్తించాలని మందలించింది.



# ఎన్నికల్లో సిఇఒగాచేసిన అధికారికి సిఎస్ పదవి!

## సోషల్‌మీడియాలో రాహుల్ ఫైర్

**న్యూఢిల్లీ, మే 12:** పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చిచ్చు రేపింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా పనిచేసిన మనోజ్ అగర్వాల్‌ను, ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) వంటి అత్యున్నత పదవిలో నియమించడం తీవ్ర దుమారానికి దారితీసింది. ఈ నియామకాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. దీనిని బీజేపీ ఈసీ చోర్ బజార్ గా అభివర్ణిస్తూ ఎక్స్ వేదికగా సంచలన పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆరోపించిన ఆయన దొంగతనం ఎంత పెద్దదైతే, దానికి లభించే ప్రతిఫలం కూడా అంత పెద్దదిగా ఉంటుందిఅంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన వ్యక్తికి ఇలాంటి కీలక పదవి ఇవ్వడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ నేతలు కూడా ఈ చర్యపై నిప్పులు చెరుగుతున్నారు. బెంగాల్ ఎన్నికలను బీజేపీ, ఈసీ కలిసి దొంగిలించాయని, అందుకు ఈ నియామకమే నిదర్శనమని మండిపడుతున్నారు. ఎన్నికల పారదర్శకతపై నీడలు కమ్ముకున్నాయని టీఎంసీ విమర్శిస్తోంది.

# ఔషధాల రవాణా కోసం భారతీయ రైల్వేలో ఔషధి ఎక్స్‌ప్రెస్



**ముంబయి, మే 12:** భారతీయ రైల్వే మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. హైదరాబాద్ నుంచి ఔషధాలను సురక్షితంగా ఎగుమతి చేసేందుకు ఔషధి ఎక్స్‌ప్రెస్ పేరుతో దేశంలోనే మొట్టమొదటి ఫార్మసీ రైలును అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్రత్యేక రైలు ఈ నెల 2వ తేదీన హైదరాబాద్ నుంచి ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్టుకు తన తొలి యాత్రను విజయవంతంగా పూర్తి చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఔషధాలను వాటి నాణ్యత ఏమాత్రం దెబ్బతినకుండా నిర్ణీత ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడం అత్యంత కీలకం. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ రైలులో అత్యాధునిక కోల్డ్ స్టోరేజీ కంటైనర్లను ఏర్పాటు చేశారు. దీనివల్ల హైదరాబాద్‌లోని వందలాది ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను సురక్షితంగా, వేగంగా ముంబై పోర్టుకు చేరవేసి, అక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేయడం సులభతరం అవుతుంది. గతంలో రోడ్డు మార్గంలో రవాణాకు ఎక్కువ సమయం పట్టడంతో పాటు ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గుల వల్ల మందులు పాడయ్యే ప్రమాదం ఉండేది. ఔషధి ఎక్స్‌ప్రెస్ ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపనుంది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పీఎం గతిశక్తి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ ఆవిష్కరణకు సహకరించిన ప్రధానికి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

# శృంగేరి రీకౌంటింగ్‌పై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ, మే 12:** కర్ణాటకలోని శృంగేరి అసెంబ్లీ నియోజకవర్గంలో వివాదాస్పదంగా మారిన రీకౌంటింగ్ ఫలితంపై సుప్రీంకోర్టు మంగళవారం స్టే విధించింది. రీకౌంటింగ్ ద్వారా బీజేపీ అభ్యర్థి డీఎన్ జీవరాజ్ ఎమ్మెల్యేగా ఎన్నిక కాగా, ఆ ప్రక్రియను నిలిపివేస్తూ అత్యున్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రీకౌంటింగ్‌కు ముందు ఉన్న యథాతథ స్థితిని (స్టేటస్ కో యాంటీ) పునరుద్ధరించాలని ఆదేశించింది. దీంతో, తొలుత విజేతగా ప్రకటించబడిన కాంగ్రెస్ అభ్యర్థి టీడీ రాజేగౌడకు భారీ ఊరట లభించినట్లయింది. ఈ వ్యవహారంపై రాజేగౌడ దాఖలు చేసిన అప్పీల్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారించింది. తిరస్కరణకు గురైన 279 పోస్టల్ బ్యాలెట్లను మాత్రమే పునఃపరిశీలించాలని కర్ణాటక హైకోర్టు ఆదేశించగా, రిటర్నింగ్ అధికారి మాత్రం రాజేగౌడకు అనుకూలంగా ఉన్న 562 చెల్లుబాటైన పోస్టల్ బ్యాలెట్లను కూడా తిరిగి లెక్కించారని రాజేగౌడ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు.



# ఉపగ్రహ ప్రయోగాల్లో స్పేస్‌ఎక్స్ రికార్డు

## ప్రపంచమంతా ఒకవైపు.. ఎలాన్ మస్క్ మరోవైపు!

**వాషింగ్టన్, మే 12:** ఈ భూమిపై మారుమూల ప్రాంతాలకూ ఇంటర్నెట్ సేవలు అందించాలన్న లక్ష్యంతో ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ పని చేస్తోంది. అంతరిక్షయాన చరిత్రలో ఈ సంస్థ త్వరలో ఓ అద్భుతమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమైంది. 1957లో అంతరిక్ష యుగం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం ప్రపంచ దేశాలు, సంస్థలు అన్నీ కలిపి 15,062 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రయోగించగా.. ఒక్క స్పేస్‌ఎక్స్ మాత్రమే 14,844 శాటిలైట్లను ప్రయోగించడం విశేషం. మరో 200 శాటిలైట్లను మస్క్ సంస్థ అంతరిక్షంలోకి ప్రయోగిస్తే.. ప్రపంచంలో అత్యధిక ఉపగ్రహాలు ప్రయోగించిన సంస్థగా చరిత్ర సృష్టిస్తుంది. తన ప్రయోగ సామర్థ్యాన్ని మరింత గణనీయంగా పెంచే లక్ష్యంతో స్పేస్‌ఎక్స్ ప్రపంచంలోనే అతిపెద్ద రాకెట్ వ్యవస్థ అయిన 'స్టార్‌షిప్'ను కూడా అభివృద్ధి చేస్తోంది. అయితే, ఈ శాటిలైట్లు ఓవైపు గ్లోబల్ ఇంటర్నెట్ కనెక్టివిటీలో విప్లవాత్మక పురోగతికి శ్రీకారం చుడుతూనే.. మరోవైపు విశ్వ పరిశోధనలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఖగోళ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కక్ష్యలో స్టార్‌లింక్ ఉపగ్రహాల సంఖ్య పెరుగుతుండటంతో ఇవి బ్లాక్‌హోల్‌లు, సుదూర గెలాక్సీలపై చేపట్టే పరిశోధనలపై ప్రభావం చూపిస్తున్నాయని.. కక్ష్య రద్దీ, అంతరిక్షక శిథిలాలు వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో భారత్ కూడా గణనీయమైన ఉనికిని కలిగి ఉంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. ప్రస్తుతం కక్ష్యలో 86 భారతీయ ఉపగ్రహాలు ఉన్నాయి. వాటిలో 27 మాత్రమే పనిచేస్తున్నాయి.

కమ్యూనికేషన్, నావిగేషన్, భూ పరిశీల, శాస్త్రీయ మిషన్ల వంటి రంగాల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తన ఉపగ్రహ సామర్థ్యాలను మరింత విస్తరిస్తోంది. అక్టోబర్‌లో కూడా ఈడీ అధికారులు సుజిత్ బోస్ నివాసంలో సోదాలు నిర్వహించారు.

# తమిళ స్పీకర్‌గా ప్రభాకర్, డిప్యూటీగా రవిశంకర్

## అసెంబ్లీ రెండవరోజున రెండు పదవులకు ఎన్నిక

**చెన్నై, మే 12:** తమిళనాడులో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలో కొలువుదీరిన నూతన ప్రభుత్వం అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవంగా పూర్తి చేసింది. 17వ తమిళనాడు శాసనసభ స్పీకర్‌గా జేసీడీ ప్రభాకర్, డిప్యూటీ స్పీకర్‌గా రవిశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసెంబ్లీ సమావేశాల రెండో రోజు ఈ ఎన్నిక జరిగింది. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులకు వేరే అభ్యర్థులు ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ప్రొటెం స్పీకర్ కరుప్పియా ప్రకటించారు. అనంతరం, సభా సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రి విజయ్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ నూతన స్పీకర్ ప్రభాకర్‌ను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 234 స్థానాలకు గాను, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించిన విషయం తెలిసిందే. పలు పార్టీల మద్దతుతో టీవీకే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. నిన్న ప్రారంభమైన తొలి సెషన్‌లో ఎమ్మెల్యేలందరూ ప్రమాణ స్వీకారం చేయగా, రెండో రోజు స్పీకర్ ఎన్నికను పూర్తి చేశారు. నూతనంగా ఎన్నికైన స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌కు ముఖ్యమంత్రి విజయ్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్‌తో పాటు పలువురు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ మాట్లాడుతూ, టీవీకే ప్రభుత్వానికి తమ మద్దతు ఉంటుందని, ముఖ్యమంత్రి విజయ్ రాబోయే ఐదేళ్లు సుపరిపాలన అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత శాసనసభ కార్యకలాపాలు సజావుగా సాగడానికి ఈ ఏకగ్రీవ ఎన్నిక దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మేం సీనియర్లం.. మా సలహాలు తీసుకోవాలి!

## అసెంబ్లీలో ఉదయనిధి స్టాలిన్ ప్రసంగం



**చెన్నై, మే 12:** తమిళనాడు అసెంబ్లీ వేదికగా డీఎంకే నేత, మాజీ డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, ప్రస్తుత ముఖ్యమంత్రి, నటుడు విజయ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను, సీఎం విజయ్ ఇద్దరం చెన్నైలోని లయోలా కాలేజీలోనే చదువుకున్నామని గుర్తు చేస్తూనే, పాలన విషయానికి వస్తే డీఎంకే పార్టీనే ఎంతో సీనియర్ అని అన్నారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన రాజకీయాల్లో విజయ్ ప్రభుత్వానికి తమ సలహాలు, సూచనలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సీఎం విజయ్ నా కాలేజీ సీనియర్. పరిపాలనలో డీఎంకే పార్టీ చాలా సీనియర్. 1967లోనే మా పార్టీ అధికారంలోకి వచ్చింది. మాకున్న అనుభవాన్ని, పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. రాష్ట్ర సంక్షేమం కోసం మా సలహాలను సీఎం విజయ్ స్వీకరించాలని ఉదయనిధి సూచించారు. తమిళనాడు శ్రేయస్సే తమకు ముఖ్యమని, రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలనే ఉద్దేశంతోనే ఈ మాటలు చెబుతున్నానని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా చోటుచేసుకున్న ఒక అంశాన్ని ప్రస్తావిస్తూ ఉదయనిధి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో మొదటగా ఆలపించాల్సిన తమిళ్ తాయ్ వాల్తు (తమిళ తల్లి ప్రార్థన గీతం)ను చివర్లో పాడటంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందు వందేమాతరం, ఆ తర్వాత జాతీయగీతం ఆలపించి, చివర్లో తమిళ్ తాయ్ వాల్తును పాడారు. ఇది సరైన పద్ధతి కాదు. తమిళ సంప్రదాయాలకు గౌరవం ఇవ్వాలి. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా ప్రభుత్వం చూసుకోవాలని ఆయన తెలిపారు. మళ్లీ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు ఇదే సమయంలో ఉదయనిధి స్టాలిన్ మరోసారి సనాతన ధర్మంపై తన వివాదాస్పద వైఖరిని పునరుద్ఘాటించారు.

# 19న మత్స్యకార భరోసా సభ

## తుమ్మలపెంటలో సభావేదిక, హెలిప్యాడ్‌కి స్థలం పరిశీలించిన జిల్లా కలెక్టర్, కావలి ఎమ్మెల్యే



**కావలి (నెల్లూరు), మే 12, ప్రభాతవార్త :** ఈనెల 19న కావలి రూరల్ మండలం, తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించనున్న మత్స్యకార భరోసా కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరు కానున్నడంతో మంగళవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిలు పాల్గొని సభా వేదిక ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీ లించారు. హెలిప్యాడ్ నిర్మాణానికి అనుకూల ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏపి ప్రభుత్వం అమలు చేసునతన్న ప్రతిష్టాత్మక సంక్షేమపథకం మత్స్యకార భోరసా కింద సముద్రవేట నిషేదకాలంలో ఉపాధి కోల్పోయే మత్స్యకారులను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రతి అర్హత కలిగిన మత్స్యకార కుటుం బానికి రూ.20వేలు ఆర్తికసాయం అందిం చనుంది. ఈ నేపత్యంలో సిఎం సభకు పెద్దసం ఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండడంతో తగిన ఏర్పాట్లు చేయాలని వారు అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 2892 మత్స్యకార కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధిపొందనున్నట్లు అధికారులు తెలిపారు. సిఎం రాకపై కావలి ఎమ్మెల్యే దగుమాటి హర్షం తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత తొలిసారిగా ముఖ్యమంత్రి కావలి నియోజకవర్గంలోని తుమ్మలపెంట గ్రామానికి రావడం సంతోషంగా ఉందనాన్రు. తుమ్మలపెంటలో జరిగే ఈ కార్యక్రమంతో మత్స్యకార భరసాతో జీవితాల్లో మార్పు తీసుకువచ్చే కార్యక్రమంగా నిలుస్తుం దన్నారు. ఈ సభలో మత్స్యకారుల ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వీరికి బోట్లు,సముద్ర తీర ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, తీర ప్రాంత గ్రామాల అభివృద్ధికి అవసరమైన అంశాలపై సిఎం వద్ద ప్రత్యేకంగా ప్రస్తావించనున్నట్లు వెల్లడిం చారు. మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వ కట్టుబడి ఉందన్నారు. తుమ్మలపెంట కార్యక్ర మాన్ని విజయవంతం చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేస్తా మని తెలిపారు. ఈకార్యక్రమం విజయవంతానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటు

## మంత్రి కొండపల్లి సమీక్ష



**అమరావతి, మే 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు, ఉత్పత్తులు ప్రత్యేక దృష్టి సారించేందుకు ఉన్న అన్ని అవకాశాలు పరిశీలించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మంత్రి విజయవాడ లోని తన క్యాంప్ కార్యాలయంలో కొబ్బరి అధారిత ఉత్పత్తులు, కొబ్బరి పీచు, నారు ఇతర అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై చర్చింపఏందుకు కాయల్ బోర్డు, సెర్ప్, ఎంఎస్ఎంఈ ఉద్యానశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కొబ్బరి సాగు అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఉన్నందున ఆ జిల్లాల్లో కొబ్బరి అధారిత పరిశ్రమలను స్థాపించుటలకు, అక్కడ కొబ్బరి ఉత్పత్తుల నాణ్యత పెంచి దేశ్యీయంగా, అంతర్జాతీయంగా ఎగుమతులు ప్రోత్సహించేలా రైతులకు అదనపు ఆదాయం చేకూరేలా ఉన్న అన్ని అవకాశాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచిం చారు. ప్రస్తుత కొబ్బరి పంటసాగు, ఉత్పత్తి, అనుబంధ పరిశ్రమలు స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి జూన్ 3వ తేదీ మరోసారి సమీక్ష సమావేశం జరిగేలోగా పూర్తి సమాచారం నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో శేఖర్ బాబు, సీఈఓ, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, శివ శంకర్ ప్రసాద్, డైరెక్టర్ ఎస్ఇఆర్‌పి, పవన్, కొయిర్ బోర్డ్, సుధ డిప్యూటీ డైరెక్టర్ హార్టీకల్చర్ శ్యామ్, ఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ శాఖకు మరోసారి జాతీయ అవార్డులు

**విజయవాడ మే 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు మరోసారి జాతీయ అవార్డులు దక్కాయి. క్లైమేట్ యాక్షన్ విభాగంలో కందులవారిపల్లెకు అవార్డు లభించింది. ఆత్మనిర్భర్ విభాగంలో కాణిపాకం సంస్థల విభాగంలో చిత్తూరుజిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్‌కు అవార్డులు వచ్చాయి. ఇటీవల కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ ప్రకటించిన జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో ఐదు ఏపీకిదక్కాయి. గత 23నెలల్లోఏపీ19జాతీయఅవార్డులు సాధించింది.

# రాష్ట్రమంతటా ఘనంగా హనుమత్ జయంతి

**విజయవాడ, మే 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అంతటా హనుమత్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.స్వామివారికి ప్రీతిపాత్రమైన మంగళవారం ఆయన జయంతి రావడంతో భక్తులు ఆధ్యాతికంగా పరవశిస్తూ, తన్మయంతో ఆయనకు పూజలు జరిపారు.విజయవాడ,విశాఖ, గుంటూరు.రాజమండ్రి తదితర నగరాల్లో శోభా యాత్రలుజరిగాయి,హనుమంతుడిని పూజించడం ద్వారా భయాలు తొలగుతాయని, ధైర్యం, ఆరోగ్యం కలుగుతాయని చెప్పారు. ఆంజనేయుడు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని సీఎం ఆకాంక్షించారు. అసాధ్యమైన దానిని సుసాధ్యం చేసే కార్యదక్షత, ఆపదలో అండగా నిలిచే అభయం ఆ హనుమంతుడి సొంతమని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఆ పవనపుత్రుడి దీవెనలు తెలుగు రాష్ట్రాలపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో హనుమజ్జయంతి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఘాట్ రోడ్డులోని అభయ ఆంజనేయస్వామి, ప్రధాన ఆలయ ప్రాంగణంలోని క్షేత్రపాలక ఆంజనేయస్వామి, మెట్ల మార్గం, సీతానగరంలోని ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా అభిషేకాలు, తమలపాకులతో విశేష అర్చనలు జరిపారు. హనుమాన్ జంక్షన్‌లోని అభయాంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు. వినుకొండలోని శ్రీ గుంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన వేడుకల్లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఎన్టీఆర్ జిల్లా పరిటాలల్లో సుమారు 150 అడుగుల శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి దేశ,విదేశాలనుంచి భక్త జనం తరలివచ్చి పూజలు చేసారు.కడప జిల్లా చక్రాయపేట శ్రీ గండి వీరాంజనేయ స్వామి క్షేత్రంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. రూ.28 కోట్లతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్న మంత్రి బుధవారం మఠాధిపతుల సమక్షంలో సంప్రోక్షణ, కలశాభిషేకం నిర్వహించి ఆలయాన్ని భక్తులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. రాజంపేటలో ఆంజనేయస్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.కడప అల్మాస్‌పేటలోని ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన 301 అడుగుల అతి భారీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్వాహకులు ఆవిష్కరించారు. రెండ్రోజుల క్రితం కూడలి పేరు మార్పుపై ఇరు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తిన నేపథ్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రొద్దుటూరులో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామేశ్వరం నుంచి టూ టౌన్ బైపాస్ రోడ్డు సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం వరకు ర్యాలీ చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు. మార్కాపురం జిల్లా త్రిపురాంతకంలో హనుమాన్ శోభ యాత్ర వైభవంగా సాగింది. జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో విధులు మార్మోగిపోయాయి. గిద్దలూరులో ఊరేగింపు కోలాటాలతో సందడిగా సాగింది. నెల్లూరులోని పలు ఆలయాల్లో హనుమజ్జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. అనంతపురం జిల్లా కసాపురంలో శోభాయాత్ర నిర్వహించారు. తర్వాత హనుమంతుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతపురంలోని హనుమాన్ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. జనం విశేష పూజలు చేశారు. నంద్యాలలో ప్రత్యేక పూజలు చేశారు.45 అడుగుల అభయాంజనేయస్వామి దేవాలయం: పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరులోని 45 అడుగుల అభయాంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తణుకులోని శ్రీ సీతారామాంజనేయ స్వామిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా పాలంగి, ఉండ్రాజవరంలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయాలు కిటకిటలాడింది. ఏలూరు జిల్లా గురవాయిగూడెంలోని మద్దిఆంజనే య స్వామి ఆలయంలోస్వామిని దర్శించుకు నేందుకు వివిధప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

విశాఖ సీతమ్మధారలో ప్రత్యేక హోమం నిర్వహించారు.హనుమజ్జయంతి సం దర్భంగా రాష్ట్రప్రజలకు ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ శుభాకాంక్షలు తెలిపారు.



# కృష్ణపట్నం పోర్టు నుంచి వియత్నాంకు మొక్కజొన్న

## నౌకను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, పోర్టు సీఈఓ జగదీష్ పటేల్

**ముత్తుకూరు (నెల్లూరు), మే 12, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా రైతులు పండించిన మొక్కజొన్నకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల్లో భాగంగా కృష్ణపట్నం పోర్టు నుంచి వియత్నాంకు మొక్కజొన్న ఎగుమతి నౌకను మంగళవారం ప్రారంభించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జగదీష్ పటేల్‌తో కలిసి కృష్ణపట్నం పోర్టులో మొక్కజొన్న ఎగుమతి నౌకను జెండా ఊపి ప్రారంభించారు. ఎం.వి.పర్వరాజ్ పేరుతో బయలుదేరిన ఈ నౌక ద్వారా 53,318 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను వియత్నాంకు ఎగుమతి చేస్తున్నారు. ఈ ఏడాది జిల్లాలో మొక్కజొన్న పంట అధికంగా దిగుబడి రావడంతో రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మొక్కజొన్న ఎగుమతులకు అవసరమైన ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం చేపట్టింది.

మొక్కజొన్న ఎగుమతుల ద్వారా రైతులకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభించడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ పెరుగు తుందని అధికారులు తెలిపారు. రైతుల ఆదా యం పెంచేందుకు ప్రభుత్వం, జిల్లా యంత్రాం గం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోర్టు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రూ.5000కోట్లతో 68 ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు

## ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్



**విజయవాడ, మే 12, ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ ప్రసార వ్యవస్థ బలోపేతం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని దాదాపు రూ. 5000 కోట్ల అంచనాతో ట్రాన్స్ మిషన్ నెట్‌వర్క్ అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ దశల్లో అమలు అవుతున్న 68 ట్రాన్స్ మిషన్ నెట్‌వర్క్ తో పాటు మౌలిక సదుపాయాల పనులను త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగళవారం విద్యుత్ సౌధలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్రంలో ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో అమలు అవుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిపై కె. విజయానంద్ సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, గృహ వినియోగదారులు సహా రాష్ట్రంలోని అన్ని వర్గాలకు నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష ్యంగా ఏపీ ట్రాన్స్‌కో పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో సుమారు రూ.5000 కోట్ల వ్యయంతో 68 ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు వివిధ దశల్లో అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర విద్యుత్ ప్రసార వ్యవస్థకు అదనంగా 15,274 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మేషన్ సామర్థ్యం, 1,822 సర్క్యూట్ కిలోమీటర్ల ట్రాన్స్ మిషన్ లైన్ నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తుందని కె. విజయానంద్ తెలిపారు. 400 కేవీ ప్రాజెక్టులు 12, 220 కేవీ, 132 కేవీ ప్రాజెక్టులు 88, మొత్తం 100 కొత్త ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్ ప్రణాళికకు ఇప్పటికే ఆమోదం లభించిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ దేశంలో ప్రముఖ పునరుత్పాదక ఇంధన తయారీ కేంద్రంగా ఎదగడంలో మరింత దోహదపడుతుందని, అలాగే స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.దేశవ్యాప్తంగా 30 జీడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) అభివృద్ధికి పవర్ సిస్టమ్ డెవలప్‌మెంట్ ఫండ్ (పీఎస్‌డీఎఫ్) కింద భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) మంజూరు చేసిందన్నారు. ఇందులో 3 జీడబ్ల్యూహెచ్ సామర్థ్యాన్ని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న థర్మల్ విద్యుత్ ఉత్పత్తి, ప్రసార మౌలికవసతులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, సౌర విద్యుత్ అందుబాటులో లేని సమయాల్లో కూడా అవసరమైన మేరకు విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అని వివరించారు.

ఈ బీఈఎస్ఎస్ కార్యక్రమ అమలుకు రెండో దశలో 7 ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ట్రాన్స్‌కోను నోడల్ ఏజెన్సీగా నియమించిందని తెలిపారు. దీనికి అనుగుణంగా, 1000 మెగావాట్లు 2 గంటల సామర్థ్యంతో స్వతంత్ర బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్టుల స్థాపన కోసం బిల్డ్‌ఓన్‌ఆపరేట్ (బీఓఓ) మోడల్ కింద టారిఫ్ బేస్డ్ కాంపిటిటివ్ బిడ్డింగ్ (టీబీసీబీ) ప్రక్రియను ఏపీ ట్రాన్స్‌కో ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 10 ప్రాంతాల్లో ఈ బీఈఎస్ఎస్ ప్రాజెక్టులను రెండు దశల్లో అమలు చేయనున్నట్లు కె. విజయానంద్ వివరించారు.బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ అమలు వల్ల గ్రిడ్ స్థిరత్వం మెరుగుపడటంతో పాటు, పునరుత్పాదక ఇంధన సమన్వయం సులభతరం అవుతుందని, గరిష్ఠ డిమాండ్ సమయాల్లో విద్యుత్ వ్యవస్థ మరింత స్థిరంగా పనిచేయడాన్ని నిర్ధారిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో సహాయపడుతుందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో 11 గిగావాట్ల సౌర విద్యుత్, 7,370 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్స్ (పీఎస్పీ) విద్యుత్ తరలింపునకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ (జీఈసీ) ఫేజ్-3 పథకం కింద ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలు పరిశీలన కోసం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ), నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) కు పంపినట్లు ఆయన వివరించారు.

గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3ప్రాజెక్టుల అంచనా వ్యయం సుమారు రూ.21,838 కోట్లు అని తెలిపారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో బలమైన పునరుత్పాదక ఇంధన ప్రసార మౌలిక వసతుల ఏర్పాటు కోసం కీలక పాత్ర పోషిస్తాయని, రాబోయే సౌర, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే భారీ స్థాయి విద్యుత్‌ను కోస్తా ఆంధ్రలోని అవసరాలకు అంతరాయం లేకుండా అందించేందుకు సహాయపడతాయని చెప్పారు.

రాష్ట్రాన్ని పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, నిల్వ, ప్రసార, మౌలిక వసతుల రంగాల్లో దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, సూచనలు, ఆదేశాలు ఇస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డైరెక్టర్లు ఏ.కే.వి. భాస్కర్, జె.వి. రావు, వెంకట రమణమూర్తి, చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. ఇక జోనల్ చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

## 1.64 కోట్ల నగదు.. భారీగా ఆయుధాలు స్వాధీనం

**చర్ల, మే 12, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో భద్రత బలగాలు భారీ విజయాన్ని సాధించాయి.ఢీ లిమిటేన్వలో భాగంగా డిఆర్‌జి ఎస్‌టిఎఫ్ (స్పెషల్ టాస్క్ ఫోర్స్ )ఐటిబిపి( ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్), బిఎస్ఎఫ్(బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్) సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్లో మావోయిస్టుల గుట్టు ఆపరేషన్‌లో మొత్తం రూ. 1.64 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.ఇంకా మూడు ఏకే47 రైఫిళ్లు, మూడు ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, రెండు 303 రైఫిళ్లు, ఒక 315 రైఫిల్, రెండు 12బోర్ గన్‌లు, రెండు నాటు తుపాకులతో సహా భారీ పరిమాణంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. వందలాది లైవ్ తూటాలు,




బయటపడింది.నారాయణపూర్ జిల్లాలో నిర్వహిస్తున్న మాడ్ బచావో అభియాన్ కింద భద్రతా బలగాలు చెప్పటిన సంయుక్త ఆపరేషన్‌లో భద్రతా దళాలు నక్సలైట్ల రహస్య స్థావరాన్ని గుర్తించి భారీ మొత్తంలో నగదు ఆయుధాలు మందుగుండు సామగ్రి పేలుడు పదార్థాలు నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. విషయాన్ని ఎస్పీ రాబిన్సన్ గుడియా ధ్రువీకరించారు. గత నెల నుండి నారాయణ్‌పూర్ పోలీసులు డీఆర్‌జీ ఎస్‌టీఎఫ్ ఐటీబీపీ, బీఎస్ఎఫ్ సంయుక్త బృందాలు మారుమూల సున్నితమైన ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు ఏరియా డామినేషన్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారని పటిష్టమైన నిఘా వ్యవస్థ సహాయంతో నక్సలైట్లు పలుచోట్ల దాచిపెట్టిన ఆయుధాలు నగదు నిల్వలను భద్రతా దళాలు కనుగొన్నాయి. ఈ మ్యాగజైన్‌లు, బీజీఎల్ సెల్స్, ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్, వాకీటాకీ సెట్లు, మోటరోలా కమ్యూనికేషన్ పరికరాలు, రేడియో సెల్స్, ఇతర ఎలక్ట్రానిక్ సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు.నక్సలైట్ల యూనిఫాంలు, పేలుడు పదార్థాలు, విద్యుత్ తీగలు, సోరా, తెల్లటి పొడి మరియు ఇతర నిత్యావసర వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నాయి. ఇందులో సామాగ్రితో లాజిస్టిక్స్ సరఫరా, ఆయుధాల సరఫరా, ఐఈడీ తయారీ కోసం ఉపయోగిస్తున్నారు.202526లో ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 270 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ రాబిన్సన్ గుడియా తెలిపారు. జిల్లాను నక్సల్ రహితంగా మార్చేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రచారాలు కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.

# సనత్‌నగర్ బాలుడి హత్య కేసులో కూకట్‌పల్లి కోర్టు సంచలన తీర్పు

## ప్రధాన నిందితుడికి ఉరిశిక్ష, సహకరించిన వ్యక్తికి పలు శిక్షలు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), మే 12, ప్రభాతవార్త :** సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడేళ్ల క్రితం జరిగిన బాలుడు అబ్దుల్‌వాహిద్ ఖాన్ కిరాతకహత్య కేసులో న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో బాలుడిని అపహరించి ప్రాణాలు తీసిన ప్రధాన నిందితుడు ఇమ్రాన్ అలీఖాన్ అలియాస్ ఫిజాకు కోర్టు ఉరిశిక్ష విధించింది. ఈ మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలోని మూడో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కమ్ ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వరరావు మంగళవారం తుది తీర్పును వెలువరించారు.

కేసు వివరాల్లోకి వెళ్తే.. 2023 ఏప్రిల్ 20న సనత్‌నగర్ పరిధిలో అబ్దుల్ వాహిద్ ఖాన్ అనే బాలుడు అపహరణకు గురై హత్యకు గురయ్యాడు. దీనిపై అదేరోజు సనత్‌నగర్ పిఎస్ లో క్రైమ్ నంబర్ 279/ 2023 కింద కేసు నమో దైంది. ప్రధాన నిందితుడు ఏ-1 ఇమ్రాన్ అలీఖాన్ బాలుడిని కిడ్నాప్ చేసి అత్యంత దారుణంగా హత్య చేసి నట్లు పోలీసులు సాక్ష్యా ధారాలను సేకరించారు. హత్య అనంతరం మృత దేహాన్ని మాయం చేయడంలో ఏ-2 మోహమ్మద్ రఫీక్ సహకరించినట్లు విచా రణలో తేలింది. సుదీర్ఘ వాదనల అనంతరం నిందితులపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి కఠినశిక్షలు ఖరారు చేశారు.

ప్రధాన నిందితుడు ఏ-1 ఇమ్రాన్‌అలీ ఖాన్‌కు ఐపిసి సెక్షన్ 302 కింద మరణశిక్షతోపాటు సెక్షన్ 364 కింద జీవిత ఖైదు, మరికొన్ని ఇతర సెక్షన్ల కింద కఠిన కారాగారశిక్షను విధిస్తూ తీర్పు చెప్పా రు. మృతదేహం తరలింపులో సహకరించిన ఏ-2 మొహమ్మద్ రఫీక్‌కు ఐపిసి సెక్షన్ 201, 202 కింద శిక్షలు ఖరారు చేశారు. 2023లో జరిగిన ఈ ఘోర కలికి మూడేళ్లలోపే న్యాయం జరగడం పట్ల మృతుడి కుటుంబసభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ప్రధాన నిందితుడు ఇమ్రాన్‌అలీఖాన్, సహకరించిన నిందితుడు మహమ్మద్ రఫీక్

# రైల్‌రోకో కేసులో కవిత సహా టిఆర్‌ఎస్ నేతలు 12 మందికి సమన్లు

## నేడు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలం గాణ రక్షణ సేన (టిఆర్‌ఎస్) కామారెడ్డిలో ఇటీవల నిర్వహించిన రైల్ రోకోకు సంబంధించి సికిందరా బాద్ రైల్వే కోర్టు ఆ పార్టీ అధినేత కవితతో పాటు 12 మందికి మంగళవారం నోటీసులు జారీ చేసింది. దీనిపై బుధవారం నాడు విచారణకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది.

కామారెడ్డిలో కవిత చేబట్టిన రైల్‌రోకో వల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం కల గడం తెలిసిందే. రైల్వే చట్టాల ఉల్లంఘన, ప్రజా రవాణాకు ఆటంకం కలిగించడం వంటి నేరాలపై రైల్వే కోర్టు రైల్వే యాక్ట్ 147, 74 (ఎ) సె క్షన్ల కింద వీరిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి సికింద్రా బాద్ రైల్వే కోర్టు కవిత సహా 12 మందిని బుధవారం విచారణ కు కోర్టుకు రావాలని ఆదేశించింది.

# తమిళనాట ఆలయాలు, విద్యాసంస్థల వద్ద మద్యం షాపులపై వేటు

**చెన్నై, మే 12:** తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే విజయ్ సంచలన నిర్ణయంతో తన పాలనను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు, దేవాలయాలు, బస్టాండ్ల సమీపంలో ఉన్న 717 మద్యం దుకాణాలను తక్షణమే మూసివేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి చాలాకాలంగా వస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సీఎం విజయ్ తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రముఖ నటుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ విజయ్‌కు అభినందనలు తెలిపారు. తమిళ కుటుంబాల ఆకాంక్షలను గౌరవిస్తూ, పదవి చేపట్టిన వెంటనే సీఎం విజయ్ తీసుకున్న ఈ చర్య ప్రశంసనీయమని కమల్ పేర్కొన్నారు. మద్యం విక్రయించడం ప్రభుత్వ ప్రధాన విధి కాకూడదని, ఆయన సూచించారు.

# గుజరాత్ పేస్‌కు కుప్పకూలిన సన్‌రైజర్స్






## వరుసగా అయిదో విజయం

## టేబుల్ టాపర్‌గా గిల్ సేన

**అహ్మదాబాద్:** నరేంద్రమోదీ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో గుజరాత్ పేస్ అటాక్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ పేకమేడలా కుప్పకూలింది. 14.5 ఓవర్లలోనే 86 పరుగులకే ఆలౌటైంది. దీంతో గుజరాత్ 82 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. వరుసగా అయిదో విజయం అందుకుంది. ఓవరాల్‌గా 8వ విజయంతో 16 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా నిలిచింది. సన్‌రైజర్స్ ఈ పరాజయంతో మూడో స్థానానికి చేరుకుంది. దీంతో ప్లేఆఫ్ చేరాలంటే సన్‌రైజర్స్ ఆడాల్సిన మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

169 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్‌కు సిరాజ్ షాకిచ్చాడు. ఇన్నింగ్స్ నాలుగో బంతికే ట్రావిస్ హెడ్(0)ను అవుట్ చేశాడు. ఆతర్వాతి వంతు రబాడది అయింది. మొదట అభిషేక్(6)ను క్లీన్ బౌల్డ్ చేసిన రబడ.. ఆ తర్వాత ఇషాన్ కిషన్(11), రవిచంద్రన్(9)ను పెవిలియన్ పంపాడు. మరో ఎండ్‌లో బౌలింగ్‌కు వచ్చిన హోల్డర్, ప్రసిద్ధ్ కృష్ణ... మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీశారు. దీంతో సన్‌రైజర్స్ బ్యాటింగ్ పేకమేడలా కూలింది. ఏ ఒక్కరూ క్రీజ్‌లో నిలదిక్కు కోలేకపోయారు. పాట్ కమిన్స్ చేసిన 19 పరుగులే టాప్ స్కోర్. ఆరుగురు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. గుజరాత్ బౌలర్లలో రబడ, హోల్డర్ చెరో మూడేసి వికెట్లు, ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు పడగొట్టారు. మహ్మద్ సిరాజ్, రషీద్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు.

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌ను ఆరంభంలో ప్రఫుల్ హింగే, మిడిల్‌లో సకిబ్ హుస్సేన్ దెబ్బతీశారు. స్టార్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్ (5)ను అద్భుత బంతితో ప్రఫుల్ హింగే అవుట్ చేసి ఆరంభంలోనే షాకిచ్చాడు. ఆ వెంటనే మరో కీలక ప్లేయర్ జోస్ బట్లర్ (7) కూడా ఇషాన్ కిషన్ క్యాచ్ ద్వారా హింగే అవుట్ చేశాడు. దీంతో 26 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన దశలో సాయి సుదర్శన్ (44 బంతుల్లో 61), నిశాంత్ సింధు (22) కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. మూడో వికెట్‌కు 38 పరుగుల జోడించారు. ఈ దశలో నిశాంత్‌ను కమిన్స్ అవుట్ చేసి బ్రేక్ ఇచ్చాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ సాయి సుదర్శన్ నిలకడగా ఆడి అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని ఇనింగ్స్‌లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు ఉన్నాయి. వాషింగ్టన్ సుందర్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 60 పరుగులు జోడించాడు. ఈ దశలో సాకిబ్ హుస్సేన్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి సుదర్శన్ అవుట్ అయ్యాడు. ఇన్నింగ్స్ చివర్లో సుందర్ ధాటిగా ఆడి జట్టు స్కోరును 160 దాటించాడు. 7 ఫోర్లు, ఒక సిక్సర్‌తో హాఫ్ సెంచరీ సాధించాడు. 19వ ఓవర్లో రెండు ఫోర్లు, ఓ సిక్స్‌తో 19 రన్స్ చేశాడు. దీంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 168 రన్స్ చేసింది. సన్‌రైజర్స్ బౌలర్లలో ప్రఫుల్ హింగే, సాకిబ్ చెరో రెండు వికెట్లు తీసుకోగా.. కమిన్స్ ఒక వికెట్ పడగొట్టాడు.

# కుస్తీమే సవాల్

## వినేష్ ఫోగట్‌కు మద్దతుగా సాక్షి మాలిక్

**న్యూఢిల్లీ:** భారత్ రెజ్లింగ్ సమాఖ్య వర్సెస్ వినేష్ ఫోగట్ వ్యవహారం రోజు రోజుకు రాజుకుంటోంది. రెజ్లింగ్ సమాఖ్య వేటు వేయడాన్ని వినేష్ ఫోగట్ సవాల్ చేస్తుంటే, మరోవైపు ఆమెకు మద్దతుగా మాజీ రెజ్లర్ల స్వరం పెరుగుతోంది. తాజాగా ఒలింపిక్ బ్రాంజ్ మెడలిస్ట్ సాక్షి మాలిక్ మద్దతు పలికింది. వినేష్‌ను రెజ్లింగ్ సమాఖ్య అడ్డుకుంటోందని విరుచుకుపడింది. రెజర్లు తిరిగి కెరీర్ ప్రారంభించడానికి ప్రపంచ వ్యాప్తంగా నిబంధనలు సడలిస్తుంటే, భారత్‌లో భిన్న పరిస్థితి ఉందని పేర్కొంది. తల్లులు అయిన తర్వాత కూడా మహిళలు దేశం కోసం ఆడటం, పతకాలు గెలవడం చూస్తున్నామని తన సోషల్ మీడియా పేజీలో వీడియా పోస్ట్ చేశారు. వినేష్‌ను అడ్డుకోవడానికి రెజ్లింగ్ సమాఖ్య నిబంధనలు తీసుకురావడం దుర్మార్గమని.. ఇప్పటికైనా ఆమెకు ట్రయల్స్ నిర్వహించాలని ప్రధాన మంత్రిని, కేంద్ర క్రీడాశాఖ మంత్రిని అభ్యర్థించారు.

**గోండా చేరుకున్న వినేష్ ఫోగట్**

డబ్ల్యూఎఫ్ఐ అనర్హురాలిగా ప్రకటించినప్పటికీ.. వినేష్ ధిక్కార వైఖరితో గోండాలో జరుగుతున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌కు హాజరయ్యారు. తన 10 నెలల కుమారుడితో కలిసి మరీ ఈ టోర్నీకి వచ్చింది. ఈ సందర్భంగా డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్‌సింగ్‌తో భేటీ అయ్యారు. గోండా టోర్నీలో పోటీ చేసేందుకు అనుమతించాలని కోరారు. దీనికి డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు నిరాకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెజ్లింగ్ సమాఖ్యపై వినేష్ ఫక్షగట్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆసియా క్రీడల్లో తాను పాల్గొనకుండా ఉండాలనేదే డబ్ల్యుఎఫ్ఐ లక్ష్యమని ఆరోపించారు.



తాను మళ్లీ పతకాలు గెలుస్తానని వారు భయపడుతున్నారన్నారు. తాను రిటైర్ అవ్వాలని వారు కోరుకుంటున్నారని వినేష్ వాపోయింది. కాగా పలు అంతర్జాతీయ టోర్నీల్లో భారత్‌కు పలు మెడల్స్ అందించింది. నిర్ణీత బరువు పరిమితి కంటే 100 గ్రాములు ఎక్కువగా ఉన్నందుకు 2024 పారిస్ ఒలింపిక్స్ ఫైనల్స్ నుండి అనూహ్యంగా అనర్హత వేటుకు గురైన తర్వాత వినేష్ రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికారు. తీవ్ర నిరాశకు గురైన ఈ హర్యానా రెజ్లర్ చివరికి రాజకీయాల్లోకి ప్రవేశించి, అదే సంవత్సరం జులనా నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు.



# తొలి టెస్ట్‌లో పాక్‌పై బంగ్లా విజయం

**ఢాకా:** పాకిస్థాన్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా ఢాకాలో జరిగిన తొలి టెస్ట్‌లో బంగ్లాదేశ్ సంచలనం సృష్టించింది. ఏకంగా 104 పరుగుల తేడాతో ఘన విజయం అందుకుంది. అయిదు రోజు ఆటలో 268 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో 163 రన్స్‌కే కుప్ప కూలింది. పాక్ ఇన్నింగ్స్‌లో అబ్దుల్లా ఫజల్(66) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతావారంతా బంగ్లా పేసర్ల ధాటికి ఒకరు వెనక ఒకరుగా పెవిలియన్ చేరారు. యువ ఫాస్ట్ బౌలర్ నహిద్ రాణా అద్భుత ప్రదర్శన చేశాడు. కేవలం 9.5 ఓవర్లలోనే 40 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి పాక్ పతనాన్ని శాసిం చాడు. అతడితో పాటు టాస్కిన్ అహ్మద్, తైజుల్ ఇస్లాం తలా రెండు వికెట్లు సాధించారు. కెప్టెన్ నజ్ముల్ సెంచరీతో బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో 413 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఆ తర్వాత పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌ను 386 పరుగులకు తెరదించి 27 పరుగుల స్వల్ప ఆధిక్యం సాధించింది. రెండో ఇనింగ్స్‌లో బంగ్లా 9 వికెట్లకు 240 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఈలక్ష్యాన్ని చేధించలేక పాకిస్తాన్ చతికిలబడింది. కాగా బంగ్లాదేశ్ 24 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై పాకిస్థాన్‌పై తొలి టెస్టు విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో బంగ్లాదేశ్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో టెస్ట్ మ్యాచ్ మే 16 నుంచి సిల్హెట్ వేదికగా జరగనుంది.

# రోమ్ డైమండ్ లీగ్‌కు నీరజ్ చోప్రా దూరం

**రోమ్:** భారత స్టార్ జావెలిన్ త్రోయర్, రెండు సార్లు ఒలింపిక్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా... జూన్ 4నుంచి జరగనున్న రోమ్ డైమండ్ లీగ్‌కు దూరమయ్యాడు. అతని పేరు డైమండ్ లీగ్‌లో పాల్గొనే వారి ఎంట్రీ జాబితాలో లేదు. ప్రస్తుతం టర్కీలో ఉన్న చోప్రా.. తిరిగి బరిలోకి దిగేలోపు పూర్తి ఫిట్‌నెస్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. చోప్రా గైర్హాజరీలో సచిన్ యాదవ్.. డైమండ్ లీగ్‌లో బరిలోకి దిగనున్నాడు. మార్చి లో జరిగిన ఒక దేశీయ ఈవెంట్‌లో 89.37 మీటర్ల త్రో నమోదుచేశాడు. గత ఏడాది టోక్యో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 86.27 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ త్రోతో యాదవ్ నాలుగో స్థానంలో నిలిచాడు. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత అయిన తన స్వదేశీయుడు నీరజ్ చోప్రాను




# థాయ్ ఓపెన్ డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ శుభారంభం

## భారత్ షట్లర్లకు సింగిల్స్‌లో పరీక్ష

**బ్యాంకాక్:** థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్- చిరాగ్ శెట్టి శుభారంభం చేశారు. తొలి రౌండ్‌లో ఇండోనేషియాకు చెందిన ముహ్ పుత్ర- బగాస్ మోలానాలను మూడు సెట్ల హోరా హోరీ పోరులో ఓడించారు.ప్రపంచ నంబర్ 4 భారత జోడి... తొలి రౌండ్‌ను 64 నిమిషాల్లో ముగించి తరువాతి రౌండ్‌కు చేరుకున్నారు. తొలి సెట్‌ను 19-21తో చేజార్చుకున్న భారత జోడీ... రెండో సెట్‌లో పుంజుకుంది ఓ దశలో గేమ్ పాయింట్ ను కాచుకుని గట్టెక్కింది. వరుసగా ఏడు పాయింట్లు సాధించి 23-21తో రెండో సెట్ నెగ్గి సమవుజ్జీగా నిలిచింది. ఫలితం తేల్చే మూడో సెట్‌లో భారత జోడీ మరింతగా విజృంభించింది. ప్రత్యర్థి జోడీకి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా 21-10తో అలవోకగా చేజిక్కించుకుది. కాగా థామస్ కప్ కాంస్య పతకంతో సత్తా చాటిన భారత షట్లర్లు మరో పరీక్షకు సిద్ధమయ్యారు.

పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో జేసన్ హెంగ్ (సింగపూర్)తో లక్ష్యసేన్, లో కీన్ యూ (సింగపూర్)తో కిదాంబి శ్రీకాంత్, కొడయ్ నరవొక (జపాన్)తో ఆయుష్ శెట్టి, కొకి వతనబె (జపాన్)తో తరుణ్




మన్నెపల్లి తలపడను న్నారు. మహిళల సింగిల్స్‌లో సియో టాంగ్ (చైనీస్ తైపీ)తో పి.వి.సింధు, పోర్న్‌పావీ (థాయ్‌లాండ్)తో ఉన్నతి హుడా, వెన్ జాంగ్ (కెనడా)తో మాళ విక బాన్సోద్ తమ పోరాటాన్ని ప్రారంభిస్తారు.



# ప్రభుత్వరంగ బ్యాంకుల లాభాలు రూ.1.98 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, మే 12:** ప్రభుత్వరంగ బ్యాంకులకు ఈ ఆర్థిక సంవత్సరంలో గత చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూ.1.98 లక్షల కోట్ల నికరలాభం ఆర్జించాయి. వరుసగా నాలుగో ఏడాది కూడా ప్రభుత్వరంగ బ్యాంకులు లాభదాయకతను పెంచుకున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. రుణాల్లో వృదిధ, స్థిరాస్తుల నాణ్యతలో మెరుగుదల, రికవరీలు భారీగా పెరగడం, మూలధన స్థితి పటిష్టం చేసుకోవడం ద్వారా బ్యాంకులు లాభాల్లో నిలిచాయని కేంద్రం వెల్లడించింది. ప్రభుత్వ బ్యాంకుల్లో కొనసాగుతున్న సంస్కరణలు కూడా ఇందుకు కీలకమయ్యాయి. 2026 మార్చి 31నాటికి ప్రభుత్వరంగ బ్యాంకుల మొత్తం టర్నోవర్ 12.8శాతం పెరిగి రూ.283.3 లక్షల కోట్లకు చేరింది. డిపాజిట్లు 10.6శాతం వృద్ధితో రూ.156.3 లక్షలకోట్లకు పెరిగితే స్థూల రుణాలు 15.7శాతంపెరిగి 127 లక్షలకోట్లకు చేరాయి. రిటైల్, వ్యవసాయం, ఎంఎస్ఎంఇ రంగాల్లో రుణవృద్ధి భారీగా నమోదయింది.రిటైల్‌రుణాలు 18.1శాతం, వ్యవసాయ రుణాలు 15.5 శాతం, ఎంఎస్ఎంఇ రుణాలు 18.2శాతం నమోదయ్యాయి. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి స్థూల నిరర్ధక ఆస్తులు నిష్పత్తి 193శాతానికి చేరింది. నికర నిరర్ధక ఆస్తులు కూడా 0.39శాతానికి తగ్గి చరిత్రాత్మక కనిష్టానికి చేరాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు 90శాతంకంటే ఎక్కువ కేటాయింపుల కవరేజి రేషియోను కొనసాగించాయని, అప్రమత్తతతో కూడిన కేటాయింపుల విధానాలు రిస్క్‌ను తగ్గించిందని మంత్రిత్వశాఖ వెల్లడించింది. ప్రభుత్వరంగ బ్యాంకుల నిర్వహణ లాభం రూ.3.21 లక్షలకోట్లకు చేరుకోగా నికరలాభం 11.1శాతంపెరిగి రికార్డు స్థాయిలో రూ.1.98 లక్షలకోట్లకు చేరింది. ఈ ఏడాది రూ.50,551 కోట్ల మూలధన మీకరణతో మూలధన పరిపుష్టిచేకూరిందని కేంద్రం వెల్లడించింది. టెక్నాలజీ డిజిటల్ కార్యక్రమాలతో నిర్వహణ సామర్థ్యం కూడా పెరిగి ఖర్చు ఆదాయం నిష్పత్తి 49.67శాతానికి తగ్గినట్లు తేలింది. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యసాధనలో దేశ ఆర్థికవృద్ధికి ప్రభుత్వ రంగ బ్యాంకులు మరింత మద్దతు అందించే స్థాయికి చేరుకున్నాయని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది.

# గూగుల్ సెర్చింజన్ సేవల్లో షార్ట్‌బ్రేక్



**శాన్‌ఫ్రాన్సిస్కో, మే 12:** టెక్ దిగ్గజం ఆల్ఫాబెట్ ఇంక్‌కు చెందిన గూగుల్ సెర్చ్ సేవలు మంగళవారం ప్రపంచ వ్యాప్తంగా కొంత సేపు నిలిచిపోయాయి. భారత్, అమెరికా సహా పలు దేశాల్లోని వినియోగదారులు గూగుల్ సెర్చ్‌ను యాక్సెస్ చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చాలామందికి సెర్చ్ పేజీ ఓపెన్ కాలేదు. సెర్చ్ చేయడానికి ప్రయత్నించిన అనేక మంది యూజర్లకు 500 ఇంటర్నల్ సర్వర్ ఎర్రర్ అనే సందేశం కనిపించింది. మీఅభ్యర్థనను ప్రాసెస్ చేస్తున్నప్పుడు అంతర్గత సర్వర్ లోపం తలెత్తింది. మా ఇంజినీర్లకు సమాచారం అందింది, వారు సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. దయచేసి మళ్లీ ప్రయత్నించండి అని సందేశంవచ్చింది. సాధారణంగా ఈ ఎర్రర్, యూజర్ల డివైజ్‌లు లేదా ఇంటర్నెట్ కనెక్షన్‌లో కాకుండా, కంపెనీ సర్వర్ల వైపు సమస్య ఉన్నప్పుడు కనిపిస్తుంది. ఈ అంతరాయంతో సోషల్ మీడియాలో, ఆన్‌లైన్ ఔటేజ్‌ట్రాకింగ్ ప్లాట్‌ఫామ్‌లలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

# రూ.10 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబయి, మే 12:** దేశీయ స్టాక్ సూచీలు మళ్లీ భారీ నష్టాల్లో ముగిసాయి. వరుసగా నాలుగోసారి కూడా ట్రేడింగ్‌లో నష్టాలు ఎదుర్కొన్నాయి. ఇన్వెస్టర్ల సెంటిమెంట్ క్షీణించింది. ముడిచమురుదరలు, రూపాయి క్షీణత విదేశీ పెట్టుబడులు విత్‌డ్రా, అమెరికాఇరాన్ శాంతి ఒప్పందంపై సందిగ్ధం వంటివి ముఖ్య కారణాలుగా కనిపిస్తున్నాయి. ఐటి స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. ఓపెన్ ఎఐ నాలుగు బిలియన్ డాలర్ల ఎఐ వెంచర్‌ను ప్రకటించడంతో ఐటి రంగానికి షాక్ తగిలింది. నిఫ్టీ 23,400 మార్కు వద్దనే నిలిచింది. ఐటి, కన్స్యూమర్ డ్యూరబుల్‌స్టాక్స్‌లో భారీ క్షీణత నమోదుకాగా ఎన్ఎస్ఇలో అన్ని సూచీలు కూడా నష్టాల్లోనే మిగిలాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1456.04 పాయింట్లు నష్టపోయి 74,559.24 పాయింట్ల వద్ద ముగిస్తే నిఫ్టీ సూచీ కూడా 436.30 పాయింట్లు క్షీణించి 23,379.55 పాయింట్లవద్ద నిలిచింది. నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 2.5, నిఫ్టీ 2.1శాతం చొప్పున నష్టపోయాయి.

మంగళవారం నాటి ట్రేడింగ్‌తో బిఎస్ఇ టర్నోవర్ పదిలక్షలకోట్లు ఆవిరయింది. ఇన్వెస్టర్ల షేర్లు ధమాల్ కావడంతోనే సంపద కరిగిపోయింది. రిలయన్స్ 1.77శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.77శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 1.68శాతం చొప్పున భారీ క్షీణతను చవిచూసాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్ సూచీ 2.56శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 2.95శాతం క్షీణించాయి.

## భారీ నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ



మొత్తం ట్రేడ్ అయిన బిఎస్ఇ షేర్లలో కేవలం 869 షేర్లు మాత్రమే పెరిగాయి. 3412 షేర్లు పతనం చెందాయి. మొత్తం 141 షేర్లు స్థిరంగా కొనసాగడం గమనార్హం. ఇక విదేశీ కరెన్సీ చెలామణి మార్కెట్‌లో రూపాయి విలువలు 95.63గా నమోదయ్యాయి. అంతకుముందురోజు 94.28 కంటే మరింతగా క్షీణించింది. భారత్‌లో పదేళ్ల బెంచ్‌మార్కు బాండ్లు 0.27 శాతం పెరిగి 7.05కి చేరింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు రూ.1,53,336కి చేరింది. అమెరికా పదేళ్ల బాండ్ల రేట్ కూడా 0.41శాతం పెరిగి 4.431శాతంగా కొనసాగింది.కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు జులై సెటిల్‌మెంట్లు 3.24 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 107.45 డాలర్లుగా కొనసాగాయి. శాంతి ఒప్పందం సందిగ్ధత కారణంగా యూరోపియన్ మార్కెట్లు క్షీణించాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమధోరణి చూపించాయి. వాల్‌స్ట్రీట్‌లో అమెరికా ఈక్విటీలు రాత్రికిరాత్రే పెరిగాయి.ఎస్అండ్‌పి 500 0.19శాతం, నాస్‌డాక్ కాంపోజిట్ 0.10శాతం, డౌజోన్స్ పారిశ్రామిక సగటు 0.19శాతం చొప్పున పెరిగాయి. ఇక దేశీయంగా నిఫ్టీ ఐటిసూచీ 3.73శాతం క్షీణించింది. ఐటి విభాగంలోని కంపెనీలన్నీ కూడా నష్టాల్లోనే ముగిసాయి.లాభాలు సాధించిన కంపెనీల్లో పరదీప్ ఫాస్పేట్స్, శాటిన్ క్రెడిట్‌కేర్ నెట్‌వర్క్‌లు పెరిగాయి. ఇక జిఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు, ఫ్రాక్టల్ అనలిటిక్స్, అబ్బట్ ఇండియా, అరియన్‌ప్రో సొల్యూషన్స్, మనోరమ ఇండస్ట్రీస్; ఇండియన్ హోటల్స్ కంపెనీ వంటిషేర్లు భారీగా క్షీణించాయి.

# 3.5 కోట్ల బులియన్ కార్మికులకు ఎఫెక్ట్

## కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు ఎఐజెజిఎస్ఎఫ్‌లేఖ



**న్యూఢిల్లీ,మే 12:** బంగారం కొనుగోలును తగ్గించాలన్న ప్రధానిమోడీ పిలుపు ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెను చర్చకు దారితీసింది. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల చమురు ధరలు పెరగడం, తద్వారా విదేశీ మారక ద్రవ్యంపై పడుతున్న ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సూచన చేశారు. అయితే ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్ స్మిత్స్ ఫెడరేషన్ తమ ఆందోళనను వ్యక్తం చేస్తూ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ఒక లేఖ రాసింది.

భారతదేశంలో ఆభరణాల రంగం కేవలం ఒక వ్యాపారం మాత్రమే కాదు, ఇది కోట్లాది మంది సామాన్యుల జీవనాధారం. ఎఐజెజిఎస్ఎఫ్ గణాంకాల ప్రకారం, ఈ రంగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3.5 కోట్ల మంది ఆధారపడి జీవిస్తున్నారని పెద్ద నగల వ్యాపారులే కాకుండా,గల్లీల్లో ఉండే చిన్న స్వర్ణకారులు, డిజైనర్లు, పాలిషర్లు, కళాకారులు ఉన్నారు. ప్రభుత్వం కోరినట్లుగా ప్రజలు బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉంటే, ఈ రంగంలోని కార్మికుల రోజువారీ కూలీపై దెబ్బ పడుతుందని, ఇది గ్రామీణ, పట్టణ ఆర్థిక వ్యవస్థల మధ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని జ్యువెలర్స్ ఫెడరేషన్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. దిగుమతులను తగ్గించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని జ్యువెలర్స్ ఫెడరేషన్ సమర్థిస్తున్నప్పటికీ, దానికి పరిష్కారం కేవలం డిమాండ్‌ను తగ్గించడం మాత్రమే కాదని వారు వాదిస్తున్నారు. దేశంలోని ఇళ్లలో, మతపరమైన సంస్థల వద్ద టన్నుల కొద్దీ వాడని బంగారం నిల్వ ఉంది. దీనిని చలామణి లోకి తీసుకురావడానికి ఒక పటిష్టమైన బులియన్ బ్యాంక్ ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని వారు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు సూచించారు.

ఈ విధానం ద్వారా ప్రజలు తమ వద్ద ఉన్న పాత బంగారాన్ని బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వడ్డీ పొందవచ్చు, అదే బంగారాన్ని ప్రభుత్వం లేదా పరిశ్రమ అవసరాలకు వాడుకోవచ్చు. దీనివల్ల కొత్తగా విదేశాల నుంచి బంగారం దిగుమతి చేసుకోవాల్సిన అవసరం తగ్గుతుంది, తద్వారా విదేశీ మారక ద్రవ్యం కూడా ఆదా అవుతుంది. మహిళల వద్ద ఉన్న 25 వేల టన్నుల బంగారాన్ని ముందు బయటకు రప్పించాలని కేంద్ర మంత్రికి బులియన్ వ్యాపారులు సూచించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ధరల వల్ల మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో పసిడి, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి.

సాధారణంగా భారతదేశంలో పెళ్లిళ్లు, పండుగల సమయంలో బంగారం కొనుగోళ్లు గరిష్ట స్థాయిలో ఉంటాయి. ప్రస్తుత సీజన్‌లో ఇలాంటి ప్రకటనలు రావడం వల్ల అటు వినియోగదారుల్లో, ఇటు వ్యాపారుల్లో అయోమయం నెలకొంది. పెట్టుబడి దారులు కూడా బంగారంపై తమ వ్యూహాలను పునరాలోచించుకుంటున్నారు. క్లుప్తంగా చెప్పాలంటే దేశ ఆర్థిక భద్రత కోసం దిగుమతి బిల్లును తగ్గించడం ఎంత ముఖ్యమో, లక్షలాది మంది కళాకారుల ఉపాధిని కాపాడటం కూడా అంతే ముఖ్యమనికేంద్ర మంత్రికి విజ్ఞప్తిచేసారు.

# డాక్టర్ రెడ్డీస్ నికరలాభాల్లో క్షీణత

**ముంబయి, మే 12:** డాక్టర్ రెడ్డిస్ లేబరేటరీస్ నాలుగోత్రైమాసికంలో నికరలాభాల్లో 86శాతం తగ్గినట్లుప్రకటించింది. పన్నుల చెల్లింపుల తర్వాత లాభాలు రూ.221.3కోట్లు మాత్రమే ఆర్జించింది. ఉత్తర అమెరికాలో జనరిక్‌మందుల అమ్మకాలు తగ్గడమే ఇందుకు కారణమని చెపుతోంది. గత ఏడాది ఇదే కాలంలోరూ.1586.7 కోట్లు లాభాలు చవిచూసిన సంస్థ ఈసారి విదేశాల్లో అమ్మకాలు తగ్గడమే కారణమని చెపుతోంది. నాలుగోత్రైమాసికంలో రాబడులు రూ.8528.4 కోట్లనుంచి 7546.4 కోట్లకు తగ్గాయి. ఇక ఉతనతర అమెరికాలో జనరిక్ డ్రగ్స్ అమ్మకాల ద్వారా రాబడులు 51శాతం తగ్గి రూ.3558.6 కోట్లనుంచి రూ.1756.2 కోట్లకు చేరాయి. అదే భారత్‌లో జనరిక్ ఔషధాలు 20శాతం సేల్స్ పెరిగి రూ.1304.7 కోట్లనుంచి రూ.1566.3 కోట్లకు పెరిగాయి. అదేవిధంగా జనరిక్స్ రాబడులు యూరోప్‌లో 14శాతంపెరిగి రూ.1275 కోట్లనుంచి రూ.1452కోట్లకు చేరాయి. మొత్తం నాలుగో త్రైమాసికంలో వ్యయాలు రూ.7826.7 కోట్లుగా ఉన్నాయి. ఇక 2026 ఆర్థికసంవత్సరంలో నికర లాభం రూ.4157.6 కోట్లుగా ఉంది. అదే గత ఏడాది రూ.5725.2 కోట్లుగా ఉంది. మొత్తం లావాదేవీలతో రాబడులు రూ.33,700.2 కోట్లుగా ఉన్నాయి. కంపెనీ ఛైర్మన్ ఎండి జివిప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది తక్కువస్థాయిలో లెనాలిడోమైడ్ విక్రయాలతోపాటుమరికొన్ని మందుల సేల్స్ తగ్గడం ప్రభావంచూపించిందని, అలాగే కరెన్సీ హెచ్చుతగ్గులప్రభావం కూడా లేకపోలేదన్నారు.






# ఐదేళ్లలో గ్లోబల్‌స్థాయిలో 92 వేలమందిపై వేటు

**న్యూఢిల్లీ,మే 12:** ప్రపంచవ్యాప్తంగా ఎఐ సేవలు అందుబాటులోకి రావడంతో ఈ ఐదునెలల కాలంలోనే92వేల మందికి పైగా ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. ఒక్క ఏప్రిల్‌లోనే 45వేల మంది ఉద్యోగులపై వేటు పడింది. కరోనా మహమ్మారి సమయంలో భారీగా నియామకాలు చేపట్టిన కంపెనీలు, ఇప్పుడు ఖర్చుల నియంత్రణ, కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత సామర్థ్యం పెరగడం వంటి కారణాలతో ఉద్యోగులను తొలగిస్తున్నాయి. మెటా, స్నాప్, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్, బ్లాక్, అమెజాన్ వంటి దిగ్గజ సంస్థలు ఈ ఏడాది ఉద్యోగాల కోతను ప్రకటించాయి. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా, ఈ లేఆఫ్స్‌లో అతిపెద్ద అడుగు వేసింది. దాదాపు 8వేల మంది ఉద్యోగులను, అంటే మొత్తం సిబ్బందిలో 10 శాతం మందిని మే 20 నాటికి వైదొలగాలని ఆదేశించింది.మరో ఆరువేల ఖాళీలు భర్తీ చేయకుండా నిలిపివేసింది. మరో వైపు ఏఐ అభివృద్ధి కోసం భారీగా మూలధన వ్యయం చేస్తోంది. స్నాప్‌చాట్ మాతృసంస్థ స్నాప్ కూడా 1,000 మంది ఉద్యోగులను తొలగించింది. తమ కోడింగ్‌లో 65 శాతానికి పైగా ఏఐ సాంకేతికతే పూర్తిచేస్తోందని, దీంతో చిన్న బృందాలతోనే పని చేయగలమని సీఈఓ ఇవాన్ స్పీగెల్ తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14